

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శనివారం 19-7-2025 పేజీలు: 20


## ఆశావహ జిల్లాల అభివృద్ధికి
# అన్ని విధాలా సహకరిస్తాం



- ఆయా జిల్లాల ప్రత్యేక అవసరాలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్తా
- ఏ.ఎస్.ఆర్., మన్యం జిల్లాల కలెక్టర్లతో సమీక్షలో కేంద్ర మంత్రి రావు ఇంద్రజిత్ సింగ్

**విశాఖపట్నం జూలై 18, మేజర్ న్యూస్:** ఆశావహ జిల్లాల(ఏస్పిరేషనల్ జిల్లాలు) అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలా అండగా వుంటుందని కేంద్ర ప్లానింగ్ శాఖ సహాయ మంత్రి(స్వతంత్ర హోదా), సాంస్కృతిక శాఖ సహాయమంత్రి రావు ఇంద్రజిత్ సింగ్ చెప్పారు. ఆయా జిల్లాల ప్రత్యేక అభివృద్ధి అవసరాలపై తనకు నివేదిక అందజేస్తే కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఆయా జిల్లాలకు నిధులు మంజూరు చేసేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. ఆశావహ జిల్లాల్లో వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిపై అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్లు ఏ.ఎస్.దినేష్ కుమార్, ఏ.శ్యాంప్రసాద్‌లు (తరువాయి 2వ పేజీలో)

## కమ్మగా
# కల్తీ బిర్యానీ..లు!




- నగరంలో ఎక్కడ చూసినా కల్తీ బిర్యానీ దందా..
- యథేచ్ఛగా నిల్వ ఆహార పదార్థాలు విక్రయాలు
- రోగాల బారిన పడుతున్న ప్రజలు
- 4 ఏఎం బిర్యానీ సెంటర్ పై బాధితుల ఫిర్యాదు
- సీపీ కి ఫిర్యాదు తో కదిలిన యంత్రాంగం
- ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు
- అధికారుల నిర్లక్ష్యంతో రెచ్చిపోతున్న వ్యాపారులు
- లైసెన్స్ లేకుండా వ్యాపారాల నిర్వహణ
- దృష్టి సారించని అధికార యంత్రాంగం
- నిద్రపోతున్న ఫుడ్ సేఫ్టీ,విజిలెన్స్..!
- ప్రజల ప్రాణాలతో చెలగాటం

2వ పేజీలో



## రూల్ ఆఫ్ రిజర్వేషన్
# తప్పక పాటించాలి



- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి యాక్ట్ ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి
- షెడ్యూల్డ్ కులాల అభ్యున్నతికి అధికారులు కృషి చేయాలి
- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ .

**విశాఖపట్నం జూలై 18, మేజర్ న్యూస్:** అధికార యంత్రాంగం ఎస్సిల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ కోరారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఎస్సీల సంక్షేమం, అభివృద్ధి, అభ్యున్నతిపై జిల్లా యంత్రాంగం అమలు చేస్తున్న కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు రామచందర్ మాట్లాడుతూ ఆర్టికల్ 338 ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు రావలసిన ప్రయోజనాలను అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. జిల్లాలో ఉన్న 44 శాఖల అధికారులు ఎస్సీలకు న్యాయం, మేలు చేసే దిశలో పని చేయాలన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీల కోసం పూచి కత్తు (తరువాయి 2వ పేజీలో)

# ప్రభుత్వ భూమి కబ్జా



అక్రమ నిర్మాణాన్ని కూల్చేసిన రెవెన్యూ సిబ్బంది




2వ పేజీలో

కూల్చేసిన స్థలంలో మళ్లీ అక్రమ నిర్మాణాన్ని చేపట్టిన అక్రమదారులు

- నిర్మాణాన్ని కూలగొట్టిన అధికారులు.. మళ్లీ చక చకా నిర్మాణం
- చక్రం తిప్పిన కార్పొరేటర్.. ఐదు లక్షలకు బేరం
- కబ్జా దారుడికి కొమ్ముకాస్తున్న రెవెన్యూ, టౌన్ ప్లానింగ్

## గుట్టుగా స్పా సెంటర్లలో
# వ్యభిచారాలు





6వ పేజీలో

- స్పా సెంటర్ల ముసుగులో అసాంఘిక కార్యకలాపాలు
- టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆకస్మిక దాడులు
- స్పా సెంటర్ లపై కేసులు నమోదు
- నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కొన్ని స్పా సెంటర్లు
- ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని స్థానిక పోలీసులు
- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వాటిపై చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి

(మొదటి పేజీ తరువాయి)

## అన్ని విధాలా సహకరిస్తాం

చేసిన ప్రజంటేషన్ పట్ల సంతృప్తి వ్యక్తంచేస్తూ వివిధ కార్యక్రమాల అమలులో వుండే లోటుపాట్లను సరిదిద్దుకొని ఆయా జిల్లాలు రానున్న రోజుల్లో ఇదే స్థాయిలో ప్రగతిపథంలో ముందకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఏస్పిరేషనల్ జిల్లాల కార్యక్రమంలో భాగంగా నీతి ఆయోగ్ గుర్తించిన ఏ.ఎస్.ఆర్., పార్వతీపురం మన్యం జిల్లాలు విద్య, ఆరోగ్య, వ్యవసాయ, మౌళిక వసతులు, ఆర్థిక అభివృద్ధి తదితర అంశాల్లో సాధించిన ప్రగతిని కేంద్ర మంత్రి ఇంద్రజిత్ సింగ్ శుక్రవారం విశాఖపట్నంలోని కలెక్టర్ కార్యాలయంలో ఆయా జిల్లాల కలెక్టర్‌లతో సమీక్షించారు. ఈ అంశాల్లో 49 ముఖ్య పనితీరు సూచికల్లో ఆయా జిల్లాలు గత రెండేళ్ల కాలంలో సాధించిన ప్రగతిని రెండు జిల్లాల కలెక్టర్‌లు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. నీతిఆయోగ్ జిల్లాలకు కేటాయించిన నిధుల వినియోగంపై కూడా వారు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తమ జిల్లాల్లో ఆయా రంగాల్లో మెరుగుదలకు చేపట్టనున్న కార్యక్రమాలను పేర్కొన్నారు. ఆయా జిల్లాల ప్రత్యేక అవసరాలను, అభివృద్ధిలో నిధుల పరంగా ఎదురవుతున్న ఆర్థిక ఇబ్బందులను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఏ.ఎస్.ఆర్.జిల్లాను పూర్తిగా సేంద్రీయ ఉత్పత్తుల జిల్లాగా రూపొందించాలని భావిస్తున్నామని కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ చెప్పారు. జిల్లాలో తయారయ్యే వ్యవసాయ, ఉద్యాన సంబంధ ఉత్పత్తులన్నింటికీ ఒకే బ్రాండ్ ఏర్పాటుచేసి ఆయా ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేయాలని భావిస్తున్నట్టు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలోని కొన్ని పాఠశాలల్లో క్రీడాభివృద్ధి కేంద్రాలుగా అభివృద్ధి చేసి ఆయా స్కూళ్లలో విద్యతోపాటు క్రీడలపై కూడా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్టు చెప్పారు. ఒక్కో పాఠశాలను ఒక్కో క్రీడాంశంలో శిక్షణకు ఎంపికచేసి శిక్షణా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. దీనికి అవసరమైన నిధులను నీతిఆయోగ్ ద్వారా ఏస్పిరేషనల్ జిల్లాల కార్యక్రమం కింద మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుత తరం గిరిజన విద్యార్థులు కనీసం ఇంటర్మీడియెట్ స్థాయి వరకు విద్యను పూర్తిచేసే విధంగా కార్యాచరణ రూపొందించామని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ.ఎస్.ఆర్. జిల్లాలో గిరిజన ప్రాంతాల్లో సాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. కేవలం చెక్ డ్యాంలపైనే ఆధారపడి పంటలు పండించే పరిస్థితి వుందన్నారు. జాతీయ ఉపాధిహామీ పథకం నిధులతోనే ప్రస్తుతం చెక్‌డ్యాంల మరమ్మత్తులు, కొత్త చెక్‌డ్యాంల నిర్మాణం చేపడుతున్నామని, కేంద్ర ప్రభుత్వం ఏదైనా పథకం కింద చెక్‌డ్యాంల మరమ్మత్తులు, నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని లేనట్లయితే చెక్‌డ్యాంల నిర్మాణం కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. దీనిని పరిశీలిస్తామని కేంద్ర మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా అరకు కాఫీపై ఏర్పాటుచేసిన ప్రత్యేక స్టాల్‌ను కేంద్ర మంత్రి ఇంద్రజిత్ సింగ్ పరిశీలించారు. టస్సార్ సిల్క్ గా ఈ పట్టుకు గల ప్రత్యేకతను, ఈ చీర తయారీ విధానాన్ని చింతూరు ఐ.టి.డి.ఏ. ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ కేంద్ర మంత్రికి వివరించారు. దీనికి మంత్రి ప్రశంసలు అందిస్తూ వాటిని ప్రోత్సహిస్తున్న అధికారులను అభినందించారు.

## తప్పక పాటించాలి

లేకుండా 5 కోట్ల వరకు ఋణాలను 50 శాతం సబ్సిడీ ఇచ్చి స్వయం ఉపాధి పథకాలు అందిస్తున్నారన్నారు. బ్యాంకర్లు, అధికారులు ఎస్ సి, ఎస్ టి లలో స్వయం ఉపాధి పథకాలపై అవగాహన కల్పించి వారికి రావలసిన రుణాలు, ఉపాధి, ఉద్యోగాలు, ప్రమోషన్లు కల్పించాలన్నారు. కమిషన్ కు జ్యూడిషరీ అధికారాలు ఉంటాయని గుర్తించి పనిచేయాలన్నారు. సమీక్షా సమావేశంలో ముందుగా జిల్లా కలక్టర్ హరేంధిర ప్రసాద్ జిల్లాలో ఎస్ సి లకు జిల్లా యంత్రాంగం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, వసతి గృహాలు, పాఠశాలలు, ఎంతమంది ఎస్ సి పిల్లలు చదువుతున్నారు, జనాభా, ఇళ్ళ స్థలాలు కేటాయింపు, ఇళ్ళ మంజూరు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను కమిషన్ కు వివరించారు. ఎస్ టి అట్రాసిటి కేసులు, తీసుకుంటున్న చర్యలను పోలీసు కమీషనర్ శంఖ బ్రత భాగ్చి వివరించారు. అనంతరం రామచందర్ సమీక్ష చేస్తూ ఫిర్యాదు రాగానే పోలీసులు సకాలంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. ఒత్తిడులకు లొంగకుండా కమిషన్ దృష్టికి రాకముందే కేసులు పరిష్కరించాలన్నారు. కమిషన్ దృష్టికి వస్తే ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందని పోలీసు అధికారులకు తెలిపారు. అట్రాసిటి కేసులకు సంబంధించిన ఆర్థిక సహాయం త్వరితగతిన అందజేయాలన్నారు. జిల్లాలో బాక్ లాగ్ పోస్టులు మూడు నెలలో భర్తీ చేయాలని జిల్లా అధికార యంత్రాంగానికి సూచించారు. ఆంధ్ర యూనివర్సిటి లో గత నాలుగు సంవత్సరాలుగా బాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో కమిషన్ అసహనం వ్యక్తం చేసింది. మూడు నెలలులో భర్తీ చేసి నివేదికను కమిషన్ కు పంపాలని ఆంధ్ర యూనివర్సిటి రిజిస్ట్రారుకు సూచించారు. ఎస్ సి లకు ఎపిఐఐసి ద్వారా ప్లాట్లు, పరిశ్రమల ఏర్పాటుకు రుణాలు మంజూరు చేయాలన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం 5 కోట్ల వరకు పూచీ కత్తులేని రుణాలను అందిస్తున్నదని, బ్యాంకర్లు ఈ రుణాలు ఎస్ సిలకు కూడా అందేలా చర్యలు తీసుకోవాలని, బ్యాంకుల ద్వారా ముద్ర, స్టార్టప్ ఇండియా, ఎంఎస్ఎంఇ రుణాలు ఎంత మేరకు ఇచ్చారో 15 రోజులలు లోపు నివేదిక పంపాలని ఎల్ డిఎంను ఆదేశించారు. ముందుగా కలక్టరేట్ కు చేరుకున్న కమిషన్ సభ్యుడు రామచందర్ కు జిల్లా కలక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీసు కమీషనర్ శంఖ బ్రత భాగ్చి పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎస్ సిల నుండి పిటిషన్లు స్వీకరించారు. ఈ సమీక్ష సమావేశంలో నేషనల్ ఎస్ సి కమిషన్ డైరెక్టర్ డా. జి.సునీల్ కుమార్ బాబు, డిసిపిలు అజిత, మేరీ ప్రశాంతి జిల్లా రెవిన్యూ అధికారి భవాని శంకర్, సాంఘిక సంక్షేమ ఉప సంచాలకులు రామారావు, కమిషన్ అధికారులు నవీన్, వరప్రసాద్, క్రాంతి కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్మగా కల్తీ బిర్యానీ..లు..!!

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)



చికెన్ బిర్యానీ, మటన్ దమ్ బిర్యాని, నూడిల్స్, చికెన్ జాయింట్లు,పిజ్జాలు, బర్గర్లు, స్వీట్లు, పప్పులు, పాలు, నీళ్ల ఇలా కల్తీకి కాదు ఏదీ అనర్హం అన్నట్టు ఉన్నాయి. ఆహార పదార్థాల తయారీలో అక్రమాలకు పాల్పడడంతో ప్రజారోగ్యం దెబ్బతింటోంది. ఇటీవల కాలంలో ఫాస్ట్ఫుడ్ సెంటర్లు, హొటల్స్లో సేల్స్ పెరగటంతో ప్రజారోగ్యాన్ని పక్కన పెట్టి తయారీలో విచ్చలవిడిగా ఎసెన్సులు, ఇతర రంగులను వాడుతున్నారు. ప్రజారోగ్యానికి పెద్ద పీట వేసిన ప్రభుత్వం వాటిని అరికట్టేందుకు సిద్ధమైంది. ఇటీవల ఆహార పదార్థాల కల్తీ నియంత్రణ అధికారులు హొటల్స్, సూపర్ మార్కెట్లు, బేకరీల్లో నిర్వహిస్తున్న ఆకస్మిక దాడుల్లో విచ్చలవిడి రంగుల వాడకం బయట పడింది. ఈ క్రమంలో కొందరిపై కేసులో నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నారు. అయినప్పటికీ కొందరు నగరంలో 99 రూపాయలకు బిరియాని, వంద రూపాయలకు బిరియాని అంటూ హడావిడి చేస్తూ కస్టమర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.స్టార్ హొటల్స్ లో 300 అలాగే 500 కు లభించే బిరియాని కేవలం 99 రూపాయలకు విక్రయిస్తున్నారు అంటే దానిలో ఎంతో కొంత మోసం ఉండే ఉంటుంది. తక్కువ రేటు కదా అని చెప్పి బిర్యానీ తింటే తర్వాత ఆరోగ్యం చెడిపోయి హాస్పటల్ చుట్టూ తిరగాల్సి వస్తుంది. వేలాది రూపాయలు చికిత్స కోసం ఖర్చు పెట్టాల్సి వస్తుంది.ప్రస్తుతం నగరంలో ఎటువంటి లైసెన్స్ లేకుండా చాలామంది ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు బిర్యాని సెంటర్లు ఎక్కడకక్కడ పడుతున్నారు. వీటి మీద అధికారుల పూర్తి నియంత్రణ లేకపోవడంతో ఆ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. తాజాగా జివిఎంసి ఎదురుగా గల 4 ఏ ఎం బిర్యాని సెంటర్ ఇప్పుడు వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. కల్తీ ఆహారానికి కేరాఫ్ అడ్రస్ కావాలి. ఇక్కడ విక్రయిస్తున్న కల్తీ ఆహారంపై కొందరు ఫిర్యాదు చేయడంతో ఫుడ్ సేఫ్టీ అధికారుల రంగంలోకి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.

### సీపీకి పిర్యాదు చేస్తేనే 4 ఏఎం బిర్యాని సెంటర్ పై ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు..!

జీవీఎంసీ ఎదురుగా గల 4 ఏఎం బిర్యాని సెంటర్ పై ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.అక్కడ ఆహార పదార్థాలు ఉండే వంటగదిని పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల పాటించకుండా ఈ బిర్యాని సెంటర్ నిర్వహిస్తున్నట్లు అలాగే ఆహార పదార్థాలు విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించడం జరిగింది.ఈ బిర్యానీ సెంటర్ పై అధికారులు కేసులు నమోదు చేశారు. ఇక్కడ బిర్యానీ తిన్న కొందరు వ్యక్తులు మాసం ముద్దుగా,మెత్తగా ఉండటంతో వారికి ఇది కల్తీ ఆహారమని సందేహం కలిగింది.వెంటనే వారు సిపికి ఈ బిర్యాని సెంటర్ పై బిర్యాని చేయడం జరిగింది. సిపి ఆదేశాల మేరకు టూ టౌన్ పోలీసులు ఈ కేసును టేకప్ చేశారు.అనంతరం ఫుడ్ సేఫ్టీ అధికారులు ఈ బిరియాని సెంటర్ పై ఆకస్మిక ధనికులు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ఆహార పదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలుసుకొని నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు.

### నిల్వ మాంసంతో సమస్యలు..

చికెన్, మటన్, బిర్యానీ, బేకరీల్లోను, స్వీట్స్ తయారీల్లోను ఎసెన్స్, సింథటిక్ రంగులు అధికంగా వేస్తుండటంతో క్యాన్సర్ వంటి వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంది. హొటల్స్లో చికెన్, మటన్, రొయ్యలు ఎక్కువ రోజులు డీప్ ఫ్రిజ్లో ఉంచి వాడుతున్నారు. నిల్వ మాసం తింటే అజీర్తి సమస్యలు, ముఖ్యమైన అవయవాలు పనిచేయకపోవటం వంటి సమస్యలు వస్తాయి. నిర్వాహకులు ధనార్జనే లక్ష్యంగా నిలవ ఉంచిన ఆహార పదార్థాలను ప్రజలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

### లెసెన్స్‌లు లేకుండా నిర్వహణ..!

ఆహార పదార్థాలు తయారు చేసేవారు, నిల్వ చేసే వ్యాపారస్తులు, రవాణా చేసే సంస్థలు లైసెన్సు తీసుకోవాలి.ఆహార భద్రతా నియమావళి ప్రకారం లైసెన్సులు లేకుండా వ్యాపారం చేస్తే సెక్షన్ 63 ఎఫ్ఎస్ఎస్ యాక్ట్ 2006 ప్రకారం కేసులు నమోదు చేసి రూ. 5లక్షల జరిమానా, 6 నెలల జైలు శిక్ష విధిస్తారు. ఆహార పదార్థాల అమ్మకాలు, రవాణా నిల్వ చేసే వ్యాపార, వాణిజ్య సంస్థలు 75 శాతం లైసెన్సులు లేకుండానే నిర్వహిస్తున్నారని తెలుస్తోంది.

### ఆహార పదార్థాల కల్తీ దందా..

నగరంలో ఆహార పదార్థాల కల్తీ దందా మూడు పువ్వులు.. ఆరు కాయలుగా సాగుతోంది. అధికారులు అడపా దడప దాడులు చేస్తున్నా.. ఆహార కల్తీ నియంత్రణ మాత్రం జరగడం లేదు. ఆహార కల్తీ నియంత్రణ శాఖలో అవసరం మేర సిబ్బంది లేక పోవడంతో నియంత్రణ కట్టడి వట్టిమాట గానే మారుతోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో ప్రజలకు బయట హొటళ్లలో తినడానికే ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తుండడంతో ఇదే అధనుగా భావించిన కొందరు వ్యాపారులు ఇటు వైపు దృష్టిసారిస్తున్నారు. తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు ఉండ డంతో హొటళ్లు నెలకొల్పడం నగర వ్యాప్తంగా ఎక్కువైంది. ప్రతీ చోట ఇష్టారీతిన దాబా హొటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బిర్యానీ పాయింట్లు పుట్టగొడుగుల్లా వ్యాప్తి చెందుతు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నాయి. ముఖ్యంగా దాబా హొటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో నాసిరకం వస్తువులు వాడుతు ఇష్టారీతిన వ్యాపారం చేస్తున్నారు.

### అధికారుల నిర్లక్ష్యం..!!

ధనార్జనే ధ్యేయంగా హొటళ్ల యజమానులు ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. వీటిని సరిదిద్దాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఆహార కల్తీ నియంత్రణ శాఖలో సరిపడా అధికారులు లేకపోవడం హొటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల యజమానులకు కలిసి వస్తుంది. లోకల్‌గా ఉన్న నియంత్రణ అధికారులు అటువైపు దృష్టిసారించకపోవడం వారిపాలిట వరంగా మారింది. హొటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు ఎన్ని ఉన్నాయో లెక్క కూడా దొరక్కపోవడం అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది. హొటళ్లు, దాబా హొటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు మొదటగా అనుమతులు తీసుకోవాల్సి ఉన్నా అలాంటి దాఖలాలు కనిపించడం లేదు. కొందరు మాత్రమే అనుమతులు తీసుకొని తమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఎక్కువ మొత్తంలో అనుమతులు లేకుండానే తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. ఇలాంటి వ్యాపారాలపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా

**గాజువాక, జూలై 18, మేజర్ న్యూస్:** ఆ స్థలం ప్రభుత్వ భూమి అని గాజువాకలో ప్రతి ఒక్కరికి తెలుసు. అయినా సరే ఒక కబ్జాదారుడు అడ్డగోలుగా భూమిని కబ్జా చేశాడు. నిర్మాణం చేపట్టాడు. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ గాజువాక రెవెన్యూ, జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులను పురమాయించి నిర్మాణాన్ని కూల దోయించారు. దాంతో కబ్జాదారుడు వెంటనే కార్పొరేటర్ తో మాట్లాడి ఐదు లక్షలకు బేరం కుదుర్చుకున్నాడు. రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ వర్గాలకు చేతులు తడిపాడు. దాంతో ప్రభుత్వ భూమి కబ్జా కథ కంచికి చేరింది. నిర్మాణదారుడు చకచకా నిర్మాణం చేపట్టాడు. ఇది గాజువాక 65వ వార్డు బానోజి తోటలో జరుగుతున్న కథ కమామిషు. సర్వే నంబరు 82లో సుమారు 150 నుంచి 200 గజాల ప్రభుత్వ భూమి ఉంది. గాజువాక బీసీ రోడ్డు ని ఆనుకొని ఉన్న ఈ స్థలము పై కబ్జాదారుడి కన్ను పడింది. స్థానిక సచివాలయం అడ్మిన్, ప్లానింగ్ సెక్రటరీ కబ్జాదారుడైన గోపాలకృష్ణ తో ఏడాది కిందట ఖాళీ స్థలానికి పన్ను వేయించారు. ఆపై కె.ఎల్.రావు నగర్ వి ఎల్ టి అసెస్మెంట్ తో సుదర్శన్ అనే వ్యక్తి పేరు మీద దొంగ పట్టాలతో ప్లాను కోసం దరఖాస్తు చేశారు. నిర్మాణం మొదలుపెట్టారు. అయితే స్థానిక కార్పొరేటర్ ను పట్టించుకోకపోవడంతో ఆయన రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులతో మాట్లాడి నిర్మాణాన్ని తొలగించారు.

ఆ వెంటనే కబ్జాదారుడు ఐదు లక్షల రూపాయలను కార్పొరేటర్ కు సమర్పించాడు. రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ వర్గాలకు తలా కొంత అందజేశాడు. దాంతో ప్రభుత్వ భూమి కబ్జా, ఆపై అక్రమ నిర్మాణం సక్రమంగా మారాయి. ఈ విషయమై రెవెన్యూ విఆర్ఓ శివశంకర్ ను 'మేజర్ న్యూస్ ' వివరణ కోరింది. తాను నిర్మాణాన్ని తొలగించేందుకు వెళ్లలేదని ముందు చెప్పిన విఆర్వో ఆపై మాట మార్చారు. తాను వెళ్ళాను కానీ ప్రస్తుతం ఆ ప్రాంతంలో విధులు నిర్వహించడం లేదని రెవెన్యూ ఇన్స్పెక్టర్ ని సంప్రదించమని చెప్పారు. గాజువాక మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మృదుల ను వివరణ కోరగా తాము ఫిర్యాదులు రావడంతో నిర్మాణాన్ని కూలగొట్టామని స్పష్టం చేశారు. తదుపరి నిర్మాణం చేయవద్దని భవనం యజమానిని ఆదేశించామన్నారు. అయితే నిర్మాణం సాగుతున్నదని చెప్పగా తాను సెలవులో ఉన్నానని పరిశీలిస్తానని బదులిచ్చారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేశారు కదా అని అడగగా ఏవో పట్టాలు చూపించారని ఆర్ఐ చెప్పడం విశేషం.




## నిర్వాసితుల సమస్యలన్నీ పరిష్కారం చేస్తాను

### : జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్



**అచ్యుతాపురం, జూలై 18, మేజర్‌న్యూస్:** శుక్రవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అచ్చుతాపురం- అనకాపల్లి రోడ్డు నిర్వా శితులతో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, వి ఎం ఆర్ డి ఏ కమీషనర్, ఆర్ అండ్ బి ప్రతినిధులుతో సమావేశం జరిగింది. ముందుగా వి ఎం ఆర్ డి ఏ కమీషనర్ టి డి ఆర్ బాండ్స్ తీసుకోవడం వల్ల ఉపయోగం పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తర్వాత కలెక్టర్ టి డి ఆర్ బాండ్స్ మీద నిర్వాసితులు భూములు కోల్పోయిన వాళ్ళ అభిప్రాయాన్ని అడిగారు. అచ్చుతాపురం, చోడిపల్లి, హరిపాలెం, తిమ్మరాజుపేట, మునగపాక, నాగులపల్లి, ఒంపోలు, నిర్వాసితులు, నిర్వాసిత సంఘం నాయకులు అందరూ మాట్లాడారు. అందరూ ముక్తకంఠంతో ఏకాభిప్రాయంగా టి డి ఆర్ బాండె వద్దు. దానివల్ల నష్టపోతాం అని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ఆర్ అండ్ బి అధికారులు చేసిన తప్పులు, తక్కువ వ్యాల్యూ కట్టడం, స్ట్రక్చర్ వ్యాల్యూ తక్కువగా చూపించడం, 100 అడుగుల రోడ్డు తర్వాత నిర్మాణాలకు పర్మిషన్ ఇవ్వకపోవడం లాంటి అనేక విషయాన్ని కూడా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లారు. అందరి అభిప్రాయాలు విన్న కలెక్టర్ మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలన్నీ పరిష్కారం చేస్తానని, టి.డి ఆర్ బాండ్లు తీసుకునేందుకు అంగీకరించాలని కోరారు. దీనికి ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని అందరూ చెప్పడంతో కలెక్టర్ గారు సమావేశాన్ని అర్ధాంతరంగా ముగించారు. సమస్య పరిష్కారం కాలేదు. భవిష్యత్తు పోరాటానికి సిద్ధమైతే తప్ప నిర్వాసితులకు న్యాయం జరగదని సిపిఎం నాయకులు కర్రి అప్పారావు, రొంగలి రాము, ఎస్ బ్రహ్మాజీ ఈ సందర్భంగా తెలియజేశారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**- అశ్రద్ధ చూపిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటాం**

**- ఇకపై ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగం నిషేధం**

**- కలెక్టర్ విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 18, మేజర్‌న్యూస్:** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వ్యాధుల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎంపిడిఓలు, లైన్ విభాగాల క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు అధికంగా ప్రబలే ప్రమాదం ఉండటంతో గ్రామాల్లో నీరు నిలిచే పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకోవాలని, డ్రైనేజీలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అవసరమైతే అదనపు సిబ్బందిని వినియోగించాలన్నారు. బ్లీచింగ్ సామగ్రిని విస్తృతంగా వినియోగించి పరిశుభ్రతను మెరుగుపరచాలని, గ్రామాల పారిశుధ్యం, దోమల నివారణకు నిరంతర చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం "డ్రై డే" కార్యక్రమాలను సచివాలయ సిబ్బంది సహకారంతో నిర్వహించాలన్నారు. రాపిడ్ కిట్ల ద్వారా వ్యాధుల నిర్ధారణ పరీక్షలు ముమ్మరంగా నిర్వహించి, వ్యాధుల మూలాలను గుర్తించి నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని చెప్పారు. మెడికల్ కిట్లు సమయానికి అందుబాటులో ఉంచి, వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పురపాలక సంఘాల్లో యాంటీ లార్వా, ఫాగింగ్ ఆపరేషన్లు విస్తృతంగా చేపట్టి కాలువలు, డ్రైన్లలో మందుల పిచికారీ చేయాలని ఆదేశించారు. పల్లె మరియు పట్టణ ప్రాంతాల్లో మురుగు నీటి నిల్వలు లేకుండా చూడాలని, అంగన్‌వాడీలు, వసతి గృహాల ప్రాంగణాల్లో దోమల పెరుగుదలకు కారణమవుతున్న గడ్డి, చెత్తను ఉపాధి హామీ పనుల్లో భాగంగా తొలగించాలని పేర్కొన్నారు. గ్రామాల్లో శానిటేషన్ పటిష్టంగా నిర్వహించాల్సిందిగా తెలిపారు. స్వచ్ఛత కోసం అవసరమైన క్లాప్ మిత్రులను నియమించి వారికి జీతాలు సమయానికి చెల్లించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు రోజువారీ గ్రామాల్లో చేయాల్సిన పనులను సమర్ధవంతంగా నిర్వర్తిస్తే వ్యాధులు ప్రబలే అవకాశం ఉండదని, ఎటువంటి అశ్రద్ధను సహించబోమని హెచ్చరించారు. రేపు మూడవ శనివారం నిర్వహించనున్న స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్క అధికారి తప్పకుండా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు. ప్లాస్టిక్ వినియోగం నియంత్రణకు సాధ్యమైనంత వరకు పునర్వినియోగించదగిన పదార్థాలు ఉపయోగించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డిపిఓ, డిపిఆర్సీ కోఆర్డినేటర్, జి.ఎస్.డబ్ల్యూఎస్, గ్రామీణ నీటి సరఫరా, ఏపీ ఈపీడీసీఎల్, డ్వామా ఏపీడి, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, జులై 18, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రాజధాని విజయవాడ అసెంబ్లీ సమావేశమందిరంలో శుక్రవారం జరిగిన సైబర్ క్రైమ్ నియంత్రణపై పిటిషన్స్ కమిటీ సమావేశం లో పాల్గొన్న మాజీ మంత్రి , శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ ,ప్రిన్సిపల్ సెక్రటరీ హెూమ్, ప్రిన్సిపాల్ సెక్రటరీ ఐటి ఇతర అధికారులుతో పాల్గొన్నారు.

# నర్సీపట్నం మున్సిపాలిటీకి ఓడీఎఫ్ ప్లస్ గుర్తింపు

**- మున్సిపల్ సిబ్బందిని అభినందించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



**నర్సీపట్నం, జూలై 18 మేజర్‌న్యూస్:** స్వచ్ఛ సర్వేక్షణ్-2024-25 ఫలితాల్లో నర్సీపట్నం మున్సిపాలిటీ ఓడీఎఫ్ ప్లస్ గుర్తింపు పొందిన సందర్భంలో గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మున్సిపల్ యంత్రాంగాన్ని అభినందించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడిన గౌరవ స్పీకర్ మాట్లాడుతూ, "ఇది నర్సీపట్నం మున్సిపాలిటీ అధికారుల సమిష్టి కృషికి, ప్రజల సహకారానికి ఫలితంగా సాధ్యమైంది. గత ఐదేళ్లలో స్వచ్ఛత విషయంలో కాస్త వెనుకబడిన మున్సిపాలిటీ, గత సంవత్సరం నుంచి మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది కృషితో జాతీయ స్థాయిలో 553వ ర్యాంక్, రాష్ట్ర స్థాయిలో 30వ ర్యాంక్ సాధించడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. ఇప్పటి నుంచే మరింత బాధ్యతగా పని చేస్తే వచ్చే ఏడాది నర్సీపట్నం మున్సిపాలిటీని రాష్ట్ర స్థాయిలో టాప్-10లోకి చేర్చవచ్చు" అని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ గుర్తింపు సాధనలో భాగస్వాములైన నర్సీపట్నం ప్రజలకు, మున్సిపల్ కమిషనర్‌కు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# అచ్యుతాపురం జంక్షన్‌లో ట్రాఫిక్ జామ్

**- రోడ్డు మీద ఒక పోలీస్ కూడా లేకపోవటంతో కంపెనీ ఉద్యోగులు ఇబ్బందుల్లో**





**అచ్యుతాపురం, జూలై 18, మేజర్‌న్యూస్::** అచ్యుతాపురం జంక్షన్ వద్ద సుమారు రెండు కిలోమీటర్ల పొడవునా తీవ్రమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇక్కడ రోడ్డు మీద ఒక్క పోలీసు కూడా కనిపించకపోవటం కారణంగా పరిస్థితి మరింత బాదాయిగా మారింది. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసుల నిర్లక్ష్యం తో నగరంలోని అనేక కంపెనీల ఉద్యోగులు సాయంత్రం తిరిగి ఇంటికి చేరుకోవడంలో భారీ ఇబ్బందులు పడుతున్నారు. గంటల తరబడి రోడ్డుపై చిక్కుకునే పరిస్థితి నెలకొంది. స్థానికులు, ఉద్యోగులు అచ్యుతాపురం పోలీస్ స్టేషన్‌ను స్పందించమని తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ పరిస్థితి వలన ఉద్యోగాలపైన, వ్యాపార కార్యకలాపాలపైన ప్రతికూల ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది. నియంత్రణ లేకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాల ప్రమాదం కూడా ఎక్కువవుతోంది. స్థానిక ప్రజలు వెంటనే ట్రాఫిక్ పోలీసులను నియమించి, పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని ప్రభుత్వానికి పిలుపునిచ్చారు.

## కొవ్వాడ విచారణలో అధికారులకు చుక్కెదురు

### అధికారులపై గ్రామస్తుల మండిపాటు





**పూసపాటిరేగ, జూలై 18, మేజర్ న్యూస్:** కొవ్వాడ స్మశాన వాటికలో ఉన్న బర్నింగ్ షెడ్ విషయంలో విచారణకు వచ్చిన అధికారులకు చుక్కెదురయింది. వాస్తుకు విరుద్ధంగా ఈ షర్టును నిర్మించడం వల్ల అనేక అనర్ధాలు చోటు చేసుకుంటున్నాయంటూ గ్రామస్తులంతా ముక్తకంఠంతో విచారణలో అధికారులకు చెప్పడంతో చేసేది లేక అధికారులు విని తిరగాల్సి వచ్చింది. మండలంలోని కొవ్వాడ అగ్రహారం పంచాయతీలో స్మశాన వాటికలో ఉపాధి హామీ పథకం నిధులతో 2017 లో నిర్మించిన బర్నింగ్ షెడ్ను నిర్మించగా వాస్తుకు విరుద్ధంగా ఉన్నదన్న కారణంతో గ్రహమస్తులు ఆ షర్ట్ ను తొలగించారు. దీనితో గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఎంపీడీవో కి ఫిర్యాదు చేయడంతో సమస్య చినుకు చినుకు గాలివానగా మారింది. దీనితో అంతకుముందు విచారణకు వచ్చిన అధికారులు వద్దకు గ్రామస్థలంతా మూకుమ్మడిగా తామే తొలగించామని చెప్పుకునేందుకు వచ్చిన గ్రామస్తులకు అధికారులు మాత్రం గ్రామంలోకి రాకుండా ముఖం చాటేశారు. తాజాగా ఇదే సమస్యపై గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు ఎంపీడీవో రాధిక తో పాటు మండల పంచాయతీ విస్తరణ అధికారి జ్ఞానేశ్వర్ రావు, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత సమక్షంలో విచారణ కార్యక్రమాన్ని నిర్వహించగా సర్పంచ్ కోట్ల రఘుతోపాటు పంచాయతీకి చెందిన గ్రామస్తులంతా విచారణకు హాజరై తప్పుడు ఫిర్యాదులు చేసిన వ్యక్తులపై ఆగ్రహం వ్యక్తం చేశారు విచారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీడీవో రాధిక స్మశాన వాటికలో బర్నింగ్ షెడ్ను తొలగించడానికి గల కారణాలపై విచారణకు విచ్చేసిన గ్రామస్తుల నుండి అభిప్రాయాలను ఆరా తీశారు. దీనితో విచారణ హాజరైన వారంతా బర్నింగ్ షెడ్ వాస్తు దోషాల వలన తామే కూల్చివేశామంటూ ఇందులో సర్పంచు కోట్ల రఘు ప్రమేయం ఏమీ లేదంటూ గ్రామస్తులంతా మూకుమ్మడిగా ఎంపీడీవో వద్ద ముక్తకంఠంతో తేల్చి చెప్పారు. షర్ట్ కూడా శిథిలావస్థలో ఉందని, ఆ బర్నింగ్ షెడ్డులో మృతదేహాలను కాల్చడం వలన గ్రామంలో మరిన్ని అరిష్టం జరుగుతుందన్న సెంటిమెంట్ వలనే గ్రామస్తులమంతా కూల్చివేశామంటూ ఎంపీడీవో వద్ద తేల్చి చెప్పారు. బర్నింగ్ షెడ్ ఉండడం వలన కలిగే అనర్ధాలను గతంలో సర్పంచ్ కోట్ల రఘు దృష్టి తీసుకు వెళ్లినప్పటికీ ఆయన స్పందించలేదని, అధికారుల అనుమతి తీసుకుని తొలగిద్దామని సర్పంచు చెప్పినప్పటికీ, వాస్తు దోషాలు వల్ల ఇంకెన్ని అనర్ధాలు జరుగుతూనే ఉన్న భయంతోనే ఈ పనిని గ్రామస్తులుమంతా చేశామంటూ ఎంపీడీవో వద్ద గ్రామస్తులంతా విషయాన్ని విడమర్చి మరి విడమచ్చు మరి చెప్పారు. ఫిర్యాదు చేసిన వారు విచారణకు ఎందుకు రాలేదంటూ ఎంపీడీవో వద్ద గ్రామస్తులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పంచాయతీ ప్రతిష్టను దెబ్బతీసేందుకే ఆ వ్యక్తులు ఇలా చేస్తున్నారంటూ ఇలా అయితే తమ పంచాయితీ అభివృద్ధి చెందదని, సర్పంచ్ కూడా తన సొంత కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారని, ఇది సహించలేక ఆ వ్యక్తులు తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారంటూ గ్రామస్తులు ఫిర్యాదు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ అధికారుల వద్ద తమ అక్రోసాన్ని వ్యక్తం చేశారు. విచారణకు వచ్చిన సర్పంచ్ కోట్ల రఘు మాట్లాడుతూ 2019 ముందు పంచాయతీ పరంగా చేసిన అభివృద్ధి పనులకే 14 లక్షల వరకు బకాయిలు రావాల్సి ఉందని, అవి ఎప్పటికీ రాలేదని అయినప్పటికీ రూ. కోట్లాది రూపాయలతో తన సొంత సొమ్మును వెచ్చించి సువిశాలమైన రహదారుల అభివృద్ధి పనులు చేస్తుంటే చూసి ఓర్వలేక ఆ వ్యక్తులు ఇటువంటి తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని, తన ప్రతిష్టను భంగపరిచే కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ ఎంపీడీవో రాధిక భర్త తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఫిర్యాదులు చేసిన వారు గ్రామంలో ఉండరని, వేర్వేరు ప్రాంతాల్లో ఉద్యోగాలు వ్యాపారాలు చేసుకుని పప్పం కడుపున ఆ వ్యక్తులు ఫిర్యాదులు చేస్తే మీరు వారి ఫిర్యాదులను ఎలా పరిగణలోకి తీసుకుంటారంటూ ఎంపీడీవో తీరును సర్పంచ్ రఘు తప్పుబట్టారు. ఇలా చేయడం వలన పంచాయతీలో అభివృద్ధి పనులు కుంటూ పడతాయని, ప్రతిష్టకు భంగం వాటిల్లుతుందని, ప్రభుత్వం నిధులు ఇవ్వక తాము సొంతంగా అభివృద్ధి పనులు చేయకుంటే తన పంచాయతీ ప్రజలు తీవ్రంగా నష్టపోతారంటూ సర్పంచు రఘు తప్పుడు ఫిర్యాదుదారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి వ్యక్తులపై చర్యలు తీసుకోవాల్సిందే అంటూ గ్రామస్తులతో పాటు సర్పంచ్ కూడా విచారణ అధికారుల వద్ద పట్టుబట్టారు. అయితే తనకు తెలియకుండా గ్రామస్తులు స్మశాన వాటికలో ఉన్న బర్నింగ్ షెడ్ను కూల్చివేయడం తప్పు అయినప్పటికీ వాస్తుకు విరుద్ధంగా ఉండడం వల్లే గ్రామస్తుల పని చేయాల్సి వచ్చిందని అటువంటి షడ్డును స్మశాన వాటికలో మరోచోట నిర్మించేందుకు సర్పంచ్ అంగీకారం తెలపడంతో అధికారులు సంతృప్తి చెందారు. దీనితో అధికారుల విచారణ. ముగిసినట్లు అయ్యింది.




## ఎరువుల దుకాణాలలో విజిలెన్స్ దాడులు



**నెల్లిమర్ల, జూలై 18, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల పట్టణంలోని ఎరువులు, పురుగుమందుల షాపుల్లో విజిలెన్స్ అధికారులు శుక్రవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస ట్రేడర్స్ లో ఎరువులు, పురుగుమందులు విత్తనాలు నిల్వలను పరిశీలించారు. అలాగే స్టాక్ రిజిస్టర్లు, బిల్ పుస్తకాలు తనిఖీ చేశారు. ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే ఎరువులు, విత్తనాలు విక్రయాలు చేయాలని లేకుంటే చర్యలు తప్పవని చెప్పారు. తనిఖీల్లో విజిలెన్స్ ఇన్స్పెక్టర్ టి అప్పలనాయుడు, పలాస ఎడిఎ ఎం రామారావు, మండల వ్యవసాయ అధికారి పి శ్రీలక్ష్మి, ఎఇఓలు పి కుమార్, ఎం నాగరాజు, బి రమేష్ పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా శిక్షణా కార్యక్రమం



**పూసపాటిరేగ, జూలై 18, మేజర్ న్యూస్:** డ్వాక్రా మహిళా ఆర్థిక అభివృద్ధిని మెరుగుపరి చేందుకే గ్రామ సమృద్ధి స్థాపక ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శిక్షణాంశంలో ఉన్న వాటిని సర్వే చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెలుగు ఏటీఎం అచ్యుతరావు అన్నారు. మండలానికి చెందిన బుక్ కీపర్లకు వెలుగు కార్యాలయంలో శిక్షణ తరగతులు శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా శిక్షణా తరగతులను ఉద్దేశించి వెలుగు ఏపిఎం అచ్యుతరావు ప్రభుత్వం దారిద్ర రేఖ దిగువన ఉన్న కుటుంబాలను వారిని ఉన్నత స్థితిలోకి తీసుకు వెళ్లేందుకు గ్రామ సమృద్ధి స్థాపక ప్రణాళిక నిర్వహించడం జరుగుతోందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారి కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలతో పాటు వారి ఆర్థిక స్థితిగతులను యాప్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని, సర్వే అంతా పూర్తయిన తర్వాత అక్టోబర్ 2న గ్రామసభలో ప్రవేశపెట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా కెపిఎం స్పష్టం చేశారు. ఈ సర్వే ఆధారంగా డ్వాక్రా సభ్యులకు వారి ఆర్థిక స్థితిగతులను ఏమాయరకు మెరుగుపరచాలన్న దానిపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమంలో ఏపీఎం వివరించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు కూడా పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలి: ఏఈ వెంకటేష్



**రామభద్రపురం, జూలై 18, మేజర్ న్యూస్:** మండలంలో అసంపూర్తిగా ఇళ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని హౌసింగ్ ఏఈ మత్స వెంకటేష్ కోరారు. మండల పరిధిలోని బూసాయ ఎవలస, రామభద్రపురం జగనన్న కాలనీలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మండలానికి 2045 ఇళ్లు మంజూరయ్యాయని, ఇప్పటి వరకు 1514 ఇళ్లు మాత్రమే పూర్తి చేశారని, మిగిలిన 531 ఇళ్లు ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వం కొత్త ఇళ్ల మంజూరుకు దరఖాస్తులు స్వీకరిస్తోందని, ఇప్పటి వరకు ఇళ్లులేనివారు సచివాలయానికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## కూటమితోనే సుపరిపాలన



**బాడంగి, జూలై 18, మేజర్ న్యూస్:** అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్రంలోసుపరి పాలన కొనసాగుతుంది అని ఎమ్మెల్యే బేబీ నాయన, బొబ్బిలి బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు లు అన్నారు శుక్రవారం ఉదయం పెద్దపల్లి గ్రామంలో నిర్వహించిన సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇరువురు నాయకులు పాల్గొని వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ( నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న "సుపరిపాలన – తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా, గడిచిన ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాడం, ప్రతి బూత్ లో ఇంటింటికి వెళ్లి ప్రజలకు వాటిని తెలియపరుస్తూ ఇంకా వారికి కావలసినటువంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తెలుసుకొని వాటిని కూడా పరిష్కరించడమే ఈ కార్యక్రమం యొక్క ధ్యేయం అని తద్వారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంకు మంచి పేరు ప్రతిష్టలు తేవడం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని బూత్ ఇన్చార్జ్ లకు టిడిపి నాయకులకు కార్యకర్తలకు వారు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఎమ్మెల్యే మరియు బుడా చైర్మన్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు విద్యార్థులు అందరికీ తల్లికి వందనం, ఇంటింటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు పంపిణీ పింఛన్లు పెంపు ఆగస్టు నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకం అమలు తదితర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేసిందనివివరించారు ఆ కరపత్రాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు టిడిపి రాష్ట్ర ఎస్టీసెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు ఆవు సత్యనారాయణ, ఏ పోలమ్మ, మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ నాయుడు, ఎల్ సత్యం ఎల్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన పారిశుధ్య కార్మికుల సమ్మె




**బాడంగి, జూలై 18, మేజర్ న్యూస్:** మండలంలోని ఎల్కోట ఎంపీడీవో కార్యాలయం ఎదుట పారిశుద్ధ కార్మికులు గ్రీన్ అంబాసిడర్లు తమకు జీతాలు పెంచాలని బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతూ తలపెట్టిన సమ్మె రెండో రోజు కొనసాగింది ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో కుమార్ టెంట్ వద్దకు వచ్చి కార్మికులతో మాట్లాడినప్పటికీ సమస్య వెంటనే పరిష్కరించాలని పట్టుబడుతూ సమ్మెను కొనసాగిస్తున్నట్లు కార్మిక నాయకులు తెలిపారు బకాయి జీతాలు 15 వ ఫైనాన్స్ నిధులు విడుదల కాగానే చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ కార్మికులు ఒప్పుకోలేదు ఇదే విషయాన్ని రెండు మూడు నెలలుగా చెబుతున్నారని ఇప్పుడైనా మేము ఎలా నమ్మాలని సరైన హామీ లేకుండా సమ్మెను విరమించేది లేదని వారు తేల్చి చెప్పారు సిఐటి యూనియన్ జిల్లా నాయకులు గాడి అప్పారావు మండల నాయకులు తరిణి వెంకటరమణ లు అధికారులతో మాట్లాడుతూ కనీస జీతం 10000 ఇచ్చేలా ఉన్నతాధికారులకు తెలియజేసి బకాయి జీతాలు వెంటనే ఇప్పించే ప్రయత్నం చేస్తే మిగిలిన సమస్యల పై హామీ ఇస్తే సమ్మె విరమించేందుకు సిద్ధంగా ఉన్నామని లేని యెడల సమ్మె కొనసాగుతుందన్నారు వివిధ గ్రామాల్లో మూడు నుంచి తొమ్మిది నెలల వరకు కార్మికుల జీతాలు పెండింగ్ లో ఉన్నాయని ఇలా అయితే వారు ఎలా జీవించాలని ఇచ్చే జీతాలు కూడా చాలా తక్కువగా ఇస్తున్నారని జీతాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు.




# చంద్రబాబు మోసాల వల్ల ప్రజలకు తీవ్ర నష్టం

## - ధర్మాన కృష్ణ దాస్

**రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన సాగుతుంది- తమ్మినేని సీతారాం**


**అచ్చెన్నాయుడు అరాచక పాలనను ప్రజలకు వివరిద్దాం- తిలక్**

**సంతబొమ్మాళి మండల కార్యకర్తల సమావేశం**



**సంతబొమ్మాళి, జూలై 18, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన సాగుతోందని మాజీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయలేని కూటమి ప్రభుత్వం హామీలపై ప్రశ్నిస్తుంటే దాడులకు పాల్పడుతున్నారని తమ్మినేని ఆరోపించారు. బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమం పై దండుగోపాలపురంలో సంతబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షుడు బుడ్డా మోహన్ రెడ్డి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఉపముఖ్యంత్రి ధర్మాన కృష్ణ దాస్, వైసీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జి పేరాడ తిలక్ ముఖ్య అతిదులుగా పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం చేసిన సూపర్ సిక్స్ మోసాలు పై ప్రజలను చైతన్యం చెయ్యాలని కోరారు. చంద్రబాబు మోసపూరిత హామీల వల్ల రాష్ట్రంలో ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఒక ఏడాదిలో ప్రజలకు పథకాల కింద రావాల్సిన 80 వేల కోట్లను చంద్రబాబు ఇవ్వకుండా మోసం చేశారని అన్నారు. ల్యాండ్ మాఫియా అండ్ లిక్కర్ మాఫియాలకు పాల్పడుతూ కింజిరాపు అచ్చెన్నాయుడు వారి కుటుంబం ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని ఆరోపించారు. వైసీపీ కార్యకర్తలు నాయకులపై అణచివేత ధోరణితో వ్యవహరిస్తూ తప్పుడు కేసులు బనాయిస్తూ దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కూటమి పాలనలో చేస్తున్న అరాచకాలను దాడులను ప్రతిఘటించి కార్యకర్తలకు అండగా నిలిచేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని కార్యకర్తలు ధైర్యంతో పార్టీ పటిష్టతకు పాటుపడాలని కోరారు. గ్రామ స్థాయిలో ఇన్ చార్జ్ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి నాయకులు సమన్వయం తో బాబు షూరిటీ... మోసం గ్యారంటీ కార్యక్రమానికి నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు





అన్నెపు రామారావు, జిల్లా బి సి సెల్ అధ్యక్షులు మార్పు అశోక్ చక్రవర్తి , జడ్పిటిసి పాల వసంత రెడ్డి ,ఎంపీపీ ప్రతినిధి మెరుగు అప్పారావు. వైస్ ఎంపీపీ ప్రతినిధి నక్క భీమారావు.వైస్ ఎంపీపీ ప్రతినిధి పొందల రామకృష్ణ, మాజీ పిఎసియస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్), జిల్లా కార్యదర్శి ఎన్ని మన్మధరావు. మహిళా అధ్యక్షురాలు జోగి రాములమ్మ, ఏ ఎం సి ప్రతినిధి సుగ్గు రామిరెడ్డి సర్పంచ్, మార్పు నాగభూషణం, కోత సతీష్ . మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీలు అమలు ఎక్కడ అని అడిగండి

## – యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య



**జలుమూరు, జూలై 18, మేజర్‌న్యూస్:** కూటమి ఎన్నికల ముందు ఇచ్చిన దొంగ హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించి మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని ప్రజలే నిలదీయాలని మాజీ డిప్యూటీ సీఎం జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. జలుమూరు మండలం కొండ కామేశ్వరి పేట సన్ ఫంక్షన్ ప్లాజా లో జరిగిన బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు. ఇప్పుడు గ్రామాల్లోకి వస్తున్న కూటమి ప్రభుత్వ నాయకుల్ని ప్రజలే నిలదీసి అడగాలని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రజల్లో చంద్రబాబును నమ్మి మళ్లీ మోసపోయామని ప్రజల్లో భావన మొదలైందని అన్నారు. సంక్షేమ పథకాల వారధి సారధి.. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటనలకు వచ్చిన ప్రజాదరణ దీనికి ఉదాహరణని చెప్పుకొచ్చారు. వైసిపి కార్యకర్తలు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలు... అరాచకాలు గూర్చి ప్రజలకు చెప్పాలన్నారు. ఈ సందర్భంగా నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వం ప్రజలకు నయవంచన చేసిందని... ప్రజల్లో ఇప్పటికే తిరుగుబాటు మొదలైందన్నారు. గ్రామాల్లో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన గూర్చి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జలమూరు ఎంపీపీ వాన గోపి, పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం , మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, గురుగుబెల్లి రమణి పాల్గొన్నారు.

# ప్రతీ సమస్యకు, పరిష్కార మార్గం

## - శాసనసభ్యులు గొండు.శంకర్



**శ్రీకాకుళం టౌన్, జూలై 18, మేజర్‌న్యూస్:** ప్రతీ సమస్యకు, పరిష్కారం మార్గం చూస్తానని, శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. స్థానిక విశాఖ కోలనీ పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కు, ఊహించని వినతులు అందాయి. సమస్యలు ఎప్పటికప్పుడు పరిస్కారం చేస్తున్నారనే కథనంతో పార్టీ కార్యాలయంలో ఇసుకవేస్తే రాలనంతగా, జనంతో కిక్కరసిపోయింది. శ్రీకాకుళం అర్బన్, రూరల్, గార, ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో సంప్రదించి, సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వము ప్రజా సమస్యలకే పెద్దపీట వేస్తుందని, ఎవరికి ఏ సమస్య వచ్చినా నిరభ్యంతరంగా వారి సమస్యలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, రూరల్, గార, కళింగపట్నం, పరిసర గ్రామ ప్రజలు, టీడీపీ నగరనాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్చార్జ్, తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల రక్షణలో కఠిన చర్యలు తప్పనిసరి

## - జిల్లాలో పిసిఆర్, పిఓఏ చట్టాల అములుపై కలెక్టర్ సమీక్ష



**శ్రీకాకుళం, జూలై 18, మేజర్‌న్యూస్:** జిల్లాలో పౌరహక్కుల పరిరక్షణ, అట్టడుగు వర్గాల రక్షణ కోసం పిసిఆర్, పిఓఏ చట్టాల అమలు కఠినంగా జరగాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాచార నిరోధక చట్టం (పిసిఆర్ & పిఓఏ యాక్ట్) అమలు అంశాలను అధికారులు సమీక్షించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్విరాజ్ కుమార్ లతో కలసి ఆయన సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, అట్టడుగు వర్గాలపై జరిగే హింసాత్మక చర్యలను అరికట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. ఈ సందర్భంగా గణాంకాలను వెల్లడించారు. ఏప్రిల్ నుండి జూన్ వరకు మొత్తం 9 మందికి ?6,95,052 పరిహారం అందించామని, హత్య కేసుల్లో ఉపాధి కల్పనలో 11 మందికి ఉద్యోగం ఇచ్చామని చెప్పారు. ఒక కేసులో ఉపాధి పెండింగ్‌లో ఉందని, అర్హురాలు ఒకరికి ఇప్పటికే ?8,25,000 చెల్లించామని వివరించారు. జిల్లాలో ప్రస్తుతం పిఓఏ చట్టం కింద ప్రత్యేక కోర్టులో 267 విచారణలో ఉన్నాయని ఉన్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు. వీటిని వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి నెల 30వ తేదీన సివిల్ రైట్స్ డే నిర్వహించాలని, వారానికి ఒక గ్రామాన్ని అధికారులు సందర్శించి ఆలయ ప్రవేశం, నీటి వనరుల వినియోగం, వేరు గ్లాస్ వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీవోలు, ఎంపీపీలు, సంక్షేమ శాఖ అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో మానిటరింగ్ కమిటీ సభ్యులు దండాసి రాంబాబు, తౌట రాములు, దాసరి తిరుమలరావు మడిగ కలింగపట్నం అప్పన్న,గెదెల రమణమూర్తి, బి.వి.ఎస్.ఎన్. రాజు, శాంతారావు, ఎస్. ప్రభాకర్ రావు, వి.దాలయ్య, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వరరావు, ఆర్డీవో సాయి ప్రత్యూష, పలువురు డిఎస్పీలు, సంబంధిత అధికారులు హాజరయ్యారు.

# గుట్టుగా స్పా సెంటర్లలో వ్యభిచారాలు..!

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

స్పా సెంటర్ చుట్టూ సీసీ కెమెరాలు... డిజిటల్ కార్డు యాక్సిస్.. పోలీసులు వస్తే తప్పించుకునేందుకు మరో మార్గం.. లోపల యథేచ్ఛగా అసాంఘిక కార్యకలాపాల నిర్వహణ.ఇదీ విశాఖలో స్పా నిర్వాహకులు నిన్నమొన్నటి వరకు సాగించిన తీరు.ఇలాంటి కేంద్రాలపై కూడా పోలీసులు నిఘా పెట్టి దాడులు చేస్తున్న నేపథ్యంలో నిర్వాహకులు రూట్ మార్చారు. అనుమానం రాకుండా వారం పది రోజులకో ప్రాంతాన్ని ఎంచుకుని అక్కడి హోటళ్లు, సర్వీస్ అపార్టుమెంట్లలో సెంటర్లు నిర్వహిస్తున్నారు. స్పా ముసుగులో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై విశాఖ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. స్పా ముసుగులో ఢిల్లీ సహా నార్త్ ఇండియన్ యువతులతో వ్యభిచారం నిర్వహిస్తున్నట్టు వచ్చిన సమాచారంపై పోలీసులు దాడులకు ఉపక్రమించారు. సీఐ భాస్కరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ భరత్ తన సిబ్బందితో రామాటాకీస్ నుంచి కేర్ హాస్పిటల్ లడ్డు గోపాల్ సమీపంలో ఉన్న మినీ థాయ్ స్పా సెంటర్‌పై గురువారం రాత్రి ఆకస్మిక దాడులకు ఉపక్రమించారు. ముగ్గురు నార్త్ ఇండియన్స్ సహా విశాఖకు చెందిన మరో ఇద్దరు యువతుల్ని అదుపులోకి తీసుకుని రెస్క్యూ హోంకు తరలించారు. ఆర్గనైజర్ రాజేష్ సహా విటుడ్ని త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బెజవాడకు చెందిన ఈ స్పా సెంటర్ యజమానిపై కేసు నమోదు చేసినట్టు టాస్క్ ఫోర్స్ సీఐ భాస్కరరావు తెలిపారు.అలాగే శుక్రవారం మధ్యాహ్నం ద్వారక నగర్ మొదటి లైన్ లో ఉన్న స్పా సెంట్రల్ దాడులు చేశారు. విటుడు , వికెటీమ్ తో పాటు నిర్వాహకుల ను అదుపులోకి తీసుకున్నారు.

## అసాంఘిక కార్యకలాపాలు..

మారుతున్న కాలాన్ని బట్టి విలాసవంతమైన జీవితానికి శ్రీమంతులు, యువత అలవాటు పడ్డారు. ఆంధ్రప్రదేశ్ లో స్మార్ట్ సిటీ గా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో కూడా మసాజ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా వెలిసాయి. కొన్ని మసాజ్ సెంటర్లలో కస్టమర్లకు మసాజ్ మాత్రమే చేస్తున్నారు. కొన్ని మసాజ్ సెంటర్లలో అనైతిక కార్యకలాపాలు జరుగుతున్నాయని చాలా కాలంగా పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. అయితే ఇంతకాలం కొందరు పోలీసు అధికారులు చూసిచూడనట్లు వదిలేశారని, కొందరు పోలీసులు మసాజ్ సెంటర్ ల నిర్వహకుల దగ్గర మామూలు వసూలు చేసి వదిలేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొన్ని మసాజ్ సెంటర్లలో మాదకద్రవ్యాలు, అమ్మాయిల అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విశాఖలోని కొన్ని మసాజ్ సెంటర్లపై ఫిర్యాదులు ఎక్కువ అయ్యాయి.

## అనుమతి లేకుండా స్పా, మసాజ్ సెంటర్ల నిర్వహణ..

విశాఖ నగరంలో అనుమతి లేకుండా స్పా, మసాజ్ సెంటర్ల నిర్వహణ కొనసాగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలంలో అనేకసార్లు స్పా సెంటర్ల పై దాడులు చేసిన పరిస్థితి యథావిధిగా ఉందని చెబుతున్నారు. అయినా వారి తీరు మారడం లేదని పేర్కొంటున్నారు. ఆయా స్పా అలాగే మసాజ్ సెంటర్లలో గుట్టు చప్పుడుగా వ్యభిచారం అర్ధరాత్రి వరకు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మసాజ్ పేరుతో అసాంఘిక కార్యకలాపాలు మరింత ఎక్కువయ్యాయి. సీపీ ఉక్కుపాదంతో మొదలైన స్పా సెంటర్ల బాగోతాలు పై వెలుగులోకి తెస్తున్న షరా మామూలే మారిపోయాయి.

కొన్ని సెంటర్లు కు ముందస్తు గానే సమాచారం అందిస్తున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. లగ్జరీ గా తయారు చేసి చీకటి గదుల్లో చేస్తున్న పనులు ఎవరికి కనిపించడం లేదని అంటున్నారు. అనేక స్పా సెంటర్ల కు అనుమతి లేకుండా ఉన్నాయని,అలాగే భారీగా జీఎస్టీ ఎగవేత చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

## వాట్సాప్ కాల్ ద్వారా వల వేసి..

గతంలో తమ వద్దకు వచ్చిన విటుల నంబర్లను నిర్వాహకులు సేకరించారు. ఆ నంబర్లకు వాట్సాప్ కాల్ ద్వారా సంప్రదిస్తున్నారు. వారికి సంబంధిత హోటల్ లోకేషన్ వాట్సాప్లోనే పంపుతున్నారు. నగదు స్కానర్ ద్వారా స్వీకరిస్తున్నారు. హోటల్లో స్పా కోసం నాలుగు గదులు బుక్ చేస్తున్నారు. ఒక గదిలో యువతులు ఉంటున్నారు. విటులకు వేరే గది నెంబరు చెప్పి పంపుతున్నారు. అక్కడికి యువతి వెళ్లేలా ఏర్పాటు చేసుకున్నారు.

## సరైన చర్యలు తీసుకోవాలి..

చాలా వర్క్ స్పాముసుగులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కొందరు స్థానికులు పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక పోలీసులు పట్టించుకోలేదని చెబుతున్నారు. స్పా సెంటర్ ల వద్ద పోలీసులు పెద్ద ఎత్తున ముడుపులు తీసుకోవడం వల్ల వాటి జోలికి వెళ్లడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ కారణంగానే అక్కడ అసాంఘిక కార్యకలాపాలు మరింతగా పెరిగిపోయాయని అంటున్నారు. ఇతర రాష్ట్రాల యువతులతో పాటు విదేశీ యువతను కూడా ఇక్కడికి రప్పించి వారి చేత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సిపి స్పందించి వాటిపై నిఘా పెట్టి ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించే వాటిపై కేసులు నమోదు చేసి నిర్వాహకులను అరెస్టు చేయాలని కోరుతున్నారు.

# పాలిటెక్నికల్ విద్యార్థులకు శుభారంభముతో ఇండక్షన్ ప్రోగ్రామ్



**భీమునిపట్నం, జూలై 18, మేజర్‌న్యూస్:** తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కాలేజీ స్వయంప్రతిపత్తి మరియు నాక్ ‘ ఏం’ హోదాను కలిగినటువంటి సంస్థలో పాలిటెక్నికల్ ( డిప్లొమో) ప్రథమ సంవత్సరములో ప్రవేశము పొందిన విద్యార్థిని, విద్యార్థులకు శుభారంభముతో ఇండక్షన్ మీట్ కార్యక్రమములో ముఖ్యఅతిథిగా బీమవరపు కోటిరెడ్డి, హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అందుకోగలమని, అలాగే ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. సాంకేతికతను ఉపయోగించు కొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. తోటి విద్యార్థులుతో మంచి స్నేహబంధం ఏర్పాటు చేసుకొని ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు పై దృష్టి పెట్టాలిని హితువు పలికారు. అవంతి విద్యాసంస్థల చైర్మన్, మాజీ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సామాన్యుడు సైతం చదువు కోవాలని నా కోరిక, ప్రతి విద్యార్థి నైపుణ్యం మరియు ప్రాక్టికల్ నాలెడ్జ్ పై దృష్టి పెట్టాలని, చెడు వ్యసనాలకు దూరంగా, మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకొని ఎంతో మందికి ఆదర్శంగా ఉండాలని అలాగే కష్టపడేతత్వం ఉండాలని అభిప్రాయ పడ్డారు. డాక్టర్ అబ్దుల్ కలాం గారిని మీరు ఆదర్శం తీసుకొని మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని అలాగే మీకు ప్రస్తుత ప్రపంచములో సాంకేతికత ఎంతో అభివృద్ధి చెందుతుందని, సాంకేతికతకు అనుగుణంగా ఉద్యోగ అవకాశములు ఎక్కువుగా ఉన్నాయని వాటిని అంది పుచ్చుకోవాలని విధ్యార్దులకు ఉపదేశించారు. ఈ కార్యక్రమములో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ, డైరెక్టర్ డా. చంద్రశేఖర్, కోఆర్డినేటర్ గా పాలిటెక్నిక్ ( డిప్లొమా ) ఇంచార్జి ప్రిన్సిపాల్ బి. జగదీశ్వర రావు పర్యవేక్షణ వహించారు. వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# శాప్ ఛైర్మన్‌తో వీఎంఆర్డీఏ ఛైర్మన్ సమీక్ష



**విశాఖపట్నం జూలై 18, మేజర్ న్యూస్:** ఇటీవల వీఎంఆర్డీఏ అథారిటీ సమావేశంలో తీసుకున్న రెండు కీలకమైన నిర్ణయాలు వీఎంఆర్డీఏ పార్క్ నందు నిర్మించతలపెట్టిన స్కేట్ బోర్డ్ పార్క్ నిర్మాణం అదేవిధంగా రుషికొండ వద్ద ప్రతిపాదిత వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి తీసుకొన్న నిర్ణయాలకు అనుగుణంగా చేపట్టవలసిన చర్యలపై శుక్రవారం శాప్ ఛైర్మన్ రవినాయుడుతో కలిసి వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ తన ఛాంబర్లో అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పై రెండు పనులకు అతి త్వరలోనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తి చేస్తామని ఇరువురు సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. విశాఖపట్నాన్ని క్రీడా రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలమేరకు కృషీ చేస్తామని ఇరువురు తెలిపారు. ఈ సమావేశంలో శాప్ డైరెక్టర్లు డైరెక్టర్లు పి బి వి ఎస్ ఎన్ బుచ్చిరాజు, ఎండి రమేష్ కుమార్ , వీఎంఆర్డీఏ ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, బలరామరాజు , కార్యనిర్వహక ఇంజినీర్లు మధుసూదన్ రావు, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ఆరిలోవ, జులై 18, మేజర్‌న్యూస్:** తూర్పు నియోజకవర్గం పరిధిలోగల స్థానిక 12వ వార్డు కనకదుర్గ నగర్ , న్యూ అంబేద్కర్ నగర్ లో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరయ్యారు. సుమారు 30 లక్షల జీవీఎంసీ నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా పూజా కార్యక్రమాలతో శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి వార్డులో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయని, కొండవాలు ప్రాంతంలో సుమారు 30 కోట్ల వ్యయంతో రిటైనింగ్ వాల్స్, రోడ్లు, మంచినీటి పైలెట్ ప్రాజెక్టులు తదితర పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఏడువాక సన్యాసిరావు, ఒమ్మి సన్యాసిరావు, ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 16 వినతులు



**విశాఖపట్నం జూలై 18, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కి సంబంధించి 16 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీలుతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చీఫ్ సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 16 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 03, 3వ జోన్ కు 05, 5వ జోన్ కు 02, 8వ జోన్ కు 06 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదుచేసుకోవచ్చునన్నారు. వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

## గీతం ఫార్మసీ కళాశాలలో నైపుణ్య దినోత్సవం



**విశాఖపట్నం జూలై 18, మేజర్ న్యూస్:** ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవంను పురస్కరించుకుని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ఆధ్వర్యంలో "ఫార్మాలో క్వాలిటి డిజైన్ :బహుళ విభాగాల పరిశోధన మరియు అభివృద్ధికి ఒక వ్యవస్థాత్మక రూపకల్పన" అనే శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం తేది: 18-07-2025న ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఔషధ రంగంలో ఫార్మాస్యూటికల్ విశ్లేషన మరియు క్వాలిటి అస్సూరెన్స్ విభాగం పరిశోధకుడు డాక్టర్ సాగర్ సుమన్ పాండా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యువతకు ఫార్మశీ రంగంలో నాణ్యత, ప్రమాణాలు, ఫార్మాలేషన్, అనలిటికల్ పద్దతుల అభివృద్ధి మరియు క్లీనికల్ ట్రయిల్ క్వాలిటి సిస్టమ్స్ పై లోతైన అవగాహనను అందించారు. క్వాలిటి బై డిజైన్ యెక్క మౌలికాంశాలు, డిజైన్ ఆఫ్ ఎక్స్‌పీరిమెంట్స్ మరియు అనువర్తనాలు ఫార్ములేషన్, అనలిటిక్స్ మరియు రెగ్యులేటరీ క్వాలిటి అస్సూరెన్స్ లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డేటా ఆధారిత ఫార్మాస్యూటికల్ పరిశోధనపై ఆసక్తిని ప్రేరేపించడంతో పాటు ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చెందే లక్ష్యాలపై యువతకు దిశా నిర్ధేశం చేశారు. ఫార్మశీ విద్యార్థులు నిరంతరం అభ్యసకులుగా కొత్త విషయాలను నేర్చుకుంటూ ఎదగాలన్నారు. భావప్రకటన సామర్థ్యం, పరిశోధనల పట్ల ఆసక్తి, ఎంపిక చేసుకున్న అంశాలపై లోతైన అవగాహన ద్వారా అంచెలంచెలుగా ఎదగాలన్నారు. కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్ అధ్యక్షత వహించగా డాక్టర్ జి.సౌజన్య కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రొఫెసర్లు, పరిశోధన స్కాలర్లతో పాటు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొన్నారు.

### మేయర్‌కు ఘన స్వాగతం పలికిన

## జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు



**విశాఖపట్నం జూలై 18, మేజర్ న్యూస్:** స్వచ్ఛ సర్వేక్షన్ 2024 కు గానూ మహా విశాఖపట్నం నగర పాలక సంస్థకు సఫాయిమిత్ర సురక్షిత్ షహర్ ప్రత్యేక కేటగిరీలో ప్రథమ స్థానం పురస్కారాన్ని ఢిల్లీలో స్వీకరించి నేడు జీవీఎంసీ కి విచ్చేసిన నగర మేయర్ పీలా శ్రీనివాసరావుకు జీవీఎంసీ ఉన్నతాధికారులు, అధికారులు, ఉద్యోగులు జివిఎంసి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ 2024 కు సంబంధించి సఫాయిమిత్ర సురక్షిత్ షహర్ ప్రత్యేక కేటగిరీలో జీవీఎంసీ ప్రథమ స్థానం అవార్డును పొందిందని, విశాఖ నగరానికి ఒక మంచి గౌరవం అని,అందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ హరేంద్రప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జీవీఎంసీ ఉన్నతాధికారులు, ప్రజా ఆరోగ్య అధికారులు ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులు, మరీ ముఖ్యంగా ప్రజల సహకార సమిష్టి కృషితోనే ఈ అవార్డు జీవీఎంసీకి దక్కిందని తెలిపారు. ఇదే కృషితో 2025 స్వచ్ఛ సర్వేక్షన్ లో దేశంలోనే ప్రథమ స్థానం సాధనకు మరింత కృషి చేయాలని అధికారులకు ,ఉద్యోగులకు నగర మేయర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ ఘన స్వాగత కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, ప్రధాన ఇంజనీరు పల్లంరాజు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ. ప్రభాకర్ రావు, ప్రధాన వైద్యాధికారి ఈ ఎన్ వి సురేష్ కుమార్, డి సి ఆర్ ఎస్ శ్రీనివాస్,. ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, కార్యదర్శి బి.వి.రమణ, ఇతర జీవీఎంసీ అధికారులు, ఇంజనీర్లు ,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ ప్రమాణాలతో

## స్కేటింగ్ రింక్ నిర్మాణం



**విశాఖపట్నం జూలై 18, మేజర్ న్యూస్:** విశాఖ వీఎంఆర్డీఏ పార్క్ లో వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో శాప్ సహకారంతో అంతర్జాతీయ ప్రమాణాలతో స్కేటింగ్ రింక్ నిర్మాణం చేపడుతున్నామని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ , శాప్ చైర్మన్ రవి నాయుడు అన్నారు. శుక్రవారం సాయంత్రం వీఎంఆర్డీఏ పార్క్ ఆవరణలో స్కేటింగ్ రింక్ నిర్మాణ ప్రాంతాన్ని అధికారులతో కలిసి వీరిద్దరూ పరిశీలించారు. ఈ సందర్భంగా వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ , శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ దేశంలోనే మరెక్కడా లేని విధంగా ఇక్కడ వీఎంఆర్డీఏ నిధులతో రింక్ ను నిర్మించటం జరుగుతోందని, 2027లో జరగనున్న ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకి విశాఖ వేదిక కానుందని పేర్కొన్నారు. విశాఖ ను క్రీడా విభాగంలో అభివృద్ధి కోసం వీఎంఆర్డీఏ , శాప్ ద్వారా పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా స్కేటింగ్ రింక్ నిర్మాణానికి పలు సూచనలు చేశారు. అనంతరం స్కేటింగ్ అసోసియేషన్ ప్రతినిధులు వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, శాప్ చైర్మన్ రవి నాయుడులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శాప్ డైరెక్టర్లు పి బి వి ఎస్ ఎన్ బుచ్చిరాజు , ఎం డి రమేష్ కుమార్, జగదీశ్వరీ , వీఎంఆర్డీఏ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేకి తగులుతున్న

# అక్రమ నిర్మాణాల సెగ



- **జోన్-8లో అక్రమ నిర్మాణాలకు కారకులెవరు?**
- **ప్లానింగ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న అధికారులు**

**గోపాలపట్నం, జులై 18, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ,జోన్8,92వార్డు, నరసింహనగర్ సచివాలయం సంఖ్య 477,లో బి ఎ నెంబర్1086/1730/బి/జెడ్8/జి. ఒ.ఎన్/2024తో 3,500 ఫీజుతో స్టిల్ట్, జి ప్లస్ త్రీ నిర్మాణాన్ని కొనసాగించారు వాస్తవానికి ఎల్టిపి మురళీకృష్ణ అప్లోడ్ చేసిన ప్లాన్ లో 167.08 స్క్వేర్ మీటర్స్ మొత్తం సైట్ ఏరియా లో 96. 25 స్క్వేర్ మీటర్స్ నిర్మాణం స్టిల్ట్ జి ప్లస్ టు అని మాత్రమే అప్లోడ్ చేసి ఉన్నారు, మొత్తం సైట్ ఏరియాలో నిర్మాణం చేసి ఉండగా నిర్మాణానికి 3500 రుసుము మాత్రమే చెల్లించి స్టిల్ట్ జి ప్లస్ త్రీ భారీ ఎత్తున అక్రమ నిర్మాణాన్ని కొనసాగించారు. జరిగిన తీరును చూసి స్థానిక ప్రజల ముక్కున వేలువేసుకుంటున్నారు, ప్లానింగ్ అధికారులు సదరు యజమానికి నోటీసులు ఇచ్చినప్పటికీ దానికి ఎటువంటి సమాధానం ఇవ్వకపోగా పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అనుచరులుమంటూ ఎమ్మెల్యే సిఫార్సులు మాకు ఉన్నాయి అంటూ నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ నిర్మాణం జోలికి వెళ్లకుండా నిర్మాణం జరిగేందుకు సహకరిస్తున్నారని స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు ప్రణాళిక విభాగం పేరు ప్రతిష్టలను నాశనం చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు ఇంత బరితెగింపుగా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే సంబంధిత శాఖా పరమైన అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు ఎమ్మెల్యే నివాసానికి కూత వేటు దూరంలో అక్రమ నిర్మాణం జరుగుతుంది పైపెచ్చు ఎమ్మెల్యే అనుచరులమంటూసిఫార్సులు ఉన్నాయి అంటూ బరితెగించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు దీనిపై స్థానిక ఎమ్మెల్యే ఇంతవరకు ఎటువంటి సమాధానం ఇవ్వలేకపోయారు బెషరతుగా ఎమ్మెల్యే పేరును ఉపయోగించుకుంటూ అనేకమైన అక్రమ నిర్మాణాలు జోన్8లో జరుగుతున్నాయి దీనిపై స్థానిక ఎమ్మెల్యే ఇంతవరకు ఎటువంటి వివరణ ఇవ్వలేదు. ఒక నిర్మాణానికి కార్పొరేటర్, ఎమ్మెల్యే స్థాయి వరకు జిఎంసి క్రింది స్థాయి అధికారులు నుండి పై స్థాయి అధికారుల వరకు భారీగా ప్యాకేజీలు అందుతున్నాయి అన్న అభియోగాలు ఉన్నాయి అక్రమ నిర్మాణాలపై అధికారులు చూపిస్తున్న ప్రేమను చూసి ఇటువంటి అభియోగాలు వాస్తవమని అనిపిస్తుందని స్థానికులు అంటున్నారు ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ జోన్8 నరసింహనగర్లో జరుగుతున్న అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని 3500 రుసుము మాత్రమే చెల్లించి జరుగుతున్న ఈ నిర్మాణం పై కమిషనర్ దర్యాప్తు జరిపించి సహకరించిన అధికారులపై అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కమిషనర్ డిమాండ్ చేస్తున్నారు.

## రావుపల్లిలో గ్రామ సింహాలు స్వైరవిహారం



- పిచ్చికుక్క దాడిలో పలువురికి గాయాలు
- భయాందోళనకు గురవుతున్న గ్రామస్తులు

**గరుగుబిల్లి, జూలై 18, మేజర్ న్యూస్:**మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలో గడిచిన మూడు రోజుల నుంచి కుక్కలు స్వైర విహారం చేస్తుండడంతో ప్రజలు భయాందో ళనలు వ్యక్తం చేస్తున్నారు.గ్రామం లోని ఆయా వీధుల్లో పిచ్చికుక్క స్వైర విహారం చేసి దాడి చేసిన సంఘటనలో పలువురికి గాయాల య్యాయి.గ్రామానికి చెందిన గుల్ల సుహాంత్, కుమ్మరి సూరమ్మ, తదితరులకు పిచ్చికుక్క దాడిలో గాయాలకు గురయ్యారు.కుక్కలు బెడద కారణంగా సాయంకాలం గ్రామంలో తిరిగేందుకు ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు బోను సత్యనారాయణనాయుడు మాస్టా రు శుక్రవారం విలేకరులకు తెలిపా రు.గ్రామంలో కుక్కల బెడద ఎక్కు వగా ఉండటంతో ప్రజలు బయటకు వెళ్లేందుకు భయాందోళనలు గురవు తున్నారని తెలిపారు.ఈవిషయ మును సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని గ్రామంలో కుక్కల బెడదను నివారించేందుకు తగు చర్యలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ నాయకులు సత్యనారాయణ నాయుడు కోరారు.

## పెదభోగిల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు'



**సీతానగరం, జూలై 18, మేజర్ న్యూస్:** . పార్వతీపురం నియోజవర్గం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆదేశాల మేరకు పెదభోగిల గ్రామంలో టిడిపి పార్టీ నాయకులు బుడితి శ్రీధర్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం అనే కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో సంక్షేమ పథకాల అమలు తీరుపై, ప్రజల యొక్క సంతృప్తి స్థాయిని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి యొక్క సమస్యలు తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం పనితీరుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ఇప్పటికే అమలు చేసిన పథకాలు ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహణ



**గుమ్మలక్ష్మీపురం, జూలై 18, మేజర్ న్యూస్:** వనవాసి కళ్యాణాశ్రమం ఆధ్వర్యంలో శుక్రవారం గుమ్మలక్ష్మీపురం మండలం, కొండవాడ, లుంబేసు గ్రామాలలో ఉచిత మెగా వైద్య శిబిరాలను నిర్వహించారు. కొండవాడ గ్రామములో 63 మంది పేషెంట్స్ మరియు లుంబేసులో 79 మంది రోగులకు వైద్య సేవలను అందించారు. ఈ రెండు గ్రామాలలో మొత్తం 142 మంది గిరిజన రోగులకు ఏపీ స్టేట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించారు. ఆంధ్ర వనవాసి కళ్యాణ్ ఆశ్రమ్ వారు వ్యాధి నిర్ధారణ చేసి మందులను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమములో వనవాసి కల్యాణశ్రమ వైద్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరాలను ఈనెల మాత్రమే కాదని, ఇకనుంచి ప్రతి నెల 18 వ తారీకున ఈ రెండు గ్రామాలలో వుంటాయని, సాధారణ వ్యాధులకు ఇక్కడే వైద్యసేవలు అందిస్తామని, పెద్ద పెద్ద వ్యాధులకు విశాఖపట్నం తీసుకెళ్లి ఉచితంగా వైద్యం చేయిస్తామని చెప్పారు. అలాగే వనవాసి కళ్యాణ్ ఆశ్రమ్ గత 75 సంవత్సారాములుగా గిరిజన క్షేత్రములో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వనవాసి కళ్యాణ్ ఆశ్రమం మన్యం జిల్లా అధ్యక్షులు తోయక నాగభూషణరావు మాస్టారు పాల్గొన్నారు.




## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 18, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండలం, ఎల్విన్ పేట గ్రామంలో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ముందుగా టీడీపీ నాయకులు, గ్రామస్తులు పూలమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైసిపి ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే చేశామని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నామన్నారు. పింఛన్ రూ. 1000 పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు పడితే చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛను రూ.4000 వేలకు పెంచారనీ, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చామన్నారు. మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నామని,ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ కూడా అందజేస్తాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కద్రక కళావతి, ట్రైకర్ బోర్డు డైరెక్టర్ పువ్వల లావణ్య, కూటమి నాయకులు పాడి సుదర్శన్ రావు, పోలూరు శ్రీనివాసరావు, దామోదర్ రావు, లక్ష్మణరావు, వెంపటాపు భారతి, నిమ్మక సింహాచలం, దివాకర్, దొరబాబు, చిన్నా, బాల, నాగమణి, కృష్ణ పండా, వెంకట్రావు, దాసు, కొండలరావు, జానకి, రామరావు, సీబేశ్వరరావు, సుందర్ రావు, బలరాం, చిట్టిబాబు, రాజు, మురళి, శరత్, రాజు, రామకృష్ణ, బుజ్జేశ్వరరావు, ప్రసాదరావు, భాస్కర్ రావు, అప్పలస్వామి, కోటి, శరత్ కుమార్, అనీష్, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పరిశుభ్రతతో రోగాలకు దూరం: డాక్టర్ జగన్మోహన్



**కొమరాడ, జూలై 18, మేజర్ న్యూస్:** జ్వరాలకు ప్రధాన కారణమైన దోమలు వ్యాప్తిని నియంత్రించడంలో డ్రైడే కీలమైనదని జిల్లా ఎన్సీడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. విక్రంపురంలో ఫ్రైడే-డ్రైడే జరుగుచున్న తీరును శుక్రవారం గ్రామ వీదుల్లో సందర్శిస్తూ ఇంటి పరిసరాల్లో పరిశీలించారు.చిన్న చిన్న నీటి నిల్వలు ఎక్కడైనా ఉన్నాయా అని గమనించి గుర్తించిన వాటిని పారబోయించారు. ఇళ్లలో వాడుక నీరు పరిశీలించి త్వరగా వినియోగించి ఎప్పటికపుడు ఖాళీ చేసి ఆరవేయాలన్నారు. ఫ్రిజ్ వెనకాల ట్రే లను పరిశీలించి నీటిని తొలగించే ప్రక్రియ చేపట్టారు.అందరూ తప్పనిసరిగా వారికి ఒకసారైనా డ్రైడే పాటించాలని తద్వారా వ్యాధుల ప్రభావాన్ని చాలా వరకు తగ్గించవచ్చని తెలిపారు.జ్వర లక్షణాలతో ఉన్న చిన్నారి గృహ సందర్శన చేసి ఆరోగ్య పరిశీలన చేశారు.అనంతరం అక్కడ గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో రికార్డులు తనిఖీ చేసి మందులు,వైద్య పరీక్షల లభ్యతపై పరిశీలించారు. ఎన్సీడి సర్వే పై ఆరా తీసి దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యాన్ని పర్యవేక్షణ చేయాలన్నారు.గ్రామంలో ప్రతీ వారం త్రాగునీటి నాణ్యతా పరీక్షలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ కౌశిక్, వైద్య సిబ్బంది అనూష, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలి



**గరుగుబిల్లి, జూలై 18, మేజర్ న్యూస్:** పారిశుధ్య పక్షోత్సవాలలో భాగంగా గ్రామపంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమమును పక్కాగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి ఓ ప్రభాకరరావు అన్నారు. మండల పరిధిలోని కొంకడి వరం గ్రామ పంచాయతీలో పారిశుధ్య పక్షోత్సవాల సందర్భంగా నిర్వహి స్తున్న పారిశుధ్యం పనులను శుక్ర వారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితలతో కలిసి పరిశీలించారు.గ్రామ పంచాయతీ లోని ఆయా వీధులలోని పక్కా కాలువల్లో పూర్తి స్థాయిలో పూడికలు తొలగించాల్సి ఉందన్నారు.అదే విధంగా మంచినీటి బోరు బావులు తోపాటు పలుచోట్ల మురుగునీరు విలువ ఉండకుండా ఉండేలా అవస రమైన చర్యలు చేపట్టాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి బొంతల వైకుంఠరావుకు సూచించారు.దోమ ల నివారణలో భాగంగా కాలువల్లో దోమల నివారణ మందును పిచికారి చేయించాలన్నారు.ఈకార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, గ్రామ పంచాయతీ కార్యదర్శి బొంతల వైకుంఠరావు, వైద్య సిబ్బంది రుత్తల విజయ పాల్గొన్నారు.

## మలేరియా, సికిల్ సెల్ ఎనీమియా టెస్టులు చేపట్టాలి

**పాచిపెంట, జులై 18, మేజర్ న్యూస్:** మలేరియా టెస్టులు మరియు సికిల్ సెల్ ఎనీమియా టెస్టులు పిల్లలందరికీ టెస్టులు చేపట్టాలని పార్వతిపురం మన్యం జిల్లా ఉప వైద్యాధికారి కె వి ఎస్ పద్మావతి వైద్య సిబ్బందికి సూచించారు. మండలంలో సరాయి వలస గ్రామంలో ఏకలవ్య మోడల్ స్కూల్ ను ఆమె అకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకలవ్య మోడల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులతో మమేకమై వారి యొక్క ఆరోగ్య పరిస్థితులను మరియు ఆహారం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. అలాగే సిక్కు రూము రిజిస్టర్లను తనిఖీ చేశారు. అలాగే రక్తం తక్కువగా ఉన్న పిల్లలకు ప్రతినెల టెస్టులు చేయాలని తెలిపారు. ఇంటి నుంచి వచ్చిన ప్రతి పిల్లవాడికి స్క్రీనింగ్ తో పాటు హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి రక్తం తక్కువగా ఉన్న పిల్లలకు ప్రతిరోజు ఐరన్ పోలింగ్ టాబ్లెట్లు ఇవ్వాలని వైద్య సిబ్బందిని సూచించారు. అనంతరం



సాలూరు సాలూరు పట్టణంలో ఉన్న వై టి సి ప్రెగ్నెంట్ ఉమెన్ హాస్టల్ ను సందర్శించారు. గర్భిణీలతో మాట్లాడి వారి యొక్క ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్నారు. ఆహారం ఎలా ఉందని అడిగారు .రికార్డులను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు . ఈ కార్యక్రమంలో గురువు నాయుడుపేట వైద్య అధికారి డాక్టర్ సురేష్ కుమార్ దేవ్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## తెలుగు సాహిత్య సృజన వైపు విద్యార్థులు ఆసక్తి చూపించాలి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 18, మేజర్ న్యూస్:** తెలుగు సాహిత్య సృజన వైపు విద్యార్థులు ఆసక్తి చూపించాలని ప్రముఖ కవి గంటేడ గౌరునాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ అధ్యక్షులు డి. రామయ్య అధ్యక్షతలో 'కథా రచన అవగాహనా కార్యశాల' ఏర్పాటు చేసిన కార్యక్రమం లో గంటేడ గౌరు నాయుడు మరియు ప్రముఖ కథ రచయిత మల్లిపురం జగదీష్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గంటే గౌరు నాయుడు మాట్లాడుతూ... కథ ఎలా రాయాలో విద్యార్థులకు వివరించారు. సామాజిక స్పృహ కలిగి చూసిన సంఘటనకు వాస్తవిక రూపం కల్పించి చక్కటి వాక్య నిర్మాణముతో పాఠకున్ని ఆలోచింప గలిగేటట్లు చదించగలిగేటట్లు చేయడమే రచయిత ముఖ్యోద్దేశం కావాలని అన్నారు. కథ రచనలో తమ అనుభూతులను విద్యార్థులతో పంచుకున్నారు.అలాగే అనేక కథలను వివరిస్తూ కథ శిల్పాన్ని విద్యార్థులకు వివరించారు. గంటేడ రాసిన చక్కని పాటలను జగదీశ్ మరియు కార్యక్రమం లో పాల్గొన్న రిటైడ్ హెచ్ ఎం గుడ్ల హరిప్రసాద్ రాగ యుక్తముగా మధురముగా ఆలపించారు. ప్రిన్సిపాల్ డా. టి. శ్రీవరం చైతన్యం కలిగి కథ రచన వైపు మళ్ళాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఐ క్యు ఏ సి కో. ఆర్డినేటర్ కల్పన, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోళ్లకు ఘనస్వాగతం



**లక్కవరపుకోట, జూలై 18, మేజర్ న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం నెరవేంచిన టిడిపి పార్టీ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కి ప్రజలు ఘన స్వాగతం పలికారు గంగుపూడి దాసులపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించగా అక్కడి ప్రజలు నాయకులు ఎమ్మెల్యే వాహనానికి ఎదురెల్లి స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి అవ్వతాతలను ఆప్యాయంగా పలకరించి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన మంచిని ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రం అందజేశారు అలాగే ప్రజల నుంచి వచ్చే వినతులు సూచనలు సలహాలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో గంగుబూడి గ్రామానికి తారు రోడ్డు వేస్తానని ప్రజలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలు అఖండ మెజారిటీతో గెలిపించాలి అని విజ్ఞప్తి చేశారు సూపర్ 6 హామీలన్నీ సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అమలు చేసి తీరుతుంది అన్నారు చదువుకునే పిల్లలందరికీ తల్లికి వందనం ఇచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దాసుళ్ళు పాలెం లో సర్వేపల్లి రాదా కృష్ణ విద్యా కిట్లు అందజేశారు గ్రామంలో మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల తో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాలన పట్ల, ఎమ్మెల్యే పనితీరు పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు... పెన్షన్లు సమయానికి ఇస్తున్నారని, తల్లికి వందనం ఎంతమంది ఉంటే అంత మందికి ఇచ్చారని .తల్లి దండ్రులు ఎమ్మెల్యే వద్ద సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, మాజీ జెడ్పీటిసి కరెడ్ల ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు, యూనిట్ ఇంఛార్జ్ గండి శ్రీరామూర్తి, మాజీ ఎంపిటిసి కర్రీ ఈశ్వరరావు,సర్పంచ్ భూపాల్ నాయుడు మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## భద్రగిరి పశు వైద్యశాలను ప్రారంభోత్సవం చేసిన జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 18, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండలం, భద్రగిరిలో ఆర్ ఐ డి ఎఫ్ నాబార్డ్ నిధులతో 26.50 లక్షలు అంచనా విలువతో నూతనంగా నిర్మించిన పశు వైద్య శాలను శుక్రవారం ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. పశువుల ఆరోగ్య సంరక్షణ కొరకు ఈ పశుసంవర్ధక కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని, పాడి రైతులు ఈ కేంద్రం యొక్క సేవలను సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. పశు వైద్యాధికారులు నిత్యం అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్. మన్మథరావు, కురుపాం ఏడి సిహెచ్.దినాకుమార్, పశువైద్యాధికారి పి. లక్ష్మణరావు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి వీరేష్ చంద్ర దేవ్, ఏఎంసి చైర్ పర్సన్ కళావతి, ట్రైకర్ బోర్డు డైరెక్టర్ లావణ్య, మండల కన్వీనర్ ఏ.నరేష్, నాయకులు పాడి సుధా, భారతమ్మ, తాసిల్దార్ ఎన్. శేఖరం, ఎంపీడీవో త్రివిక్రమరావు, పారా సిబ్బంది, ఏ హెచ్ ఏ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చినగుడబలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం




**గరుగుబిల్లి, జూలై 18, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా చినగుడబ గ్రామంలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి భాస్కరరావు ఆధ్వ ర్యంలో సచివాలయ మరియు వైద్య సిబ్బంది ఆయా వీధుల్లో పర్యటించారు.ఈసందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ ముడిల దుర్గాప్రసాద్ ,గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కరరావు మాట్లా డుతూ ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలో పారి శుధ్యం పనులు చేపట్టడంతో పాటు ఆయా వీధుల్లోని పక్కా కాలువల్లో పూడికలు తొలగించిన అనంతరం దోమల నివారణ మందును పిచికారి చేయించడంతో పాటు బ్లీచింగ్ వేయించడం జరుగుతోందని తెలిపారు.పక్కా కాలువల్లో పూడికలు, తొలగింపు పనులతో పాటు గ్రామ పంచాయతీ శివార్లలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం జరు గుతుందని పేర్కొన్నారు.ఈకార్య క్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైసీపీ విస్తృతస్థాయి సమావేశం: చిట్టిరాజు



**సీతానగరం, జూలై 18, మేజర్ న్యూస్:** సీతానగరం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమా వేశం శనివారం సాయంత్రం నాలుగు గంటలకు మండల హెడ్ క్వార్టర్స్ లో ఆంధ్ర బ్యాంక్ మేడపై ఉన్న కళ్యాణమండపంలో నిర్వహించడం జరుగుతుందని వైకాపా మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు తెలిపారు . ఈ మేరకు ఆయన శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆధ్వర్యంలో జరుగుతుందని పేర్కొన్నారు.ఈ విస్తృతస్థాయి సమావేశంకు ముఖ్య అతిథిలు గా ఉమ్మడి జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శీను. పార్వతీపురం మన్యం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు తో పాటు ముఖ్య నాయకులు హాజరుకానున్నారని వెల్లడించారు. ఈమేరకు మండలానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ,కార్యకర్తలు, హాజరు కావాలని కోరారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్





**బొబ్బిలి, జూలై 18: మేజర్ న్యూస్:** గంజాయి రహిత సమాజాన్ని ఏర్పాటు చేసేందుకు యువత ముందుకు రావాలని విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టీ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బొబ్బిలి టిబిఆర్ ఫంక్షన్ హాల్ లో విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వారి ఆదేశాలపై బొబ్బిలి పోలీసు విభాగం వారు ఆధ్వర్యంలో గంజాయి, మాధక ద్రవ్యాల వలన కలుగు చెడు ప్రభావాలు గురించి, వాటి నష్టాలు గురించి ప్రజలకు, యువతకు తెలియ చేయుటకు 'సంకల్పం' అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన), విశిష్ట అతిథిగా సినీ నటుడు సుమన్ పాల్గొన్నారు. అనంతరం విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టీ మాట్లాడుతూ గత ,2021-22 ఏడాది లో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని 11 మండలాల్లో సుమారు 7వేల 521 ఎకరాల్లో గంజాయి సాగు ఉండేదని తెలిపారు. అనంతరం గత ఏడాది లో 93.5 ఎకరాల్లో మాత్రమే గంజాయి సాగు ఉండగా నేడు పూర్తిగా గంజాయి సాగు నిర్వీర్యం చేయడం జరిగిందని తెలిపారు. గిరిజన గ్రామంలో డ్రోన్ లు ద్వారా ఎప్పటికప్పుడు గంజాయి సాగు దృష్టి పెట్టడం జరుగుతుంది అని అన్నారు.అలాగే సుమారు 43 వేల కేజీల గంజాయిని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. రెండు వేల మంది పై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.గిరిజన గ్రామంలో గంజాయి సాగు కు బదులుగా 11 వేల ఎకరాల లో ప్రత్యామ్నాయ పంటలపై గిరిజన రైతులకు పోలీసు అధికారులు ద్వారా అవగాహన కలిగించేందుకు కృషి చేసామని తెలిపారు. మన రాష్ట్రంలో గంజాయి సాగు లేక పోయినప్పటికీ ఒరిస్సా రాష్ట్రం నుంచి గంజాయి వివిధ మార్గాల ద్వారా రవాణా అవుతుందని చెప్పారు. దీనిపై 29 చెక్ పోస్టు లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అలాగే సి సి కెమెరా లు, మరో 300 డైనమిక్ సి సి కెమెరా లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గంజాయి అమ్మినా, రవాణా, సేవించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.గంజాయి తో పట్టుబడిన వారి నుంచి 11 కోట్లు ఆస్తులు జప్తు చేయడం జరిగిందని తెలిపారు. బొబ్బిలి నియోజకవర్గంలో గంజాయి ని అరికట్టేందుకు పోలీసులు చేస్తున్న కృషిని అభినందిస్తున్నానని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. సంకల్పం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియోజకవర్గం పరిధిలో గంజాయి విషయం లో ఎవరైనా పట్టుబడి తే పోలీసులు గట్టి గా చర్యలు తీసుకోవాలని, నేను ఎవరికీ రికమండేషన్ చెయ్యను అని అన్నాను. అలాగే సంకల్ప పెట్టెలను పోలీసులకు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు మొట్టమొదటి గా జన్మనిచ్చిన తల్లి తండ్రులు, చదువు చెప్పిన గురువు లను గౌరవవించాలని సినీ నటుడు సుమన్ తెలిపారు. బొబ్బిలి లో ఏర్పాటు చేసిన సంకల్ప కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ నిమిషానికి ఏమి జరుగునో ఎవరికి తెలియదు అని చెప్పారు. ఇందుకు నిదర్శనం ఇటీవల అహ్మదాబాద్ లో జరిగిన ఫ్లైట్ కూలిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సంఘటన లో మెడికల్ విద్యార్థులు చనిపోయిన విషయం తెలిసిందే. అలాగే తాను 800 సినిమాలో హీరో గా నటించడం జరిగింది. విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. మీ తల్లి తండ్రులు మీ భవిష్యత్తు గురించి ఎంతో ఆలోచిస్తున్నారని గుర్తు చేశారు. వీటిపై పోలీసులు చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయం అన్నారు. గంజాయి, మత్తు పదార్థాలతో ఎవరైనా పట్టుబడి తే,20 ఏళ్ళు జైలు శిక్ష పడుతుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.ఈ మేరకు బొబ్బిలి లో నిర్వహించిన సంకల్ప కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాలు ఎవరైనా అమ్మినా, సేవించి నా, రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. జిల్లాలో ఇప్పటి వరకు డ్రగ్స్ అమ్మిన వారి నుంచి 5 కోట్లు ఆస్తులు జప్తు చేయడం జరిగిందని తెలిపారు. డ్రగ్స్ కు దూరంగా విద్యార్థులు, యువత ఉండాలని ఎస్పీ వకుల్ జిందాల్ హితవు పలికారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి డిఎస్పీ భావ్యా రెడ్డి,సిఐ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ముందు గా ఎమ్మెల్యే బేబినాయన, సినీ నటుడు సుమన్, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, బొబ్బిలి డిఎస్పీ భావ్యా రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పద్మాలయ అకాడమీ పిల్లల చేత గణపతి ప్రార్థన తో పాటు నృత్య ప్రదర్శన నిర్వహించారు.ఉ సంకల్ప కార్యక్రమంలో రాజా కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**నెల్లిమర్ల, జూలై 18, మేజర్ న్యూస్:** రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డిఎంఅండ్ హెచ్ ఓ ఎస్ జీవన రాణి కోరారు. కొండవెలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆమె ల్యాబ్ ని తనిఖీ చేసి టెస్టులు సంఖ్య పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా క్షయ రోగులకు ఫుడ్ బాస్కెట్ ని అందజేశారు. మందులు జాగ్రత్తగా వాడాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు శిరీష, సీసీ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## పూసపాటిరేగ ఏఎంసీ చైర్ పర్సన్‌గా గాయిత్రి



**నెల్లిమర్ల, జూలై 18, మేజర్ న్యూస్:** పూసపాటిరేగ ఎఎంసి చైర్ పర్సన్ గా దన్నానపేటకు చెందిన టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు సతీమణి గేదెల గాయిత్రి నీయమితులయ్యారు. ఈ మేరకు టిడిపి అధిష్టానం పూసపాటిరేగ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా గేదెల గాయిత్రిని నియమిస్తూ గురువారం రాత్రి ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు గాయిత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎఎంసి చైర్ పర్సన్ మాట్లాడుతూ రైతుల పండించిన ఉత్పత్తులకు తగిన మద్దతు ధర లభించే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పారు. మార్కెట్ లో బినామీ వ్యాపారుల మోసపూరిత చర్యలను నివారిస్తానన్నారు. రైతుల సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు.

## ఏఎంసి చైర్మన్‌గా రామారావు



**చీపురుపల్లి జూలై 18, మేజర్ న్యూస్:** చీపురుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా రేగాన రామారావును తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియమించింది. గరివిడి మండలం అప్పనవలస గ్రామానికి చెందిన రేగాన రామారావు తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేయడం వలన పార్టీ అధిష్టానం తగిన గుర్తింపునిస్తూ ప్రాధాన్యత కల్పించిందని రామారావు వర్గీయులు ఈ సందర్భంగా పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేకించి స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల ఆశీస్సులతో, స్థానిక కూటమి నాయకుల అభిమానంతో రిజర్వేషన్ కేటగిరీలో చైర్మన్ పదవిని కేటాయించడం హర్షణీమంటూ నియమితులైన రామారావు అన్నారు. నియామకం ఖరారు అయిన సందర్భంగా శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పెద్దలను రామారావు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళల భద్రతకు శక్తి వారియర్స్



**నెల్లిమర్ల, జూలై 18, మేజర్ న్యూస్:** సురక్షితమైన వాతావరణం కల్పించడానికి శక్తి వారియర్స్ టీమ్స్ దోహదపడతాయని ఎస్ఐ బి గణేష్ చెప్పారు. నెల్లిమర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కొక్క తరగదికి శక్తి వారియర్ టీమ్ ను ఏర్పాటు చేసి కళాశాల స్థాయిలో కోర్ కమిటీని ఏర్పాటు చేశారు. శక్తి వారియర్స్, టీమ్ లీటర్ల పాత్ర, బాధ్యతలు ఎస్ఐ వివరించారు. మహిళల భద్రతపై ఈ టీమ్ లు పనిచేస్తాయని చెప్పారు.

## నేడు తెంటువలస గ్రామంలో ఎంపీ, ఎమ్మెల్యే, బుడా చైర్మన్ పర్యటన



**బాడంగి, జూలై 18, మేజర్ న్యూస్:** ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు,ఎమ్మెల్యే బేబీ నాయన, బొబ్బిలి బుడా చైర్మన్ తెంటు లక్ష్మ నాయుడు నేతృత్వంలో శనివారం ఉద యం తెంటువలస గ్రామంలో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవి బాబు తెలిపారు శుక్రవారం ఓ సందర్భంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న "సుపరిపాలన – తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా, కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి తెలియపరచడం జరుగుతుందని అంతేకాకుండా అతి ముఖ్యమైన ఈ ప్రాంతానికి సంబంధించిన రైల్వే సమస్యలపై చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు కావున ఈ కార్యక్రమమునకు మండలంలోని ముఖ్యమైన నాయకులు కార్యకర్తలు టిడిపి అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు

## గిరిజన విద్యార్థులకు స్కూలు కిట్ అందజేసిన బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ




**మెంటాడ, జూలై 31, మేజర్ న్యూస్:** లోతుగెడ్డ పంచాయతీలో 7 గిరిజన గ్రామాలలో చదువుతున్న స్కూలు విద్యార్థులకు బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్కూలు బ్యాగ్, నోట్ బుక్స్, పెన్స్, కాఫీ రైట్ బుక్స్ మ్యాట్. మొదలగు స్కూలు కిట్ను సంస్థ మేనేజర్ శివ, సర్పంచ్ భీమారావు, పిల్లలకు వాళ్ళ తల్లిదండ్రుల టీచర్స్ సమక్షంలో పంపిణీ చేసారు. సంస్థ మేనేజర్ మాట్లాడుతూ ప్రతీ రోజు స్కూలు విడిచిపెట్టిన తరువాత ఏడు గిరిజన గ్రామాలలో వాలంటీర్లను నియమించి వారితో పిల్లలకు చదువు చెప్పించే బాధ్యత చేస్తున్నామని, అన్నారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు మా సంస్థ ద్వారా కల్పిస్తామని అన్నారు. మా సంస్థ ద్వారా గిరిజన రైతులకు జీడి మామిడి మొక్కలు పంపిణీ చేసి వాటి సంరక్షణ బాధ్యత తీసుకొని రైతులను అభివృద్ధి పదంలో నడిపించడమే మా బ్రెడ్ సంస్థ ముఖ్య ఉద్దేశమని వారు అన్నారు. "మా తోట "అనే కార్యక్రమం ద్వారా ఇవన్ని చేస్తున్నామని, గిరిజనులను ఆర్థికంగా చేయడమే లక్ష్యమని, గిరిజన రైతులు పండించిన దినుసలను నిల్వ చేయడానికి గుడామ్ కట్టిస్తున్నామని త్వరలో అందుబాటులోకి వస్తుందని, వాటిని రైతులకు గిట్టుబాటు ధర వచ్చినప్పుడు అమ్ముకోవచ్చుని, దళారీ వ్యవస్థ లేకుండా చేయడమే మా సంస్థ ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్య క్రమంలో బ్రెడ్ సంస్థ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు మేనేజర్ శివ, సర్పంచ్ భీమారావు, లక్ష్మి, భాస్కర రావు, విద్యా కమిటీ చైర్మన్ నాగరాజు, స్కూలు టీచర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి



**రామభద్రపురం, జూలై 18, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామంలో అభివృద్ధి ఛాయలు కనబడుతున్నాయని జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మడక తిరుపతినాయుడు అన్నారు. మండల పరిధిలోని బూసాయవలస గ్రామంలో శుక్రవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాలకు వివిధ అభివృద్ధి పనుల కింద కోట్లాది రూపాయల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో గ్రామ పంచాయతిల్లో రోడ్లు, కాలువల నిర్మాణాలతో పాటు ఇరిగేషన్ పనులు కూడా చేపట్టారని తెలిపారు. తాజాగా కొండకెంగువ నుంచి జీలికవలసకు వెళ్లే రహదారికి కోటి 80 లక్షల రూపాయలు మంజూరయ్యాయని, అలాగే ఆరికతోట జాతీయ రహదారి నుంచి నర్సాపురం వెళ్లే రహదారి కోసం రూ.50 లక్షలు, ఆరికతోట పెట్రోల్ బంకు నుంచి శ్మశానం మీదుగా వెళ్లే రహదారి రూ.80 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఉపాధిహామీ పథకం నిధులతో ఈ పనులకు త్వరలోనే టెండర్లు పిలవనున్నారని తెలిపారు. ఇవి కాకుండా మరిన్ని అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు కూడా ఇంజనీరింగ్ అధికారులు సిద్ధం చేశారని తెలిపారు. ఈ సమావేశంలో మం డల టీడీపీ క్లస్టర్ ఇన్చార్జ్ గంబా సాయికుమార్, కొత్త రేగ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పర్సన్ ఇన్చార్జ్ రెడ్డి పారన్నాయుడు, తెలుగుదేశం కార్యకర్త యాంద్రాపూ భానోజీరావులు పాల్గొన్నారు.

## సంకల్పం బెలూన్ ను ఎగురు వేస్తున్న సినీ నటుడు సుమన్



**బొబ్బిలి, జూలై 18: మేజర్ న్యూస్:** గంజాయి, మత్తు పదార్థాలు అరికట్టేందుకు పోలీసులు చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. ఈ మేరకు బొబ్బిలి టిబి ఆర్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆద్వర్యంలో సంకల్పం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు సుమన్ పాల్గొన్నారు. ముందుగా సంకల్పం తో కూడిన బెలూన్ ను ఎగురు వేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బేబినాయన, బొబ్బిలి డిఎస్పీ భావ్యా రెడ్డి, సిఐ కె సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పురపాలక సంఘ ఆర్థిక పురోగతిలో భాగంగా తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం



**బొబ్బిలి, జూలై 18, మేజర్ న్యూస్:** మునూ రెవెన్యూ విభాగపు అధికారులు మరియు అన్ని సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలుతో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు పురపాలక సంఘ ఆర్థిక పురోగతిలో భాగంగా పట్టణ పరిధిలో ఉన్న అండర్ అసెస్మెంట్స్ మరియు అన్ అసెస్మెంట్లను గుర్తించి వాటిని టార్గెట్స్ ప్రకారం వెంటనే పన్నులు విధించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. మరియు అన్ని వార్డు సచివాలయాలకు సంబంధించి డిమాండ్ నోటీసు లను బట్వాడా చేయవల్సింది గా వార్డు అడ్మిన్ సెక్రటరీ వారికి ఆదేశించారు. జీ ఐఎస్ అసెస్మెంట్ లకు సంబందించి అన్ని అసెస్మెంట్ లను గుర్తించి తగు చర్యలను తీసుకోవాల్సింది గా ఆదేశించారు మరియు అన్ని రెవెన్యూ సర్వీసెస్ కూడా అడ్మిన్ సెక్రెటరీ ద్వారా అమలు అయ్యేటట్టు చూడాల్సిందిగా అదేసించి యున్నారు మరియు వాటర్ టెక్స్ కలెక్షన్ ప్రాపర్టీ టెక్స్ కలెక్షన్ ను తక్కువుగా ఉన్నందున వసూళ్లు మెరుగుపరిచే విధంగా పని చెసి పట్టణ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా రెవెన్యూ సిబ్బంది కి అడ్మిన్ సెక్రటరీ వారికి ఆదేశించారు.

# మళ్లీ వైయస్సార్ రాజన్న పాలన రావాలి కర్ణం ధర్మశ్రీ

**అచ్చుతాపురం, జూలై 18, మేజర్‌న్యూస్:** రాష్ట్రం సుభిక్షంగా ఉండటానికి మళ్లీ వైయస్సార్ జగనన్న ఆధ్వర్యంలో రాజన్న పాలన రావాలని అనకాపల్లి పార్లమెంట్ పరిశీలికలు, కొత్తగా నియమితులైన యలమంచిలి నియోజవర్గం వైయస్సార్సీపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. ఆయన తన స్వగృహం మామిడిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వీరి పాలనలో ఉత్తరాంధ్రతోపాటు యలమంచిలి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని మాజీ ఎమ్మెల్యే ధర్మ శ్రీ అన్నారు. ఎలమంచిలి నియోజకవర్గంలోని అచ్యుతాపురం రాంబిల్లి మండలాల్లో సుమారు 4500 ఎకరాల భూమిలో స్పెషల్ ఎకనామిక్ జోన్ ఏర్పాటు చేశారని దాని ఫలితంగానే ఈనాడు జరిగిన అభివృద్ధి వైయస్సార్ కుటుంబ పాలనకే దక్కుతుందన్నారు. వేలాది మందికి ఉపాధిని దృష్టిలో పెట్టుకొని ఏషియన్ పెయింట్స్, బ్రాండెక్స్ వంటి అనేక పరిశ్రమలు నెలకొన్నాయని గుర్తు చేశారు. కోస్టల్ కారిడార్ ఆలోచన చేసింది డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే అని ధర్మశ్రీ పేర్కొన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని పూడిమడక నుండి అనకాపల్లి వరకు ఆరు లైన్లో రోడ్లనుఅప్పట్లోనే ప్రతిపాదన జరిగాయని గుర్తు చేశారు. భూ సేకరణ బాధిత కుటుంబాలకు2013 నాటికి పూర్తిగా చెల్లింపులు చేయాలని కటఫ్ డేట్ ఉండగా ఆ (టిడిపి) ప్రభుత్వంలో 2024 వరకు పొడిగించడం



జరిగిందన్నారు దీంతో భూ నిర్వాసితులకు న్యాయం జరగలేదని చెప్పారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం హయములు ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. కూటమి పాలకులు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి ప్రభుత్వ పాలన మోసాలు వేసాలతో సాగుతుందన్నారు. ఏదేమైన కూటమి ప్రభుత్వ లోపాలను మొదట ఎత్తిచూపుతూ స్పందించకపోతే దానిపై పోరాటం తప్పదని ఆయన విజ్ఞప్తి చేశారు. పార్టీ ప్రతిష్టతకై మండల గ్రామస్థాయి కార్యకర్తలతో సమావేశాలుఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాంబిల్లి మండలంలోని పలు గ్రామాల నుండి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిమ్మల రామానాయుడు నీ కలిసిన శాప్ డైరెక్టర్ పి.బి.వి.ఎస్.ఎన్ రాజు



**సబ్బవరం, జూలై 18, మేజర్‌న్యూస్:** గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు గారిని విశాఖపట్నంలో మర్యాదపూర్వకంగా శాప్ డైరెక్టర్ పి.బి.వి.ఎస్.ఎన్ రాజు (బుచ్చిరాజు)కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ఈ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది కాబట్టి గ్రామాల్లో ఉన్న వారిని క్రీడల్లో మరికంతా వారి యొక్క నైపుణ్యాన్ని క్రీడల్లో వెలికి తీసి వారి యొక్క ప్రతిభను గ్రామాల నుండి మండల స్థాయి మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయిలో మెరుగు పొందే విధంగా వారిని భావి భారత పౌరుల్లా తీర్చిదిద్దేల మరికొంత కృషి చేయాలని అన్నారు.

## ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యం



**అచ్చుతాపురం, జూలై 18, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం పూడిమడక పంచాయతీ కడపాలెం గ్రామానికి చెందిన మేరుగు బాపనయ్య(63) అదృశ్యమైనట్లు కూతురు గోవిందమ్మ,అల్లుడు బిబిన్ తెలిపారు. ఈ నెల 15వ తేదీన ఉదయం 9 గంటలకు ఇంటి నుంచి బయలు దేరి పసుపు రంగు టీ షర్ట్, ఎరుపు రంగు షార్ట్ ధరించి బ్యాంకు పని మీద అచ్యుతాపురం కాలినడకన నడుచుకుంటూ వెళ్తుండగా కొందరు వ్యక్తులు చూసి చెప్పడం జరిగిందిని,ఇంతవరకూ ఇంటికి రాలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.చుట్టుపక్కల ప్రాంతాలలో మరియు బంధువుల ఇళ్లలో వెతికినా అతని ఆచూకీ లభించకపోవడంతో ఈ నెల 16 వ తేదీన స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు గోవిందమ్మ,బిబిన్ తెలిపారు. బాపనయ్య ఆచూకీ తెలిస్తే 75690 42207 ఫోన్ నెంబర్ కు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు కోరారు.

## బోసి బాల్ గేమ్ కోచ్‌గా మహాలక్ష్మి నాయుడు



**రావికమతం, జులై 18, మేజర్ న్యూస్:** దివ్యాంగుల బోసి బాల్ గేమ్ కోచ్ గా మేడివాడ హై స్కూల్ ప్రత్యేక ఉపాధ్యాయుడు బి. మహాలక్ష్మి గాడి ను నియమించిన ఉత్తర్వులు శుక్రవారం ఇక్కడకు చేరాయి. ఈనెల 24 నుంచి 28 వరకు చత్తీస్ ఘడ్ రాష్ట్రం బిలాస్పూర్ లో నిర్వహించనున్న దివ్యాంగుల జాతీయస్థాయి స్పెషల్ ఒలింపిక్ క్రీడా పోటీలకు రాష్ట్రానికి చెందిన ఆరుగురు బాలురు ఎంపికయ్యారు వీరికి కోచ్ గా మహా లక్ష్మి నాయుడు వ్యవహరించరున్నారు. ఈ గేమ్ పై గతంలో మహాలక్ష్మి నాయుడు ప్రత్యేక కూడా తీసుకున్నారు. క్రీడాకారులకు ఉత్తమమైన శిక్షణ ఇచ్చి పోటీలలో మన రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు మొదటి స్థానంలో నిలిచేందుకు కృషి చేయాలని సహచర సిబ్బంది నాయడు ను అభినందించారు.

## 21న మండల సర్వసభ్య సమావేశం



**దేవరాపల్లి, జులై 18, మేజర్‌న్యూస్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 21న (సోమవారం) మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరగనుందని ఎంపీడీవో ఎం.వి. సువర్ణరాజు తెలిపారు. ఈ మేరకు మండల స్థాయి శాఖల అధికారులకు సమాచారం పంపినట్లు వెల్లడించారు. సమావేశం ఉదయం 11 గంటలకు కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రారంభమవుతుందన్నారు. అధికారులు,సర్పంచ్ లు ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. మండల అభివృద్ధిపై ఆలోచనలు, ప్రగతిపై సమీక్ష జరిగే సమావేశంలో మండల స్థాయి అధికారులంతా విధిగా హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

## హెరిటేజ్ పాడి రైతులకు ఏరువాక బోనస్ పంపిణీ



**అచ్చుతాపురం, జూలై 18, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం ఎర్రవరం గ్రామంలో హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు హెరిటేజ్ డైరీ మేనేజర్ కూండ్రపుశేషు 43 పాడి రైతులకు సంక్రాంతి బోనస్ 2.15 రెండు లక్షల15 వేలు రూపాయలు పంపిణీ చేశారు మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ లో పాలు సరఫరా చేస్తున్న ప్రతి పాడి రైతుకు కృత్రిమ గర్భధారణ రాయితీ పైన రూపాయలు 50/లకే చెయ్యబడును అదేవిధంగా కృత్రిమ గర్భధారణ (ఆడ దూడ పోట్టేటందుకు) రాయితీ పైన 500 రూపాయలు లకు చెయ్యబడును మేనేజర్ కూండ్రపు శేషు మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ అన్ని విధాలుగా రైతు కష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు అంతేకాకుండా హెరిటేజ్ డైరీ లో సభ్యత్వం ఉన్న పాడిరైతుకు యాక్సిడెంట్లో మరణించినట్లయితే రెండు లక్షల రూపాయలు అదేవిధంగా సహజం సహజంగా మరణిస్తే అయితే 50 వేల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో హెచ్ పి ఆర్ ఏ నాగేశ్వరరావు శ్రీను పి రాంబాబు ఏ సాయి కోటి బి వెంకటలక్ష్మిమొదలైన రైతులు పాల్గొన్నారు.

## సంకరజాతి పశువులన్నిటికీ ఈ థైలేరియా టీకాలు



**సబ్బవరం, జూలై 18, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలంలోని అమృతపురం, బొండవానిపాలెం గ్రామాల్లో నిర్వహించిన థైలేరియా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని డా. వి. చిట్టినాయుడు, ఇంచార్జి సహాయ సంచాలకులు, ఏరియా పశువైద్య శాల, సబ్బవరంవారు పర్యవేక్షించారు. అనంతరం పాడిరైతులతో మాట్లాడుతూ 3 నెలలు వయసు దాటిన సంకరజాతి పశువులన్నిటికీ ఈథైలేరియా టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఆరిపాక పశు వైద్యాధికారి డా. స్వర్ణలత, అంతకాపల్లి పశువైద్యాధికారి డా. అరుణ,గొట్టివాడ జె వి ఓ వెంకట రమణ, పశుసంవర్ధక సహాయకులు వెంకటరావు, అప్పలరాజు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**దేవరాపల్లి, జులై 18, మేజర్‌న్యూస్:** మండలంలోని కాశీపురం గ్రామంలో శుక్రవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మండల పూర్వ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ తన అనుభవంతో నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా ఆయన స్థానిక టిడిపి నాయకులతో గ్రామంలో పర్యటిస్తూ, కూటమి ప్రభుత్వ హయాంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇంటింటికీ వెళ్లి ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి, ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి, ప్రముఖ నాయకులు ఆదిరెడ్డి రామ్ పూరి, బండారు శ్రీరామ్ మూర్తి, ఆదిరెడ్డి అచ్చం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ మంజూరు చేయాలి




**శ్రీకాకుళం టౌన్, జూలై 18, మేజర్‌న్యూస్:** డీఎస్సీ 2003 ఫోరం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు, అర్హత గల ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 అనుసరించి పాత పెన్షన్ ను వర్తింపు చేయమని కోరుతూ ఉపాధ్యాయులు కుటుంబ సమేతంగా నిరసన దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా %ూాచీ+ూ% జిల్లా అధ్యక్షులు-హనుమంతు. సాయిరాం ,%ూాఖీ%రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పల.భాను మూర్తి మాట్లాడుతూ నిరసన దీక్షకు సంఘీభావం తెలుపుతూ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు, అదే విధంగా సెప్టెంబర్ 1 ,2004 కు ముందే నోటిఫికేషన్ మరియు నియామక ప్రక్రియ పూర్తయి.. ప్రభుత్వ విధానాల వలన పోస్టింగులు ఆలస్యం చేసిన కొంత మంది హెూం శాఖ, గ్రూప్ వన్ గ్రూప్ టూ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం మెమో 57 ప్రకారం పాత పెన్షన్ ను తక్షణమే వర్తింప చేసి న్యాయం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కన్వీనర్ కొత్తకోట శ్రీహరి గారు మాట్లాడుతూ గత ప్రభుత్వా నికి, ప్రస్తుత ప్రభుత్వానికి అనేకమార్లు వినతి పత్రాలు ద్వారా విన్నవించుకున్నప్పటికీ, స్వయంగా ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రివర్యులకు తెలియజేసినప్పటికీ ...న్యాయపరమైన మా కోరిక నెరవేర్చునందున మా కుటుంబ భవిష్యత్తు కోసం, న్యాయంగా మాకు రావాల్సిన పాత పెన్షన్ సాధించుకోవడానికి నిరసన ప్రదర్శన చేపట్టాల్సి వచ్చిందని ప్రభుత్వం ఇప్పటికైనా మాకు న్యాయం చేయాలని , పాత పెన్షన్ వర్తింపచేయాలని కోరారు. రాష్ట్ర కన్వీనర్ బలగ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇదే విషయమై గత ప్రభుత్వ పెద్దలు సచివాలయంలో ఫైల్ నెంబర్ 1273065 ద్వారా పాత పెన్షన్ కు అర్హత కలిగిన ఉద్యోగ , ఉపాధ్యాయుల వివరాలను సేకరించి దాదాపు 5 సంవత్సరములుగా తాత్సారం చేస్తుండడం వలన మరియు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని ముగ్గురు ఐఏఎస్ లకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం పాత పెన్షన్ మంజూరు చేస్తూ... దిగు స్థాయి ఉద్యోగులమైన మాకు మాత్రం పాత పెన్షన్ మంజూరు చేయకపోవడంలో ఆంతర్యమేమని ప్రశ్నించారు. పలువురు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు నిరసన దీక్షకు మద్దతుగా మాట్లాడుతూ డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు నోటిఫికేషన్ లో కానీ అపాయింట్మెంట్ ఆర్డర్లో కానీ ప్రస్తావించకుండా బలవంతంగా సిపిఎస్ విధానంలోకి నెట్టివేశారని, భారత దేశంలోని సుమారు 16 రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం మెమో 57 ప్రకారం అర్హత గల ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ మంజూరు చేస్తే ...ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం గత ఆరు సంవత్సరాలుగా వివరాల సేకరణ పేరుతో కాలయాపన చేయడం సరైనది కాదని , ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు న్యాయంగా ఆలోచించి డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు తక్షణమే పాత పెన్షన్ మంజూరు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని తెలియజేశారు.శ్రీరామ్ మూర్తి, ఆనంద రావు, సత్యనారాయణ,.రాజశేఖర్, రాజేశ్వరరావు, గండేపల్లి.మల్లేశ్వరరావు, సోమేశ్వర,సీర.రమేశ్ ,ప్రతాప్ ,శారద,గోవింద రావు కోర్ కమిటీ సభ్యులు జి భాస్కరరావు , జి చిన్న కృష్ణం నాయుడు, డి శివరాం ప్రసాద్, కే ప్రకాష్, పి శ్రీకర్, ఏ లక్ష్మణ్ , ఏ తిరుమలేశ్వర్రావ్ , టార్జాన్ బాబు, రామకృష్ణ, అనిల్ బాబు, కృష్ణారావుతో పాటు ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి వందలాదిమంది డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేవరాపల్లి ఎస్ఐ ఆకస్మిక బదిలీ!!

**దేవరాపల్లి, జులై 18, మేజర్‌న్యూస్ :** స్థానిక ఎస్ఐ టి.మల్లేశ్వరరావు అకస్మిక బదిలీ అయ్యారు. అతని స్థానంలో పరవాడ ఎస్ఐ సత్యనారాయణను నియమించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా నుంచి స్థానిక పోలీస్ స్టేషన్ కు ఆదేశాలు అందినట్లు సమాచారం. ఏడాది క్రితం బది లీపై ఇక్కడకు వచ్చిన ఎస్ఐ మల్లేశ్వరరావును అకస్మికంగా బదిలీ చేయడానికి గల కారణాలు తెలియరాలేదు. ఇతని స్థానంలో నియమితులైన ఎస్ఐ సత్యనారాయణ విధుల్లో చేరే అవకాశం ఉంది.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

## - పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, జూలై 18, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గంలో గల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు.పలాస లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే శిరీష వినతి పత్రాలు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి,వారి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కార దిశగా కృషి చేస్తున్నామన్నారు.ప్రతి శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో గ్రీవెన్స్ ఏర్పాటు చేసి ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని,వాటిని తక్షణమే పరిష్కరించే దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి,వారి సమస్యలు పరిష్కార దిశగా అధికారులు కృషిచేయాలని,అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.ప్రజలకు ఏ సమస్య వచ్చినా ప్రతి ఒక్కరికి తాను అందు బాటులో ఉంటామని అన్నారు.గత ప్రభుత్వ పాలనలో ప్రజా సమస్యలు గాలికి వదిలేయడంతో ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడేనన్న చందంగా తయారైందని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో నాయకులు,కార్యకర్తలు,అర్జీ దారులు పాల్గొన్నారు.

# హిరమండలం ఎ యం సి చైర్మన్‌గా మామిడి రామకృష్ణ



**కొత్తూరు, జులై 18, మేజర్ న్యూస్:** నియోజకవర్గం హిరమండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా జనసేన పార్టీ మండల అధ్యక్షులు మామిడి రామకృష్ణ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హిరమండలం మండలం దనుపురం గ్రామానికి చెందిన మామిడి రామకృష్ణ అప్పటి నియోజకవర్గం ఇంచార్జి గేదెల చైతన్య ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరి చురుకైన కార్యకర్తగా పనిచేశారు. జనసేన పార్టీ ఆయన సేవలు గుర్తించి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది.పాతపట్నం నియోజకవర్గంలో రెండు కమిటీ ఉండగా పాతపట్నం కమిటీ యస్ టి (దేశం )లకు, హిరమండలం కమిటీ జనసేనకు కేటాయించడం తో సుడా చైర్మన్ కొరికాన రవికుమార్, కొరికాన భవానీ ప్రతిపాదన లు మేరకు జనసేన పార్టీ అధినాయకత్వం చైర్మన్ పదవి రామకృష్ణ కు వరించింది. కూటమి ప్రభుత్వం ఎంతో నమ్మకం తో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలు అప్పగించిందని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో పనిచేస్తానని రామకృష్ణ అన్నారు. తనకు చైర్మన్ బాధ్యతలు అప్పగించిన మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్రం మంత్రి రాసమ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, సుడా చైర్మన్ కొరికాన రవికుమార్, జనసేన నేత కొరికాన భావానీ,గేదెల రామకృష్ణ కు కృతజ్ఞతలు తెలియజేశారు. జనసేన పార్టీలో సామాన్య కార్యకర్తకు చైర్మన్ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజలే నా "బలం, బలగం"

## - సుపరిపాలన తొలిఅడుగులో

## - ఎమ్మెల్యే శంకర్



శ్రీకాకుళం టౌన్, జూలై 18, మేజర్ న్యూస్: ప్రజలే నా బలం, బలగమని, నేను అందరివాడినని, శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. సుపరిపాలన తొలిఅడుగులో భాగముగా నగరంలో ధమ్మల వీది, గుడి వీది, చంపగళ్ళ వీది, ఎచ్చెర్ల వీది, కస్పా వీధులలో పర్యటించి, ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమపథకాల ప్రాముఖ్యతను వివరిస్తూ, తల్లికివందనం నిధులు అందాయో, లేదో అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ నన్ను అభిమానించే ప్రజలు, కార్యకర్తల కోసం, నిర్విరామంగా పని చేస్తానని, నన్ను నమ్మి ఎమ్యెల్యే స్థానంలో నిలబెట్టిన ప్రజలకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ కార్యకర్తకు, ప్రజలకు, వారు, వీరు అనే తేడా లేకుండా, పార్టీలతో సంబంధం లేకుండా అందరికీ అందుబాటులో ఉంటూ, సమస్య పరిస్కారాన్ని సుగమనం చేస్తానన్నారు. శ్రీకాకుళం ప్రజలంతా నా కుటుంబ సభ్యులనే విషయం మరిచిపోవద్దని, నేను మీ కుటుంబంలో ఒకరినని, కూటమి ప్రభుత్వం అందరి ప్రభుత్వమని, ఎక్కడ కష్టముంటే, అక్కడ నేనుంటానని హామీనిచ్చారు. సుపరిపాలన తొలిఅడుగు ఒక మంచి ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేష్ లు ఆచరగమనం చేశారని, నేరుగా ప్రజలవద్దకే వెళ్లి సమస్యలను తెలుసుకొని, కొన్ని సమస్యలను సత్వరమే పరిష్కరించగలుగుతున్నామన్నారు. సుపరిపాలన ఒక్క టీడీపీ తోనే సాధ్యమని, కూటమిప్రభుత్వం ఏడాదికాలంలో చేసిన అభివృద్ధే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో , నగర అధ్యక్ష బృందం, వార్డు ఇన్చార్జ్ లు, టీడీపీ ఇతర న్నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేతో బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ భేటీ



**అరకులోయ,జూలై 18, మేజర్‌న్యూస్:** అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యుడు రేగం.మత్స్య లింగంను మర్యాదపూర్వకంగా లెఫ్టినెంట్ కల్నల్ నీరజ్ కుమార్ కలిశారు. అరకులోయలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యేను 13వ ఆంధ్ర ఎన్ సి సి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కాల్నల్ నీరజ్ కుమార్ ప్రత్యేకంగా భేటీ అయి దుస్సాలువా కప్పి ఘనంగా సత్కరించారు.విధి నిర్వహణలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో పర్యటించిన బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ అరకు లోయకు విచ్చేసి ఎమ్మెల్యేను గౌరవప్రదంగా కలిశారు.ఇది ఇలా ఉండగా! లిఫ్ట్ ఇరిగేషన్ కార్యనిర్వాహక ఇంజనీర్ గా బాధ్యతలు స్వీకరించిన వి. త్రిమూర్తులు స్థానిక ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగంను మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి భేటీ అయిన అనంతరం ఎమ్మెల్యే లిఫ్ట్ ఇరిగేషన్ కార్యనిర్వాహక ఇంజనీర్ తో గిరిజన రైతుల సాగు భూములకు నిరంధించే అంశాలపై చర్చించారు.

## తంతి తపాలశాఖ సేవలకు అంతరాయం

**అరకులోయ,జూలై 18, మేజర్‌న్యూస్:** తంతి తపాలశాఖ సేవలకు స్వల్ప అంతరాయం కలుగుతుందని అరకు సబ్ డివిజన్ తంతి తపాలశాఖ ఇన్స్పెక్టర్ లక్ష్మికిషోర్ తెలిపారు.స్థానిక పోస్టాఫీసు వద్ద తనను కలిసిన విలేకరులతో ఆయన శుక్రవారం మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ శుక్రవారం నుంచి 22వ తేదీ మంగళవారం వరకు పోస్టల్ సేవల్లో బ్రేక్ పడుతుందన్నారు. వరుసగా ఐదు రోజులపాటు సేవలకు అంతరాయం కలుగుతుందని, పోస్టాఫీసుల లో ఎటువంటి ఆర్థిక పరమైన బుకింగ్,లావాదేవీలు జరగవని ఆయన వివరించారు.ఈ మేరకు అరకు సబ్ డివిజన్ పరిధిలోని అనంతగిరి, అరకులోయ,డుంబ్రిగుడ, హుకుంపేట మండలాలకు చెందిన ప్రజలు గమనించి తమకు సహకరించాలని స్థానిక తంతి తపాలశాఖ ఇన్స్పెక్టర్ లక్ష్మికిషోర్ కోరారు.



# కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం " రెండు కళ్ళు "

**తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజబాబు**



**చింతపల్లి, జూలై 18, మేజర్‌న్యూస్:** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎర్ర బొమ్మ ల పంచాయతీ కొండవంచుల గ్రామంలో తెలుగు దేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎర్ర బొమ్మల పంచాయతీ తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు మామిడి రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం లోని తెదేపా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే మన్య ప్రాంతం అభివృద్ధి చెందు తుందని, ఆ విషయం ఈ ఏడాది కాలంలోనే మరో మారు నిరూపితం అయింద న్నారు. ఏడాది కాలంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కూటమి ప్రభుత్వం సుపరి పాలన అందించిందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ప్రభుత్వంలో రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు పొందు తున్నారన్నారు. రాబోవు కాలంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించేం దుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయ కులు జర్త రమేష్, పాడి కర్రిదొర, వనగల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంవివి సత్యనారాయణ 19వ వర్ధంతి

**తెదేపా మండల ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య.**



**చింతపల్లి, జూలై 18, మేజర్‌న్యూస్:** చింతపల్లి మాజీ శాసనసభ్యుడు మొట్టడం వీర వెంకట సత్య నారా యణ 19వ వర్ధంతిని తెలుగు దేశం పార్టీ నాయకులు శుక్రవారం లంబసింగి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. తెదేపా మండల ఉపాధ్యక్షుడు కిముడు లక్ష్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్య క్రమంలో ఎం వి వి సత్య నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అదే క్రమంలో లంబసింగి, తాజంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న రోగులకు రొట్టెలు, బిస్కెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లి నియోజకవర్గంగా ఉన్న సమయంలో రెండు పర్యాయాలు శాసనసభ్యుని గా గెలుపొందిన ఎం వి వి సత్యనారాయణ నిస్వార్థ పరుడన్నారు. పార్టీ బలోపేతం, పార్టీ శ్రేణుల సంక్షేమం, మన్యప్రాంత సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆయన ఆలోచనలు ఉండేవన్నారు. ఆయన మరణించి 19 ఏళ్ళు అయినప్పటికీ చింతపల్లి నియోజకవర్గంలో ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలంటూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, ఎం వి వి సత్యనారాయణ అభి మానులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# పాలమామిడిలో విష జ్వరాలు

**- ఒకరు మృతి**

**- వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని డిమాండ్**

**- గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ధనుంజయ్**



**చింతపల్లి, జూలై 18, మేజర్‌న్యూస్:** పాలమామిడి గ్రామంలో విష జ్వరాలు ప్రబలి 12 ఏళ్ల గెమ్మెలి ఝాన్సీ అనే చిన్నారి ,రహదారి సౌకర్యం లేక, సకాలంలో వైద్య సేవలు అందక మృతి చెందిందని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్ అన్నారు. విషయం తెలుసుకున్న ఆయన చింతపల్లి మండలంలోని అంజలి శనివారం పంచాయితీ కి చెందిన పాలమామిడి గ్రామాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ క్రమంలో అక్కడి పరిస్థితులను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో వారం రోజులుగా చాలామంది పిల్లలు, పెద్దలు జ్వరాలతో బాధపడుతున్నారని, చనిపోయిన పాప కూడా మూడు రోజుల నుండి జ్వరంతో బాధపడుతూ రహదారి సౌకర్యం లేక సమయానికి వైద్య సేవలు కోసం తీసుకెళ్లలేని పరిస్థితుల్లో చనిపోయిందని తెలియజేశా రన్నారు. అందుకోసం చిన్నారి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని, ఐదు లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని ధనుంజయ్ డిమాండ్ చేశారు. గ్రామానికి రహదారి మంజూరైనప్పటికి నత్త నడకన సాగుతుంద న్నారు. గతంలోనూ ఇదే పరిస్థితుల్లో సేందేరి చిన్నారి (20) అనే గర్భిణీ నీ డోలిమోతతో తీసుకెళ్తుండగా మార్గ మధ్యలో ప్రసవ వేదన తాళలేక మరణించింది అని ఆయన గుర్తు చేశారు. అదే క్రమంలో పాము కాటుకు గురైన గేమ్మెలి వాసు (29) చనిపోయారని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం గ్రామంలో చిన్నారులు, పలువురు పెద్దవాళ్లు గ్రామంలో జ్వరంతో బాధపడుతున్నారన్నారు. తాజంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆ గ్రామంలో వైద్య సేవ నిమిత్తం తక్షణమే వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామస్తులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఆదిమ జాతి గిరిజనులు నివాసం ఉంటున్న ఆ గ్రామంలో మౌలిక సౌకర్యాల కల్పనకై జిల్లా కలెక్టర్ స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిక్కుడు సుబ్బారావు, సేందేరి కామేశ్వరరావు, చిక్కుడు నాగరాజు, రాజు( పాస్టర్), చిక్కుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన టెక్నాలజితో కాలుష్య నివారణ

## కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పి.క్రిష్ణయ్య




**పలాస, జూలై 18, మేజర్‌న్యూస్:** నూతన టెక్నాలజీని ఉపయోగించి కాలుష్యాన్ని నివారించాలని జీడి వ్యాపారులకు కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పి.క్రిష్ణయ్య రిటైర్డ్ (ఐఏఎస్) సూచించారు.శుక్రవారం పలాస క్యాష్యూ అసోసియేషన్ భవనంలో జీడి వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రతీ జీడిపరిశ్రమ బోయిలింగ్ విధానంలోని కి రావడంతో పాలు పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యాన్ని నివారించేందుకు ఎప్పటికప్పుడు నూతనంగా వస్తున్న టెక్నాలజీని వినియోగించుకొని పరిశ్రమల ద్వారా కాలుష్యం వెలువడ కుండా నివారించే చర్యలు వ్యాపారులు చేపట్టాలన్నారు. పాత రోజుల్లో మాదిరిగానే ఇంకా ఉంటామంటే పద్దతి కాదని, ప్రతీ ఒక్కరిలో మార్పు రావాలన్నారు.అదే విధంగా కొత్త పరిశ్రమలు ఏర్పాటు కావాలని,గ్రామీణ ప్రాంతాలలో కుటీర పరిశ్రమలు మాదిరిగా చిరు పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు.కొత్త పథకాలు,కొత్త సాంకేతికత వినియోగించుకొని పరిశ్రమలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాలానుగుణంగా మార్పులు చేసుకోకపోతే 70 ఏళ్ల నాటి పరిశ్రమలు అంతరించిపోయే ప్రమాదం ఉందని గుర్తించాలన్నారు.అదే విధంగా దేశ, విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకొని లబ్ది పొందాలన్నారు. విదేశాలలో ఉన్న కొన్ని టెక్నాలజీలను పరిశీలించి ఇక్కడ అమలు చేయాలన్నారు. జీడిపప్పు విక్రయించడమే కాకుండా జీడిపప్పుతో చెక్కిలు వంటి వివిధ రకాల తినుబండారాలుగా విక్రయాలు చేపడితే మరింత లబ్ది చేకూరుతుందన్నారు. యధాతదంగా జీడిపప్పు విక్రయాలు చేపడితే పరిశ్రమలు మనుగడ సాదించలేవని,వివిధ రకాలుగా విక్రయాలు చేపట్టిన నాడే వ్యాపారులకు మరింత లాభాలు సమకూరుతాయి అని అన్నారు.రొయ్యలు పరిశ్రమలలో ఎన్నో మార్పులు చేశారని 120 పరిశ్రమల నుంచి గ్రేడింగ్ చేసి వివిధ దేశాలకు ఎగుమతి చేయడం వల్ల 16 వేల కోట్ల రూపాయలు లావాదేవీలు జరుగుతున్నాయన్నారు. రొయ్యల పరిశ్రమల మాదిరిగా జీడిపప్పును కూడా గ్రేడింగ్ చేసి ఏయే దేశాలకు ఏ విధంగా కావాలో తెలుసుకొని ఆ విధంగా ఎగుమతి చేయడం వల్ల లాభాలు ఆర్జించవచ్చన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫుడ్ ప్రోసెసింగ్ కు ఎంతో ప్రాధన్యత ఇవ్వడంతో పాటు పరిశ్రమలకు రాయితీ అందించడం జరుగుతుందని,వీటిని సద్వినియోగం చేసుకొని పరిశ్రమలు అభివృద్ధి చేసుకోవాలన్నారు.పరిశ్రమలకు తమ వంతుగా సహకారం అందిస్తామని, ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలుష్య మండలి ఇఈ కారుణ్య,శ్రీ,జీడి ఉత్పత్తిదారులు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మల్లా శ్రీనివాసరావు,టంకాల రవిశంకర్ గుప్తా,బెల్లాల నారాయణరావు, తగ్గాన రమేష్,శాసనపురి మురళి,మల్లా భాస్కరరావుతో పాటు పలువురు జీడి వ్యాపారులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కొన్న శ్రీనివాస్...



**నరసన్నపేట, జూలై 18, మేజర్‌న్యూస్:** అఖిల భారత యువజన సమాఖ్య ( ఏఐవైఎఫ్ ) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా జిల్లాకు చెందిన కొన్న శ్రీనివాస్ నియమితులయ్యారు. ఒంగోలు జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో కొన్న శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు. కమ్యూనిస్టు భావజాలంతో యువకుల హక్కుల కోసం, నిరుద్యోగ యువత కోసం పోరాడి యువజన సంఘం లో కీలకంగా వ్యవహరించారు. కొన్న శ్రీనివాస్ ఎన్నిక పట్ల జిల్లాలో పలు విద్యార్థి, యువజన, కమ్యూనిస్టు నాయకులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కోన శ్రీనివాస్ మాట్లాడుతూ ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నుకొని నాపై మరింత బాధ్యత పెంచిందని, యువజన సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ ఎన్నిక పట్ల ఏఐవైఎఫ్ శ్రీకాకుళం జిల్లా సమితి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## వాకర్‌తో ఉపశమనం ..



**నరసన్నపేట, జూలై 18, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని బండి వీధికి చెందిన కుప్పిలి త్రినాధరావుకు నరసన్నపేట మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, పిఏసిఎస్ డైరెక్టర్ సరిపల్లి మధు, మాజీ వార్డు సభ్యులు సరిపల్లి సరళ శుక్రవారం వాకర్ అందజేశారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బండివీధిలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గ అర్చన పర్యటించిన సందర్భంలో వాకర్ అందించి తనను ఆదుకోవాలని కుప్పిలి త్రినాధరావు విజ్ఞప్తి చేశారు. స్పందించిన సమన్వయకర్త వాకర్ కొనుగోలు చేసి బాధితునకు అందించాలని సూచించారు. ఆ మేరకు వాకర్ కొనుగోలు చేసి బాధితునకు శుక్రవారం అందజేసినట్లు ఉప సర్పంచ్ కృష్ణ బాబు తెలియజేశారు.

## గోవా గవర్నర్‌ను కలిసిన బిజెపి నాయకులు



**టెక్కలి, జూలై 18, మేజర్‌న్యూస్:** గోవా గవర్నర్ గా నియమితులైన టిడిపి పార్టీ సీనియర్ నాయకులు, విజయనగర రాజ వంశీయులు పూసపాటి అశోక్ గజపతి రాజుని గురువారం రాత్రి టెక్కలి నియోజకవర్గ బిజెపి నాయకులు అట్టాడ రవి బాబ్జి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా ఆయనకు దుస్సాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ అశోక్ గజపతిరాజు సుదీర్ఘ కాలం పాటు శాసన సభ్యునిగా, కేంద్ర రాష్ట్ర మంత్రులుగా రాజకీయాలు ప్రారంభం నాటి నుంచి నేటి వరకు విలువలతో కూడిన రాజకీయం చేసిన వ్యక్తి అని కొనియాడారు. గజపతిరాజు లాంటి సీనియర్ నిజాయితీ గల వ్యక్తిని గవర్నర్ గా నియమించడం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం టెక్కలి నియోజకవర్గానికి సంబంధించి పలు సమస్యలు గురించి చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు, టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ అట్టాడ రవిబాబ్జి, కన్వీనర్ నడుపూరు లక్ష్మీనారాయణ, టెక్కలి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు బూరి నరేంద్ర, సర్పంచ్ ప్రతినిధి అన్నెపు ఉమామహేశ్వరరావు, జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ లింగరాజు, యువ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ధూపాన రాజ్ కుమార్, బైపెల్లి రాజేశ్వరి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ సిబ్బందికి అభినందనలు

**-పొరపాటున వేరే ఖాతాకు బదిలీ చేసిన రెండు లక్షల రూపాయలు వెనక్కి తెప్పించిన పోస్టల్ సిబ్బంది**



**ఆమదాలవలస, జూలై 18, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పోస్టాఫీసు పరిధిలో సేవింగ్స్ బ్యాంకు ఖాతాదారుడైన రైల్వే మాజీ ఉద్యోగి పొరపాటున వేరేవారి ఖాతాలోకి ఆర్టీజీఎస్ ద్వారా రెండు లక్షల రూపాయలు డిపాజిట్ చేసేశారు. వెంటనే అప్రమత్తమై స్థానిక హెడ్ పోస్టాఫీసు సిబ్బందిని సంప్రదించి, జరిగిన పొరపాటుపై ఫిర్యాదు చేశారు. అతని ఫిర్యాదుపై స్పందించిన ప్రధాన తపాలా శాఖ అధికారులు, శ్రీకాకుళం పోస్టల్ సూపరింటెండెంట్ ద్వారా చెన్నై అధికారులకు విషయాన్ని వివరించారు.

పొరపాటున ఖాతా నెంబరు తప్పిదం వల్ల వేరే ఖాతాలో జమ అయిన రెండు లక్షల రూపాయలు తిరిగి అతని ఖాతాలోనికి వచ్చే విధంగా కృషి చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మరియు తపాలా ఖాతాదారులు ఆమదాలవలస పోస్టల్ సిబ్బందికి అభినందించారు. ఖాతాదారుల డబ్బులు వెనక్కి తెప్పించడంలో కీలకంగా వ్యవహరించిన ప్రధానశాఖ పోస్ట్ మాస్టర్ డి.చంద్రశేఖర్, ఏపీఎం ఢిల్లీశ్వరరావులను ఖాతాదారుడు ప్రత్యేకంగా అభినందించారు.

## నిత్య నరకం ఆ రహదారి..



**నరసన్నపేట, జూలై 18, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని కళాశాల రహదారిలో ట్రాఫిక్ సమస్య నిత్య నరకాన్ని పరిచయం చేస్తుందని స్థానికులు వాపోతున్నారు. ప్రతిక్షణం వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు విద్యార్థులు మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. భారీ వాహనాలు రాకపోకలు సాగించడం, ఇరువైపులా ఆక్రమణలు పెరిగిపోవడం ఈ దుస్థితికి కారణమని పట్టణ ప్రజలు వాపోతున్నారు. నరసన్నపేట పట్టణంలో అత్యంత రద్దీ గలిగిన ఈ రహదారి ఎప్పుడు మోక్షం కలుగుతుందో అని పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కళాశాల రహదారిని వెడల్పు చేసేందుకు హామీలు ఇస్తున్నారే కానీ, ఎటువంటి పనులు ప్రారంభించలేదని, కాలయాపనతో కాలం వెళ్లబుచ్చుతూ ప్రజలకు నిత్య నరకాన్ని చూపిస్తున్నారని ప్రయాణికులు పట్టణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కనీసం ట్రాఫిక్ సమస్యపై కూడా పోలీస్ అధికారులు దృష్టి సారించడం లేదని, భారీ వాహనాలను కళాశాల రహదారిలో ప్రవేశాన్ని నిషేధించాలని, రోడ్డు ఇరువైపులా ఆక్రమణలు తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజా ఇబ్బందులను పట్టించుకుంటారా? అనేకమార్లు విజ్ఞప్తి చేసినా కనీస స్పందన లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సిగ్నల్ లేని ప్రాంతాల్లో బయోమెట్రిక్ కోసం అవస్థలు

### గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి



**డుంబ్రిగుడ, జూలై 18, మేజర్‌న్యూస్:** మండల వ్యాప్తంగా ఉన్న ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు అందించిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిడ్స్ ను విద్యార్థులకైన లేదా తల్లితండ్రులకు తప్పనిసరి బయోమెట్రిక్ అవసరం. మారుమూల సిగ్నల్ లేని కొన్ని ప్రాంతాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు బయోమెట్రిక్ చేయించేందుకు నాన్న అవస్థలు పడుతున్నారని ఆయా విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మారుమూల ప్రాంతాలలో కొన్నిచోట్ల సిగ్నల్ లేకపోవడం వల్ల బయోమెట్రిక్ కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. దీంతో ఉపాధ్యాయులు విద్యార్థులు, లేదా తల్లిదండ్రులకు బయోమెట్రిక్ చేయించాలంటే కొంత సమయం, లేదా ఒక రోజు కూడా అవుతుందని వాపోతున్నారు. ఏది ఏమైనా ఇటువంటి బయోమెట్రిక్ విధానంవల్ల సిగ్నల్ లేని ప్రాంతాల్లో నాన్న అవస్థలు పడక తప్పడం లేదని పలువురు అంటున్నారు.

## రోడ్డుపై గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం



**అరకులోయ, జూలై 18, మేజర్‌న్యూస్:** గిరిజన బాలబాలికలు దీనస్థితిలో విద్యాభ్యాసం చేస్తున్నారు.అరకులోయ మండలం,చినలబుడు పంచాయతీ,మాలిసింగారం గ్రామానికి చెందిన చిన్నారులు దయనీయ పరిస్థితుల్లో చదవాల్సిన దుస్థితి నెలకొంది. అరకులోయ మండల కేంద్రానికి సుమారు 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న మాలిసింగారం గ్రామ పిల్లలు ప్రధాన రహదారిపై చదువును కొనసాగిస్తున్నారు. ఉపాధ్యాయులు గత్యంతరం లేని పరిస్థితుల్లో రోడ్డుపై తరగతులు నిర్వహించి పాఠాలు చెబుతున్నారు. ఎండకు ఎండి,వానకు తడిసి, చలికి వణుకుతూ గిరిజన బాలబాలికలు రోడ్డుపై నానా అవస్థలు పడుతూ కూర్చుని చదువుతుండడం కనిపించింది.చదువుపై ఉన్న శ్రద్ధతో గిరిజన చిన్నారులు ఇబ్బందులను లెక్కచేయకుండా ప్రధాన రోడ్డుపై నిర్వహించే తరగతులకు హాజరవుతూ ఓపికతో విద్యను అభ్యసిస్తున్నారు.మాలి సింగారం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరి కూలిపోతుండడంతో పాఠశాల నిర్వహణకు కష్టం వచ్చి పడింది.ఏ క్షణంలో శిథిలమైన పాఠశాల భవనం నేలమట్టమవుతుందో? ఎప్పుడు ఏ సమయంలో ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితుల్లోనూ ఉపాధ్యాయులు రోడ్డుపై తరగతులను నిర్వహించక తప్పడం లేదు.ఈ పాఠశాలలో చదువుతున్న 50 మంది పిల్లలకు ఎటువంటి ముప్పు వాటిల్లకుండా ఉండేందుకుగాను ముందుచూపుతో ఉపాధ్యాయులు రోడ్డుపై చదువును కొనసాగిస్తున్నారు. వసతి సమస్యతో తమ పిల్లలు రోడ్డుపై చదువుకుంటున్నారని, ఈ మేరకు తక్షణమే నూతన పాఠశాల భవనం నిర్మించాలని గిరిజన చిన్నారుల తల్లిదండ్రులు పాలకులు, అధికారులకు మొరపెట్టుకుంటున్నప్పటికీ స్పందించడం లేదు.అనేక పర్యాయాలు అధికారులు, గిరిజన ప్రజా ప్రతినిధులకు కొత్త పాఠశాల భవనం కోసం వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని మాలి సింగారం గ్రామ ప్రతినిధి దాసు ఆవేదన వ్యక్తం చేశారు. మాలి సింగారం గ్రామంలో నూతన పాఠశాల భవనం నిర్మించకపోతే విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టనున్నట్టు గ్రామ పెద్ద దాసు విలేకరులకు శుక్రవారం తెలిపారు.

## వీడ్కోలు కన్నీటితో...స్వాగతం చిరునవ్వుతో!



**అచ్చుతాపురం, జూలై 18, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలంలోని ఆవ గ్రామ సచివాలయంలో సోమవారం ఒక హృద్యమైన దృశ్యం కనిపించింది. ట్రాన్స్ఫర్‌పై వెళ్లే ఉద్యోగులకు ఘనంగా వీడ్కోలు చెప్పుతూ, కొత్తగా చేరిన సిబ్బందికి సాదర స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఈతా బాబురావు, వైస్ సర్పంచ్ హరిప్రసాద్ పాల్గొని, ఉద్యోగులను సాలువలతో ఘనంగా సన్మానించారు. ట్రాన్స్ఫర్ అవుతున్న సిబ్బంది సేవలను కొనియాడుతూ, కొత్తగా వచ్చిన వారిని ఆదరాభిమానాలతో ఆహ్వానించారు. సచివాలయం పరిపాలనలో ఉద్యోగుల కృషి అభినందనీయమని ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా ప్రశంసించారు. గ్రామ అభివృద్ధిలో వారి పాత్ర మరువలేనిదని తెలిపారు. కార్యక్రమం అనంతరం గ్రామస్తులంతా కలిసి ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.

## గదబపాలెనికి నిరంతరంగా త్రాగునీరు అందించాలి

### డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి



**రావికమతం, జులై 18, మేజర్‌న్యూస్:** గుడ్డిపంచాయతీ శివారు గదబపాలెం నికి నిరంతరంగా త్రాగునీరు సరఫరాకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి నరసింగరావు కు డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి ఆదేశించారు. గుడ్డిప పంచాయతీలో శుక్రవారం జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేసారు. ఈ సందర్భంగా సిబ్బంది వారానికి రెండు రోజులు ఇంటింటికి వచ్చి చెత్తను సేకరిస్తున్నది లేనిది గ్రామస్తులు అడిగి తెలుసుకున్నారు. మంచినీటి ట్యాంకులను విధిగా క్లోరినేషన్ చేయాలని కార్యదర్శికి సూచించారు. గ్రామంలో సేకరించిన చెత్తను సంపద తయారీ కేంద్రానికి తరలించాలని తెలిపారు. విద్యుత్తు సరఫరా లో అంతరాయం కారణంగా గదపపాలెంలో త్రాగునీటికి అప్పుడప్పుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నావని గిరిజనలు తెలిపారు. దీంతో గుడ్డిప రక్షిత మంచినీటి పథకం నుంచి గదపపాలెం నికి నిరంతరంగా త్రాగనీరు సరఫరాకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## అవురువాడలో కరెంట్ షాక్ తగిలి ఒక వ్యక్తి మృతి

**వి మాడుగుల, జూలై 18, మేజర్‌న్యూస్:** వమ్మలి గ్రామానికి చెందిన బొద్ధపు రాజబాబు అనే వ్యక్తి అతను భార్య కూతురు అవు రు వాడ గ్రామంలో అతను పొలములో పామాయిల్ తోటలో పనికి వెళ్లి పామాయిల్ గెలలు కోసి న ఐరన్ గొట్టంమైన కత్తితో కింద నుండి పైకి ఎత్తే సమయములో అక్కడ ఉన్న కరెంటు వైర్ కి తగలడంతో కరెంట్ షాక్ కి గురయ్యాడు వెంటనే దగ్గరలో ఉన్న



కింతలి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు మృతుడు భార్య అయినా లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై జి నారాయణరావు తెలిపారు.

## పొలిటికల్ జేఏసీ చైర్మన్‌గా రీమల నవభారత్

### నూతనంగా ఎన్నికైన పొలిటికల్ జేఏసీ నాయకులు



**చింతపల్లి, జూలై 18, మేజర్‌న్యూస్:** పాడేరు డివిజన్ పొలిటికల్ జేఏసీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు రీమల నవభరత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గిరి జనజాగృతి సమన్వయ సమితి ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకుల సమావేశం లో పలు పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా ప్రతి నిధులు , వివిధ సంఘాలకు చెందిన వ్యక్తులతో పొలిటికల్ జేఏసీ కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. చైర్మన్ నవభరత్ (కాంగ్రెస్) తో పాటూ ప్రధాన కార్య దర్శిగా దుక్కెరి ప్రభా కరరావు (బీజేపీ), గౌరవ అధ్యక్షులుగా జెడ్పీటీసీ సభ్యు డు పోతురాజు బాలయ్య (వైసీపీ), ముఖ్య సలహా దారులుగా పెదిరెడ్ల బేతాళుడు (టీడీపీ) జల్లి సుధాకర్ (వైసీపీ), వర్కింగ్ ప్రెసిడెంట్ గా గిరి జనజాగృతి సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముర్ల వెంకట రమణ, కార్యనిర్వాహక కార్యదర్శిలుగా ఉపాధ్యా యులు లోచల రామకృష్ణ, ఉగ్రంగి వెంకటగిరి, కొర్ర మల్లేశ్వరరావు, సుర్ల వీరేంద్ర (జనసేన), మాజీ డీసీసీ అధ్యక్షుడు వంతల సుబ్బా రావు, ఉపాధ్యక్షులుగా ఎంపీపీ కోరాబు అనూష దేవి (వైసీపీ), మోరి రవి (వైసీపీ) గెమ్మెలి మోహన్ రావు, కొర్ర బలరామ్ (టీడీపీ) టీడీపీ మండలాధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు, రీమల ఆనందరావు (టిడిపి) జనసేన మండలాధ్యక్షుడు బుజ్జిబాబు లు ఎన్నికయ్యారు.

## అరకులోయ తహశీల్దార్‌గా వెంకట అప్పారావు

**అరకులోయ, జూలై 18, మేజర్‌న్యూస్:** అరకులోయ మండల తహశీల్దార్ గా ఐ.వెంకట అప్పారావు నియమితులయ్యారు. అనకాపల్లి జిల్లా నాతవరం మండల డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేసిన ఈయనకు ఇటీవల ప్రభుత్వం పదోన్నతి కల్పిస్తూ అరకులోయ మండల తహశీల్దార్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో ఈయన ఈనెల 17వ తేదీ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. మండల తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఐ. వెంకట అప్పారావుకు ఇక్కడి రెవెన్యూ ఉద్యోగులందరూ కలిసి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. ఇంతవరకు ఇక్కడ తహశీల్దార్ గా పనిచేసిన ఎం.వి.వి.ప్రసాద్ విశాఖ మహానగరంలోని సీతమ్మధారకు బదిలీపై వెళ్లారు.

## శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

### శాకాంబరీ దేవిగా దర్శన మిచ్చిన ముత్యాలమ్మ అమ్మవారు

**చింతపల్లి, జూలై 18, మేజర్‌న్యూస్:** మన్య ప్రజల ఆరాధ్య దైవం, చింతపల్లి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు అమ్మవారిని శాకంబరీ దేవిగా అలంకరించారు.. దీంతో



ముత్యాలమ్మ అమ్మవారు భక్తులకు శాకాంబరీ దేవిగా దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి పెదిరెడ్ల బేతాళుడు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఇదే క్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక సాయి నగర్, బయలు కించంగి, లోతుగెడ్డ జంక్షన్, కొమ్మంగి, గ్రామాలకు చెందిన వందలాదిమంది భక్తులు చింతపల్లి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని, స్థానిక హనుమాన్ కూడలి నుండి చింతపల్లి పాత బస్టాండ్ వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదంగా పులిహార అందజేశారు.

## ప్రజాదర్బార్‌తో సమస్యలు పరిష్కారం



**ఆమదాలవలస, జూలై 18, మేజర్‌న్యూస్:** ప్రజా దర్బార్ తో ప్రజా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని, సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు, ఎమ్మెల్యే కూన రవికుమార్ పిలుపు మేరకు ప్రతి శుక్ర వారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేనిచంద్రశేఖర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు సంపదరావు మురళీధర్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే ఎమ్మెల్యే రవికుమార్ దృష్టికి తీసుకొని వెళ్తామని అన్నారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే రవికుమార్ ఉంటారని ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునని అన్నారు. ప్రజా పాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మొదలవలస రమేష్, సనపల డిల్లేశ్వరరావు, నాగళ్ళ మురళీధర్,గోండు రమణమూర్తి, బగాది భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు సాధన కోసం
# అంగన్వాడీల ధర్నా నోటీస్



**కొత్తూరు, జులై 18, మేజర్‌న్యూస్:** అంగన్వాడీల సమస్యలు సాధన కోసం ఈ నెల 21న స్థానిక ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట ధర్నా చేయడానికి స్థానిక ఐసిడియస్ ప్రాజెక్ట్ అధికారినికి అంగన్వాడీ యూనియన్ శుక్రవారం ముందస్తు నోటీస్ ఇచ్చారు.అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ అంగన్వాడీ ఫేస్ యాప్ రద్దు చేయాలని,సెంటర్లు నిర్వహణ ఒకే యాప్ క్రింద చేయాలని కోరారు. రాష్ట్రకేంద్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు,పిల్లలకు అందిస్తున్న సరకులు ,పోషణ ట్రాకర్, బాల సంజీవిని యాప్ ద్వారా ఇవ్వాలని నిర్ణయించారు.బియ్యం, పప్పు, ఆయిల్,గుడ్లు కిట్లు తదితర సరకులు అన్ని కేంద్రాలకు ఒకే సారి సరఫరా కావడం లేదని ,సరకులు ఇచ్చేటప్పుడు అంగన్వాడీ వర్కర్ ఫోటో తో పాటు లబ్దిదారుల ఫోటో తీసి పంపాలని అధికార్లు ఒత్తిడి చేస్తున్నారని, లబ్దిదారులు వచ్చేటప్పుడు, సెల్ సిగ్నల్స్ పనిచేయక పోవడం,సర్వర్లు మొరాయించడం వల్ల గంటల తరబడి నిరీక్షించడం వల్ల లబ్ది దార్లు ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన సెల్ ఫోన్లు సరిగా పనిచేయడం లేదని అన్నారు. ఇటు వంటి సమస్యలు సాధన కోసం ధర్నా చేస్తున్నట్లు అంగన్వాడీ యూనియన్ వెల్లడించింది. కార్యక్రమం లో కే వి హేమలత , కే లక్ష్మీ, ధనలక్ష్మి , అనురాధ ,నీరజ , శ్రీలత, బోడెమ్మ , సిర్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో తొలి క్యాంపస్ డ్రైవ్ విజయవంతం




**ఎచ్చెర్ల, జూలై 18, మేజర్‌న్యూస్:** ఎచ్చెర్లలోని రాజీవ్ గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) తమ క్యాంపస్‌లో మొట్టమొదటి సారిగా క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను విజయవంతంగా నిర్వహించింది. హైదరాబాద్‌కు చెందిన మియామి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ డ్రైవ్‌ను నిర్వహించగా, సుమారు 180 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ డైరెక్టర్, ప్రొఫెసర్ డాక్టర్ బాలాజీ మాట్లాడుతూ, “ఐఐఐటీ స్థాపించిన తొలినాళ్లలో ఇంజనీరింగ్ విద్యార్థులకు నూజివీడులో తరగతులు నిర్వహించేవారు. అందుకే ఇప్పటి వరకు క్యాంపస్ డ్రైవ్‌లన్నీ అక్కడే జరిగాయి. ఇప్పుడు ఎచ్చెర్ల క్యాంపస్‌లోనే అన్ని ఇంజనీరింగ్ పీఈయూసీ, క్లాస్‌వర్క్‌లు జరుగుతున్నాయి. ఇక్కడ క్యాంపస్ డ్రైవ్ జరగడం ఇదే మొదటిసారి కావడం విశేషం.” అని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ప్రశంసిస్తూ, రాబోయే రోజుల్లో ఇలాంటి మరిన్ని అవకాశాలు వస్తాయని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఈ క్యాంపస్ డ్రైవ్ విజయవంతం కావడంలో పరిపాలనా అధికారి డాక్టర్ ముని రామకృష్ణ, అకడమిక్ డీన్ శివ రామకృష్ణ, ఫైనాన్స్ అధికారి వాసు, వెల్ఫేర్ డీన్ డాక్టర్ రవి గేదెల, సీఎస్ఈ విభాగాధిపతి రమేష్, ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ వరప్రసాద్ కీలక పాత్ర పోషించారు. అలాగే మియామి టెక్నాలజీస్ ప్రతినిధులు నవీన్, రవిరామ్ వర్మతో పాటు విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విభాగాధిపతులు, సిబ్బంది, ప్లేస్‌మెంట్ టీమ్ ఇంటర్న్‌లు వాగ్దేవి, ప్రహర్షిత్‌లు పాల్గొన్నారు.

## అనకాపల్లి నుండి వాడపల్లికి బస్సు సర్వీస్

**అనకాపల్లి ప్రతినిధి, జూలై 18, మేజర్‌న్యూస్:** ఈ మధ్య కాలంలో బాగా ప్రసిద్ధి లోకి వచ్చిన శివాడపల్లి వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంకు వెళ్లడానికి ప్రత్యేక బస్సు సర్వీస్ ను అనకాపల్లి నుండి నడపనున్నట్లు శుక్రవారం ఆర్టీసీ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి శనివారం మన చుట్టు ఉన్న ఎంతో మంది దేవాలయం దర్శన నిమిత్తం వెళ్లే వారికోసం అనకాపల్లి డిపో నుంచి కూడా భక్తుల సౌకర్యార్థం నేటి నుండి ప్రతి శనివారం ఉదయం 4:30 గంటలకు బయలుదేరి వాడపల్లి దేవాలయం కు ఉదయం 8:15 కు చేరుకుంటుంది అలాగే మరల మధ్యాహ్నం : 14:15 కు వాడపల్లి లో బయలుదేరి సాయంత్రం 18:00 గంటలకు అనకాపల్లి చేరుకుంటుందని తెలిపారు ఈ అవకాశాన్ని అనకాపల్లి సమీప ప్రాంతాల నుండి వాడపల్లి వెళ్తున్న భక్తులు ఉపయోగించుకోవాలని కోరుతున్నామని అన్నారు.

## బాపడుపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థినికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభినందన

**పరవాడ, జూలై 18, మేజర్‌న్యూస్:** మండలంలో గల బాపడుపాలెం ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న ఆరాధ్య ఏ నుంచి జెడ్ వరకు చూపించిన మైండ్ మ్యాపింగ్ కృషి పట్ల మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలియజేశారు. విద్యార్థినికి ఆశీస్సులు అందజేశారు. అదేవిధంగా విద్యార్థిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు కే.గంగాధర్ రావును ప్రత్యేకించి అభినందిస్తూ ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్య నేర్పిస్తున్న ఉపాధ్యాయులు గంగాధర్ ను పలువురు అభినందించారు.

## ఎంపీపీ, జడ్పీ నిధుల నుంచి
# సిసి కాలువ నిర్మాణం



**పద్మనాభం, జులై 18, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం లో మండల పరిషత్ నిధులు 3 లక్షల రూపాయలు,జిల్లా పరిషత్ నిధులు 3 లక్షల రూపాయలు వ్యయంతో పద్మనాభం జంక్షన్ నుంచి పద్మనాభం సచివాలయం వరకు సీసీ కాలువ నిర్మాణానికి స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు . అనంతరం సిసి కాలువ పనులను స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం విజయకుమార్ పరిశీలించడం జరిగినది .అనంతరం ఆయన మాట్లాడుతూ సత్వరమే సిసి కాలువ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

## వార్డులో గల దీర్ఘకాలిక సమస్యలకు బాలి యాత్రను అపవిత్రం చేయొద్దు..



**జలుమూరు, జులై 18, మేజర్‌న్యూస్:** బాలి జాతర అనేది ఇండియాలోనే కటక్ లో 1992 నుండి ఇప్పటివరకు హిస్టరీ ప్రకారము కార్తీక పౌర్ణమి రోజు యధావిధిగా ప్రారంభిస్తున్నారు. అయితే ఒకప్పటి కళింగ రాజధానిగా శ్రీముఖి లింగం పరిడవిల్లుతున్న సమయంలో ఎవరు చేశారు ?ఎందుకు చేశారు? ఇప్పుడు ఎవరైనా అ సంప్రదాయం కొనసాగిస్తున్నారా! పరిశీలిద్దాం క్రీస్తుపూర్వం 10000 సంవత్సరాల నుండి కళింగులు సముద్రంలో నౌకా యానం ద్వారా ప్రపంచంలోనే అనేక దేశాలతో వ్యాపారాలు నిర్వహించేవారు. సరుకులను చిన్నచిన్న నౌకలతో కళింగపట్నం రేవు కి తరలించేవారు .కార్తీక పౌర్ణమి రోజు ఈ నౌక లన్నీ ఇండోనేషియా, సింగపూర్, మలేషియా ఫిలిప్పీన్స్, చైనా ,బర్మా ,శ్రీలంక ,ఈజిప్ట్, గ్రీకు దేశాలకు సరుకులన్నీ తరలించే వారు,మళ్లీ శివరాత్రి నాటికి తమకు అవసరమైన సరుకులతో తిరిగి వచ్చేవి.. ఈ రానుపోను ప్రయాణంలో తమ భర్తలు తమ కొడుకులు తమకు కాబోయే భర్తలు క్షేమంగా తిరిగి రావాలని మహిళలంతా కార్తీక పౌర్ణమి రోజు మాత్రమే వంశధార నదిలో గాని, తమకు అందుబాటులో ఉన్న నీటిలో గాని, అరటి దొప్పలతో మహిళలు మాత్రమే దీపాలను వెలిగించి వదిలేవారు. ఇది పూర్తిగా మహిళల పండుగ మహిళలు మాత్రమే నిర్వహించే పండగ దయవుంచి చరిత్ర వక్రీకరించవద్దు. కార్తీక పౌర్ణమి రోజు సన్నీ గడ్డను వీధిలో పెట్టి కళింగ మహిళలు ఈరోజుకి కార్తీక్ పౌర్ణమి నోము నోస్తున్నారు. సన్నీ అనేది భార్య, గొడ్డ అనేది భర్త పెళ్లి కాని అమ్మాయి లు కూడా వీరులైన తమ కాబోయే భర్తలు క్షేమంగా సముద్ర యానం చేసి రావాలని ఈ నోమున చేస్తారు. కానీ విచిత్రం ఏమిటంటే ఈ ఉత్సవము పురుషులు చేయడానికి ప్రయత్నించడం అనాచారం.చేస్తే ఒక క్రతువును క్రతువుగా చేస్తేనే ఆచారం .లేకుంటే అది అనాచారం ఏదో భావోద్వేగంతోనో తాత్కాలిక ప్రయోజనాలు ఆశించి చేస్తే అది అనాచారమే మన చరిత్రను భ్రష్టు పట్టించడమే . ఈ సంవత్సరం కార్తీక పౌర్ణమి నవంబర్ 5 బుధవారంగా పెద్దలు నిర్ణయించారు. కార్తీక పౌర్ణమి రోజు కాకుండా మరుసటి రోజు చేయాలనడం మరింత విచిత్రం. దీనికి కారణం నిర్వాహకుల ఇళ్లలో కార్తీక పౌర్ణమి నోములు పూజలు ఉండడమే కావచ్చు. నోములు ఉన్న వారంతా ఉత్సవంలో పాల్గొన్నట్లే కళింగ సామ్రాజ్యంమహిళలతో దీపోత్సవం నిర్వహిద్దాం. మన సంస్కృతిని కాపాడుదాం.. మన ఆచారాన్ని అనాచారంగా కాకుండా కాపాడుకుందాం శ్రీ ముఖలింగేశ్వర ఆలయ అనువంశిక అర్చకులు నాయుడుగారి రాజశేఖర్.

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓలు..





**నరసన్నపేట, జూలై 18, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు, దేశవానిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ప్రభుత్వ మెనూ ప్రకారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నిర్వహించాలని, విద్యార్థులందరికీ రుచిగా భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. మెరుగైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. రెండవ మండల విద్యాశాఖ అధికారి పేడాడ దాలినాయుడు శుక్రవారం వి.యన్.పురం ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ నిర్వహించారు. పాఠశాల రికార్డులను పరిశీలించి, విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. రెండవ తరగతి విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువులతో వ్యవసాయంకు మేలు




**మెలియాపుట్టి, జూలై 18, మేజర్‌న్యూస్:** సేంద్రియ ఎరువుల తో వ్యవసాయం సాగు తో రైతులకు మేలు జరుగుతుందని వెలుగు ఏరియా కో ఆర్డినేటర్ నాగరాజు అన్నారు.శుక్రవారం మెలియాపుట్టి మండలంలోని అంపురం గ్రామంలో చిరుధాన్యాల ప్రాముఖ్యత,సేంద్రియ వ్యవసాయం పై మెలుకువలను రైతులకు అవగహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ గుళి రాగి సాగు విధానం పై తక్కువ పెట్టుబడి తో ఎక్కువ ఆదాయం పొందాలని, చిరుధాన్యాలు రాగులు,సమాలు,కొర్రలు, ఉదలు ప్రయోజనాలు కోసం తెలిపారు.అలాగే రసాయినిక పురుగు మందులు వాడకం వలన కలిగే నష్టాలు వివరిస్తూ ప్రకృతి వ్యవసాయం పద్ధతులు వరి లైన్ షోయింగ్,కలిబాటలు, పక్షి స్తావరాలు కోసం తెలిపారు. యూరియ,డీఏపీ బదులుగా ఘన,ద్రవ, జీవామృతం,పచ్చి రొట్ట ఎరువులు ఉపయోగంచి సంప్రదాయ వరి, కూరగాయలు విత్తనాలు ఉపయోగించి ఆరోగ్య మైన పంటలు పండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు అంపురం,బంజారుపేట,పెంగువ రైతులు, రిసార్స్ పర్సన్ పి నాగేశ్వరావు, మొబైలిజర్ హరిచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# విది నిర్వహణలో చేసిన సేవలే ఉద్యోగులకు గుర్తింపు

## కొత్తపాలెం సర్పంచ్ సోమరత్నం, వైకాపా నాయకుడు బెన్నిబాబు..






**చింతపల్లి, జూలై 18, మేజర్‌న్యూస్:** విది నిర్వహణలో ప్రజలకు అందించిన సేవలే ఉద్యోగులకు ఉన్నతమైవ గుర్తింపు నిస్తాయని కొత్తపాలెం సర్పంచ్ వనగల సోమరత్నం వైకాపా నాయకుడు బెన్నిబాబు లు అన్నారు. మండలంలోని కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని సచివాలయం 1, 2 పరిధిలో పనిచేస్తూ, ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా 15 మంది ఉద్యోగులు వేరు వేరు ప్రాంతాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం సచివాలయం - 2 లో వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు గా భాధ్యతలు చేపట్టిన నాటి నుండి వివిధ రూపాలలో ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించటం లో కీలక పాత్ర పోషించటం అభినందనీయ మన్నారు. అదే క్రమంలో ప్రజలకు అందించిన సేవలే, ఉద్యోగులకు ప్రత్యేక మైన గుర్తింపు నివ్వటమే కాకుండా ప్రజల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచిపోతారన్నారు. ఉద్యోగులకు బదిలీలు సర్వ సాధారణమన్నారు.ఎన్ని రోజులు విధులు నిర్వర్తించా మన్న దానికన్నా, నిర్వర్తించిన విధులలో ప్రజలకు సంతృప్తిగా సేవలు అందిం చామా? లేదా? అని మననం చేసుకోవాలన్నారు. మంచిగా సేవలు అందిస్తున్న ఉద్యోగులు బదిలీ కావడం బాధగా ఉన్నప్పటికీ ఉద్యోగస్తులకు బదిలీలుసర్వసాధారణంఅన్నారు.ఉద్యోగులుగా ఏ ప్రాంతానికి వెళ్ళినప్పటికీ ప్రజలు సంతృప్తి చెందేలా సేవలందించాలని వారు సూచించారు. ఈ కార్య క్రమంలో కార్యదర్శి లక్ష్మికుమార్ మాట్లాడుతూ కొత్తపాలెం పంచాయతీ పరిధి లోని ఉద్యోగులు, అందరి సహకారంతో పంచాయతీకి, పేరు వచ్చేలా సేవలు అందించటమే కాకుండా సచివాలయం లో ప్రజలకు అవసరమైన పౌర సేవలు అందించటంలో శక్తివంచన లేకుండా కృషి చేశారని బదిలీ అయిన ఉద్యోగులను ప్రశంసించారు. ఈ సందర్భంగా కొత్తపాలెం 1,2 సచివాలయం పరిధిలో విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన 15 మంది ఉద్యోగులకు సర్పంచ్ సోమురత్నం, వైకాపా నాయకులు బెన్నిబాబు, కార్యదర్శి రాజబాబు ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ గోపి నాయక శారద, ఎంపీటీసీ సభ్యురాలు మఠం రాజులమ్మ, ఉప సర్పంచ్ మోహన్ రావు, పంచాయతీ వార్డ్ సభ్యులు, సచివాలయం సిబ్బంది దుస్సాలువాలతో ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమం వార్డ్ సభ్యులు దొండా మంగమ్మ, కిల్లో భీమరాజు, కిముడు పుల్ మోని, పరదాని కార్తీక్, మాజీ సర్పంచ్ కిట్లంగి రాంబాబు పెసా కమిటీ నాయకులు కిట్లంగి కృష్ణ,,కే. రాంబాబు. మఠం గణేష్ తో పాటు తెదేపా నాయకులు కటారి కొత్తం నాయుడు , కొత్తపాలెం1,2 సచివాలయం సిబ్బంది, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వై ఎస్ ఆర్సిపి విస్తృతస్థాయి సమావేశంలో బూడి



**మాడుగుల, జూలై 18, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలంలో వై ఎస్ ఆర్సిపి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి లో ముఖ్యఅతిథిగా మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాళ్లపు రెడ్డి వెంకట రాజారాం వైయ స్సార్సీపి మండల పార్టీ అధ్యక్షులు పెదబాబు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు సర్పంచ్ ఎడ్ల కళావతి వైస్ ఎంపీపీ పొలిమేర విజయలక్ష్మి మండల వైఎస్ఆర్సిపి యువజన విభాగ అధ్యక్షులు బన్నీ అనకాపల్లి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 14 నెలలు అవుతున్న ఒకే ఒక పథకం తప్ప ఏ పథకం కూడా అమలు చేయలేదని విమర్శించారు అదేవిధంగా నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు ఎక్కడ ఇచ్చారు అన్నదాత సుఖీభవ మహిళలకు ఫ్రీ బస్సులు ఎక్కడ అని ఆయన అన్నారు జగన్మోహన్ రెడ్డి అనుకున్న విధంగా గెలిచిన వెంటనే అన్ని సంక్షేమ పథకాలు పేద ప్రజలకి అందజేశార ని అన్నారు కూటమి ప్రభుత్వం బాబు సూటి మోసం గ్యారంటీ తప్ప ఏ పథకం ఇచ్చిందని ఆయన విమర్శించారు కూటమి ప్రభుత్వం ప్రజలకు మభ్య పెట్టి ఓట్లు వేయించుకున్నారు తప్ప ప్రజలకి ఏ ఒక్క హామీలు నెరవేర్చలేదని ఆయన అన్నారు ప్రజల గుండెల్లో జగన్మోహన్ రెడ్డి చిరస్థాయిగా ఉన్నారని ఎప్పుడు ఎలక్షన్ వచ్చిన జగన్ ను సీఎం చేయడానికి ప్రజలు రెడీగా ఉన్నారని ఆయన అన్నారు.

## ఏఎంసీ చైర్మన్‌కు రామకృష్ణకు అభినందనలు

**మెలియాపుట్టి, జులై 18, మేజర్‌న్యూస్:** హిరమండలం ఏఎంసీ చైర్మన్ గా జనసేన పార్టీ నుండి మామిడి రామకృష్ణ నియమితులయ్యారు. శుక్రవారం మెలియాపుట్టి మండలం జనసేన పార్టీ నాయకులు నూతన ఏఎంసీ చైర్మన్ మామిడి రామకృష్ణ కు వారు మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువుతో సత్కరించి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జనసేన నాయకులు దుక్క బాలరాజు, నల్లకాంతం చిన్ని కృష్ణ, యోగేశ్వరరావు తదితరులు ఉన్నారు.



## ఎరువుల దుఖాణం అకస్మిక తనిఖీ

**కోటబొమ్మాళి, జూలై 18, మేజర్‌న్యూస్:** మండలంలో స్థానిక సకలాభక్తుల పెంటయ్య ఎరువుల దుఖాణంను టెక్కలి ఆర్‌డీవో ఎన్. క్రిష్ణమూర్తి స్థానిక తహసీల్థార్ ఆర్. అప్పలరాజుతో కలిసి అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సందర్భంగా ఆయన స్టాకు రిజిస్టర్, గొడౌన్‌లో ఉన్న ఎరువులును పరిశీలించారు. అలాగ్గే మండలంలో రైతులకు ఎటువంటి ఎరువుల కొరత లేకుండా సకాలంలో రైతు సేవా కేంద్రాలు, ఎరువుల డీలర్లు ద్వారా అందించాలని ఆయన సూచించారు. ఆయనతో పాటు మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు, డిప్యూటీ తహసీల్థార్ ప్రసాదరావులు ఉన్నారు.



## బంగారు కుటుంబాలకు తోడ్పాటు అందించాలి

### పలాస నియోజకవర్గ ప్రత్యేక అధికారి శాంతిశ్రీ



**పలాస, జూలై 18, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పి - 4 కార్యక్రమంలో భాగంగా నిరుపేదలను ధనవంతులుగా చేసేందుకు బంగారు కుటుంబాలను ఎంపిక చేయడం జరిగిందని ఆ కుటుంబాలకు తోడ్పాటు అందించాలని పలాస నియోజకవర్గ ప్రత్యేక అధికారి బి.శాంతిశ్రీ కోరారు.పలాస మండలం మాకన్నపల్లి,నీలావతి,గురుదాసుపురం, మామిడిమెట్టు పంచాయితీలలో శుక్రవారం బంగారు కుటుంబాలపై గ్రామ సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో పేద కుటుంబాలను ఎంపిక చేసి వారికి చేయూత అందించడమే బంగారు కుటుంబాల ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.కార్యక్రమంలో ఎంపిడిఓ కె.వసంతకుమార్,తహసిల్దార్ టి.కళ్యాణచక్రవర్తి, డిప్యూటీ ఎంపిడిఓ మెట్ట వైకుంఠరావు,సర్పంచ్ లు సైన దేశయ్య, కత్తుమ రూపాపతి, కుత్తుము లక్ష్మణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**6678 బంగారు కుటుంబాలు ఎంపిక**

పలాస నియోజకవర్గంలో 6678 కుటుంబాలను ఎంపిక చేసినట్లు పలాస నియోజకవర్గ ప్రత్యేక అధికారి బి.శాంతిశ్రీ తెలిపారు.పలాస మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో శుక్రవారం సాయంత్రం పి - 4 కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలాస మండలంలో 1396 కుటుంబాలను గుర్తించడం జరిగిందని,ఈ కుటుంబాలను గ్రామ సభల్లో చర్చించి నిజమైన పేదలకు ధనవంతులుగా చేయడం జరుగుతుందన్నారు.ఆర్థికంగా,వైద్య వివిద రూపాలలో బంగారు కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## దుర్గమ్మను దర్శించుకున్న 75వ వార్డు కార్పొరేటర్ దంపతులు పులి లక్ష్మిబాయి, వెంకట రమణా రెడ్డి



**పెదగంట్యాడ, జూలై 18, మేజర్‌న్యూస్:** ఆషాఢ మాస ప్రత్యేక పూజలలో భాగముగా కండి పిల్లి వీధిలో కొలువై ఉన్న శ్రీ దుర్గాదేవి అమ్మవారిని నాలుగో శుక్రవారం శాకాంబరీ దేవిగా అలంకరించడం జరిగింది. కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శుక్రవారం75వ వార్డు కార్పొరేటర్ దంపతులు పులి లక్ష్మిబాయి, వెంకట రమణా రెడ్డి ప్రత్యేక పూజలలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భములో అమ్మ దయ అందరిపై ఉండి అందరూ ఆయురారోగ్యాలతో సుఖముగా ఉండాలని తమ అభిలాషను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో స్తానిక నాయకులు పెద్దాడ సోము నాయుడు,శ్రీముసిరి శ్రీనివాస రావు, మొల్లి అప్పారావు,ఎల్లంకి రమణ, అప్పల రెడ్డి, దొమ్మేటి అప్పారావు, కమిటీ ప్రతినిధులు కడవల రమణ, కన్నయ్య రెడ్డి, లక్ష్మి, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## డి.మత్స్యలేశంలో మూడు మినరల్ వాటర్ ప్లాంట్లు ప్రారంభం





**ఎచ్చెర్ల, జూలై 18, మేజర్‌న్యూస్:** డి.మత్స్యలేశం గ్రామంలో వైశాఖి ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన మూడు ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్లను స్థానిక ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "పరిశ్రమలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యకలాపాలలో భాగంగా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టాలి. గ్రామీణ ప్రాంతాల్లో శుద్ధజలాలు అందించడంలో వైశాఖి ఫౌండేషన్ చూపుతున్న కృతజ్ఞతాభావం ప్రశంసనీయం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## జయలక్ష్మి నేత్రాలు సజీవం



**శ్రీకాకుళం, జూలై 18, మేజర్ న్యూస్:** నగరంలోని చంపాగల్లి వీధికి చెందిన అందవరపు జయలక్ష్మి (68) కన్నుమూసిన తరువాత, ఆమె స్మారకార్థం కుటుంబ సభ్యులు మానవతా దృక్పథంతో ఆమె నేత్రాలను దానం చేశారు. కుమారుడు అందవరపు సుబుద్ధి, కోడలు సత్యవతి అనుమతితో మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్లు పి.సుజాత, బి.జగదీశ్ నేత్రాలను సేకరించి, విశాఖలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర కేంద్రానికి పంపించారు. ఈ సేవాత్మక చర్యకు రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు, సెక్రటరీ బి. మల్లేశ్వరరావు, ట్రెజరర్ కె. దుర్గ శ్రీనివాస్ కుటుంబాన్ని అభినందించారు. నేత్రదానం చేయాలనుకునే వారు 78426 99321 నంబర్‌కి సంప్రదించవచ్చని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## టాటా డిజిటల్‌తో భాగస్వామ్యం చేసుకున్న జొమాటో

**విశాఖపట్నం, జూలై 18, మేజర్‌న్యూస్:** లక్షలాది మంది భారతీయులకు ఫుడ్ ఆర్డరింగ్ అనుభవాన్ని మరింతగా మెరుగుపరచడానికి చేపట్టిన ఒక ముఖ్యమైన చర్యలో భాగంగా ఫుడ్ ఆర్డరింగ్ మరియు డెలివరీ ప్లాట్‌ఫామ్ అయిన జొమాటో, టాటా డిజిటల్‌తో భాగస్వామ్యాన్ని చేసుకున్నట్లు వెల్లడించింది. ఈ భాగస్వామ్యంతో టాటా డిజిటల్ యొక్క కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ - టాటా న్యూ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ క్రెడిట్ కార్డ్ (న్యూకార్డ్) ను ఉపయోగించి జొమాటోలో




తమ ఫుడ్ ఆర్డర్‌ల కోసం చెల్లించే వినియోగదారులకు అసాధారణ విలువను తీసుకురావడానికి రూపొందించిన డిస్కౌంట్ ఆఫర్ ప్రోగ్రామ్‌ను పరిచయం చేస్తుంది. టాటా న్యూ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ క్రెడిట్ కార్డ్ (న్యూకార్డ్) లో టాటా డిజిటల్ కో-బ్రాండింగ్ భాగస్వామి కాగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ కార్డ్ జారీదారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా, జొమాటోలోన్యూకార్డ్‌ని ఉపయోగించే కస్టమర్‌లు ఇప్పుడు ప్లాట్‌ఫామ్ ద్వారా చేసే ప్రతి లావాదేవీపై జొమాటో మనీ రూపంలో 10% వరకు క్యాష్‌బ్యాక్‌ను పొందుతారు. ఈ ఆఫర్ 99 రూపాయలు కనీస ఆర్డర్ విలువతో అన్ని ఫుడ్ డెలివరీ ఆర్డర్‌లపై చెల్లుబాటు అవుతుంది. ఈ క్రెడిట్‌లను భవిష్యత్ ఆర్డర్‌ల కోసం సౌకర్యవంతంగా ఉపయోగించవచ్చు, ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసిన ఆహార ధరను ఇది సమర్థవంతంగా తగ్గిస్తుంది మరియు పునరావృత కొనుగోళ్లను ప్రోత్సహిస్తుంది. ఈ భాగస్వామ్యం, వినియోగదారుల సౌలభ్యాన్ని మెరుగుపరచడంతోపాటు టాటా డిజిటల్ యొక్క డిజిటల్ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థతో అనుబంధాన్ని మరింతగా పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. న్యూకార్డ్ వినియోగదారులు జొమాటోలో రివార్డుల నుండి ప్రయోజనం పొందడమే కాకుండా, న్యూకాయిన్‌లను కూడా పొందుతారు, వీటిని టాటా న్యూ యాప్‌లో అందుబాటులో ఉన్న వివిధ రకాల ఉత్పత్తులు మరియు సేవలలో రీడీమ్ చేసుకోవచ్చు - ఇది నిజంగా సమగ్రమైన డిజిటల్ జీవనశైలి అనుభవంగా మారుతుంది. "కస్టమర్ ప్రయాణాన్ని మరింత ప్రతిఫలదాయకంగా మార్చడానికి టాటా న్యూతో భాగస్వామ్యం కుదుర్చుకోవడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ భాగస్వామ్యం మరింత మందికి మెరుగైన ఆహారాన్ని అందించాలనే మా లక్ష్యంలో ఒక ముందడుగు. ఇప్పుడు న్యూకార్డ్ వినియోగదారులకు ప్రత్యేక ప్రయోజనాలతో మెరుగుపరచబడింది, అర్హత కలిగిన ఆర్డర్‌లపైజొమాటో మనీలో 10% వరకు క్యాష్‌బ్యాక్ కూడా ఉంది. జొమాటో పై భవిష్యత్తులో చేయబోయే ఆర్డర్‌లలో ఈ క్యాష్‌బ్యాక్‌ను ఉపయోగించవచ్చు, టాటా న్యూ యొక్క సౌకర్యవంతమైన మరియు బలమైన డిజిటల్ పర్యావరణ వ్యవస్థ ద్వారా మరింత పొదుపును అందిస్తుంది" అనిజొమాటో ఉత్పత్తి వైస్ ప్రెసిడెంట్ రాహుల్ గుప్తా అన్నారు.

## బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ మాజీ ఎమ్మెల్యే శంబంగి




**బొబ్బిలి, జూలై 18, మేజర్‌న్యూస్:** చంద్రబాబు ష్యూరిటీ అంటేనే మోసం గ్యారంటీ అని చంద్రబాబు మ్యానిఫెస్టో రీకాలింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బొబ్బిలి మాజీ శాసనసభ్యుడు శంబంగి వేంకట చినప్పలనాయుడు కార్యకర్తలకు, నాయకులు, అభిమానులు కు పిలుపునిచ్చారు.ఉ మేరకు శుక్రవారం పార్టీ వైకాపా కార్యాలయంలో జరిగిన మండల పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన హామీలకు ష్యూరిటీ ఉండదని ప్రజలను మోసం చేయడానికి గ్యారంటీ ఉంటుందని అన్నారు.అయన మోసపూరిత హామీలను గ్రామ స్థాయిలో ప్రజలకు చేరువయ్యేలా ప్రతీ కార్యకర్త పని చేయాలని తెలిపారు.ఎన్నికల ముందు బూటకపు హామీలతో పొందుపర్చిన మేనిఫెస్టోను రీకాల్ చేయాలనే కార్యక్రమం చేపట్టామని ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు వేణుగోపాల్ నాయుడు, దామోదర్,ఆరసాడ శంకర్రావు, అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# బెల్ట్ షాపులు తొలగించాలని కల్లుగీత కార్మికులు ధర్నా




**నర్సీపట్నం, జూలై 17, మేజర్‌న్యూస్:** వైన్స్ సిండికేట్లుగా ఏర్పడి షాపు యజమానులు కుమ్మక్కై పల్లెల్లో బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ అధిక రేట్లకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని యువత మద్యానికి బానిసలై బ్రతుకులు పాడైపోతున్న కనికరం లేకుండా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ పండగలను జాతర్లను ప్రోత్సహిస్తూ గ్రామాల్లో బెల్ట్ షాపులు వేలం నిర్వహించి యువకుల బ్రతుకు చిత్తు చేస్తున్నారని కల్లుగీత కార్మికుల ఆరోపించారు. బెల్టు షాపులను తక్షణమే తొలగించాలని కల్లుగీత కుటుంబాలను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యర్రా దేముడు మాట్లాడుతూ కల్లుగీత కార్మికులను ప్రభుత్వాలు ఆదుకోకపోయినా వృత్తి చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. ప్రకృతి సహజ సిద్ధమైన తాటికల్లును ప్రజలకు అందిస్తున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఊరు వాడ ఎక్కడపడితే అక్కడ ఎనీ టైం బెల్ట్ షాపులు పెట్టించి విచ్చలవిడిగతా అమ్మిస్తున్నారన్నారు. పగలు రాత్రి తేడా లేకుండా మద్యం అమ్ముతున్నందన కల్లు అమ్మకాలు లేక కల్లుగీత కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. జిల్లాలో అనధికారికంగా 3వేలకు పైగా బెల్ట్ షాపులు ఉన్నాయంటే సంబంధిత అధికారులు వాటిని తొలగించకపోవడంతో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే జిల్లాలోని 3వేల బెల్ట్ షాపులు తొలగించాలని, బెల్ట్ షాపులు తొలగించేందుకు విఆర్‌వి, సచివాలయ పోలీసులు, సర్పంచ్, గీత కార్మికుల సొసైటీ అధ్యక్షులతో గ్రామ కమిటీలు వేయాలని, వృత్తిలో చనిపోయిన వారికి రూ.5లక్షలు, శాశ్వత వికలాంగులకు రూ.10లక్షలు, తాత్కాలిక వికలాంగులకు రూ.2లక్షలు ఇవ్వాలన్నారు. కొత్తగా జిల్లాలు ఏర్పడినందున గుర్తింపు కార్డులు కొత్త జిల్లాల పేరుతో వెంటనే ఇవ్వాలన్నారు. అన్ సీజన్లో ఇతర వృత్తులు చేసుకునేందుకు 50 శాతం సబ్సిడీతో రూ.5లక్షల చొప్పున రుణాలు ఇవ్వాలన్నారు. టీ ట్యాక్స్ (చెట్టు పన్ను) రూ.10ల చొప్పున గీత కార్మికుల నుండి కట్టించుకోవాలని, బిసి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తిన నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు జి.రాము, జిల్లా సహాయ కార్యదర్శి కె. ఈశ్వరరావు, జిల్లా కోశాధికారి ఎన్.నూకరాజు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో అందరికీ న్యాయం



**చీపురుపల్లి, జూలై 18, మేజర్‌న్యూస్:** టీడీపీ, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం హయంలో అందరికీ న్యాయం జరుగుతుందని శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు అన్నారు. మండలంలోని రామలింగాపురం గ్రామంలో శుక్రవారం సుపరిపాలనలో తొలిఅడుగు – ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. అలాగే రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు, డ్రైన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు కె త్రిమూర్తుల రాజు, రౌతు కాము నాయుడు గవిడి నాగరాజు రామచంద్రుడు, సురేష్, పిన్నింటి శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కలిసిన పాతపట్నం ఏఎంసీ చైర్మన్



**మెలియాపుట్టి, జూలై 18, మేజర్‌న్యూస్:** పాతపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన మెలియాపుట్టి మండలం,వెంకటాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు,మాజీ సర్పంచ్ చిన్నింటి గౌరమ్మ శుక్రవారం పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు క్యాంపు కార్యాలయంలో ఆయనకు మర్యాదపూర్వకంగా కలిసి దుశాలలతో ఎమ్మెల్యేలకు ఘనంగా సత్కరించి ఏఎంసీ చైర్మన్ గౌరమ్మ కృతజ్ఞతలు తెలియజేశారు. పాతపట్నం ఏఎంసీ చరిత్రలో మొదటిసారి మెలియాపుట్టి మండలానికి చైర్మన్ గా గిరిజన మహిళను పదవిని కట్టబెట్టడం పట్ల పలువురు గిరిజన నేతలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ. బైరిసింగి దినకర్, మండల టిడిపి అధ్యక్షుడు నంబాల వెంకటరావు, భాస్కర్ గౌడ్ ,బసవ పరమేశ్వర రెడ్డి, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మాయ మాటలతో పాలన చేస్తున్న నాయకులు



**మెలియాపుట్టి, జూలై 18, మేజర్‌న్యూస్:** ప్రజలను నమ్మించేందుకు మాయ మాటలు చెప్పి అధికార పార్టీ నాయకులు పరిపాలన చేస్తున్నారని తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్, పాతపట్నం నియోజకవర్గ వైసీపీ నాయకులు మామిడి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మెళియాపుట్టి మండలం పెద్ద పద్మాపురం, బంజీరు గ్రామాలలో ఆయన పర్యటించారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన ఆరు హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పథకాలు అమల కోసం సరైన ప్రకటన చేయాలన్నారు. ఆయనతోపాటు వైసీపీ నాయకులు లింగాల సంజీవరావు మాస్టారు, ఋషి, పాడి అప్పారావు,బి రామారావు, చిన్న,తదితరులు ఉన్నారు.

## ఏషియన్ పెయింట్స్ కొత్త కార్పొరేట్ ఫిల్మ్ 'సోచా భీ నహీ హోగా' విడుదల

**విశాఖపట్నం, జూలై 18, మేజర్‌న్యూస్:** భారతదేశంలో ఇళ్లను అందంగా ఉంచడంలో అగ్రగామిగా నిలిచిన ఏషియన్ పెయింట్స్ తాజాగా తమ కొత్త కార్పొరేట్ ఫిల్మ్ 'సోచా భీ నహీ హోగా' ను విడుదల చేసింది. ఈ వీడియోల ద్వారా సృజనాత్మకత, డెకర్తో రంగుల వాడకాన్ని కొత్తగా అర్థం చేసుకునేలా చేస్తుంది. ఈ వీడియోల్లో ఒక యువ జంట తమ ఇంటిని పునఃనిర్మించుకునే క్రమంలో ఎదురయ్యే అనుభవాలను హృదయానికి హత్తుకునేలా చూపిస్తుంది. ఏషియన్ పెయింట్స్ మొబైల్ యాప్ సహాయంతో ఇంటి మార్పు ప్రక్రియ సులభంగా, ఆనందదాయకంగా, సరికొత్త ఐడియాలతో ఉంటుంది. ఈ వీడియోలలో ఏషియన్ పెయింట్స్ ఇంటి మార్పు ప్రాజెక్టులో ప్రతి దశలో ఇంటి యజమానులకు ఎలా మద్దతు ఇస్తారో చూపిస్తారు. ఎక్కడ ఆగిపోయినా, వారు అనుకున్న దాన్ని అందించేందుకు హైపర్ పర్సనలైజ్డ్ సలహాలు, ఇంటి సందర్శనలు, ఆన్‌లైన్ గైడెన్స్ లేదా స్టోర్‌లో నిపుణుల సాయం అందజేస్తారు. 'సోచా భీ నహీ హోగా' నాలుగు భాగాల వీడియోలో ఇంటి అందాన్ని మెరుగుపరచడానికి అవసరమైన సులభమైన పరిష్కారాలు కలవు. ఒక వీడియోలో భార్య తమ ఇంటికి ప్రముఖ డిజైనర్ సబ్యసాచి శైలిని తీసుకురావాలని కలగంటుంది. భర్త ఆశ్చర్యపోతాడు, కానీ ఏషియన్ పెయింట్స్ నిపుణుడు 'సబ్యసాచి ఫర్ నిలయా' కలెక్షన్ చూపించగానే ఆశ్చర్యం పడతాడు. భర్త 'సబ్యా?' అని ఆశ్చర్యంగా అడుగుతాడు. అప్పుడు నిపుణుడు నవ్వుతూ సమాధానంగా 'సచ్చీ' అంటాడు. మరో వీడియోలో స్టైలిష్ డిజైన్లను, గ్లోబల్ లుక్స్‌ను ఇష్టపడే ఇంటి యజమానుల కోసం భార్య తన భర్తకు ఇష్టమైన దేశం ఇటలీ దేశ ఫీలింగ్‌ని ఇంట్లోకి తీసుకురావాలనుకుంటుంది. రాయల్ ప్లే వాల్ టెక్స్చర్ వాడుతూ, నిపుణుడు రాయల్ ప్లే క్యాటలాగ్ చూపిస్తాడు. దాన్ని చూసిన భర్త ఆనందంతో నవ్వుతూ చెబుతాడు 'సోచా భీ నహీ హోగా!'. ఫస్ట్ వీడియోలో భార్య ఓ రంగు గురించి ఆలోచించగా.. భర్త కలర్ విత్ ఏషియన్ పెయింట్స్ యాప్‌ను ఉపయోగించి ఆ రంగుకు సరిపడే సరైన కాంబినేషన్‌ను సూచిస్తాడు. ఈ యాప్ వాల్ ఆ రంగు ఎలా కనిపిస్తుందో చూపిస్తుంది. దీంతో వారు ఆత్మవిశ్వాసంతో కలర్ ను ఎంపిక చేసుకుంటారు. ఈరోజు వినియోగదారులు తమ వ్యక్తిత్వానికి తగ్గ కలర్ కాంబినేషన్ల కోసం చూస్తున్నారు. రెండో వీడియోలో ఆ జంట ఏషియన్ పెయింట్స్ వాట్సాప్ చాట్‌బాట్, ఇన్-స్టోర్ నిపుణుల సాయంతో వారిద్దరి శైలికి, ఇంటి వాతావరణానికి సరిపోయే లుక్ ఎంపిక చేసుకునే గైడెన్స్ అందుతుంది. ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ ఎండీ, సీఈఓ అమిత్ స్సింగ్లే మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా గృహ యజమానుల ఆదరాభిమానాలు చూరగొంటున్నామని చెప్పారు. 'సోచా భీ నహీ హోగా' ద్వారా పెయింటింగ్‌ను కేవలం ఒక కార్యనిర్వహణ ప్రక్రియగా కాకుండా, ప్రజల ఊహాశక్తిని మరిపించే దిశగా తీసుకువెళ్తున్నామని చెప్పారు. ఈ సిరీస్ ప్రతి ఇంటిని తమ వ్యక్తిత్వం ప్రతిబింబించే విధంగా చూడమని ప్రేరేపిస్తుందన్నారు. రంగులు, టెక్స్చర్లు, డిజైన్లు అన్నీ ఒక ఉల్లాసభరితమైన అనుభూతిని ఇస్తాయన్నారు. మా నమ్మకం 'హర్ ఘర్ కుచ్ కెహతా హై' ద్వారా మనిషి తన ఇంటి రూపకల్పన కథను చెప్పగలగాలి అనే దిశగా ప్రయాణిస్తున్నామని తెలిపారు. ఈ ప్రయాణంలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములుగా చేసుకోవడానికి అందరినీ ఆహ్వానిస్తున్నామన్నారు. సౌందర్యం, సృజనాత్మకత, వ్యక్తిత్వం కలిసిన ఇంటి మార్పు యాత్రను ప్రారంభించమని కోరారు.

# ఐక్యూ జెడ్10ఆర్ జూలై 24న విడుదల

**విశాఖపట్నం, జూలై 18, మేజర్‌న్యూస్:** పెర్ఫార్మెన్స్‌కు పేరు గాంచిన స్మార్ట్ ఫోన్ బ్రాండ్ iQOO, జూలై 24న తన కొత్త మోడల్ iQOO Z10Rను విడుదల చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ ఫోన్‌ను ముఖ్యంగా విద్యార్థులు మరియు కొత్తగా ఎదుగుతున్న కంటెంట్ క్రియేటర్లను దృష్టిలో పెట్టుకొని రూపొందించారు. ఇది 4K ఫ్రంట్ & రియర్ కెమెరా, అల్ట్రా-స్లిమ్ క్వాడ్ కర్వ్డ్ డిస్‌ప్లే, మరియు సెగ్మెంట్‌లో అత్యుత్తమమైన MediaTek Dimensity 7400 ప్రాసెసర్ కలిగి ఉంటుంది. ఈ ఫోన్, ఎప్పుడూ ఆన్‌లైన్‌లో ఉండే, వేగంగా మారుతూ ఉండే జీవితానికి అనుగుణంగా తయారు చేశారు. కంటెంట్ క్రియేటర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ ఫోన్‌లో, 50MP Sony IMX882 OIS ప్రధాన కెమెరా, మరియు సెగ్మెంట్‌లో ముందంజలో ఉన్న 32MP 4K ఫ్రంట్ కెమెరా ఉన్నాయి. ఫ్రంట్ మరియు రియర్ రెండింటిలోను 4K వీడియో రికార్డింగ్‌ను అనుమతించటం వలన, ప్రొఫెషనల్ స్థాయిలో హెచ్‌డీఆర్ క్వాలిటీ వీడియోలు తీయవచ్చు. ఈ సెగ్మెంట్‌లో 4K 32MP ఫ్రంట్ కెమెరా కలిగిన ఏకైక iQOO ఫోన్ ఇదే, కాబట్టి మొబైల్‌లోనే క్రియేట్ చేయాలనుకునే యూత్‌కు ఇది బెస్ట్ అప్‌గ్రేడ్ అవుతుంది. 5700mAh భారీ బ్యాటరీతో రన్నింగ్‌లో ఉన్నవారికి ఇది సరైన ఎంపిక. ఇది వీడియోలు తీయడం, గేమింగ్, ఆన్‌లైన్ క్లాసులు, కంటెంట్ క్రియేషన్ వంటివి చేయడానికి సుదీర్ఘ బ్యాటరీ లైఫ్ అందిస్తుంది. TSMC 4nm టెక్నాలజీపై నిర్మితమైన MediaTek Dimensity 7400 5G చిప్‌సెట్, శీఘ్రత, మల్టిటాస్కింగ్, ఎడిటింగ్, స్ట్రీమింగ్ అన్నింటిలోను ల్యాగ్ లేకుండా పనిని కొనసాగిస్తుంది.ఇండియాలోనే అత్యంత స్లిమ్ 120Hz క్వాడ్ కర్వ్డ్ AMOLED డిస్‌ప్లే ఈ ఫోన్‌కు అద్భుతమైన విజువల్ అనుభవం అందిస్తుంది. ఇంకా IP68 మరియు IP69 సర్టిఫికేషన్లు ఉండటం వల్ల, ఈ ఫోన్ మట్టికీ, నీటికీ, అధిక ఒత్తిడితో వచ్చే స్ప్రేలకు కూడా రక్షణనిస్తుంది. కాబట్టి, బయట షూటింగ్ చేసే క్రియేటర్లకు ఇది పర్‌ఫెక్ట్. ఫ్యాషన్ పరంగా కూడా Gen Zలను ఆకర్షించే రెండు స్టైలిష్ కలర్ వేరియంట్లు Aquamarine మరియు Moonstone లలో అందుబాటులో ఉంటుంది.

# రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు నిల్..

## బ్లాక్ మార్కెట్‌లో పుష్కలంగా ఎరువులు

- సొసైటీలకు విచ్చల విడిగా ఎరువులు.!
- బ్లాక్ మార్కెట్ లోకి సొసైటీ ఎరువులు.!
- వాటాలు కుదరక వెలుగు లోకి వచ్చిన వైనం .!
- ఎ ఓ నుండి ఎ డి, జేడీ వరకూ ఉదాసీనత.!
- ఎరువులు కోసం రైతన్నలు ఎదురు చూపులు.!



**మెరకముడిదాం, జూలై 18, మేజర్ న్యూస్:** మండలంలో రైతు సేవా కేంద్రాల్లో ఎరువులుకు ఎమర్జెన్సీ వచ్చేసింది. ఆరుగాలం కష్టపడే రైతన్నలకు ఇటు వ్యవసాయ అధికారులు అటు మార్కఫెడ్ అధికారులు రిక్త హస్తం చూపిస్తున్నారు. ఆర్బీకెలపై నిర్లక్ష్యం వహిస్తున్నారు.. మండలంలో గల18 సచివాలయాలలో18 ఆర్బీకేలు ఉండగా ఈ రోజుకు ఏ ఒక్క ఆర్బీకేకి కూడా ఒక్కటి అంటే ఒక్క బస్తా ఎరువు కూడా చేరలేదు. ఆర్ బి కే లు మాత్రం సంకనాకి పోయినా పర్వాలేదు. సొసైటీలు మాత్రం బాగు పడాలన్న కాన్సెప్ట్ తో అధికారులు ఉన్నారు. విచ్చలవిడిగా, లోడు మీద లోడు వేలల్లో బస్తాలు ఇచ్చేస్తున్నారు. వాటిని పంచుకున్నంత పంచుకొని మిగిలినవి బ్లాక్ మార్కెట్ కు తరలించే కోణంలో నాయకుల మధ్య వివాదం మొదలైందని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఆర్.బి.కేలకు ఎరువులు రాకుండా సొసైటీలకు ఎరువులు రాడానికి " కదా, స్క్రీన్ ప్లై, దర్శకత్వం" అంతా ఏ ఓ నుంచి జెడి వరకు నడుస్తుందని బహిరంగంగా ఆరోపణలు ఉన్నాయి. దీనికి రాజకీయంగా మార్క్ ఫెడ్ అధికారులు సహకారం అందిస్తున్నట్లు సమాచారం. ఈ ఆరోపణ నిజం కాదని ఏ అధికారి అయినా ఖండించగలిగితే నిరూపించేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారు. వ్యవసాయ అధికారులు కాసులుకు డాష్ – డాష్ పడి సొసైటీలకు ఎరువులు వచ్చేటట్లు పరోక్ష సహకారం అందించి, ఆర్బికేలుకు ఎరువులు రాకుండా చేసిన కారణంగా రైతులు దగా పడుతున్నారు. ఉబాల మొదలై పది రోజులు కావస్తున్నా మండల వ్యవసాయ అధికారుల తీరు మాత్రం రైతు సేవాకేంద్రాలు సంకనాకిపోతే మాకేటి.. మాకు సొసైటీలుఉంటే చాలు అంతా మా ఇష్టం అన్నట్లు కావలసినవారికి కట్టబెడుతూ రైతులకు మొండిచేయి చూపిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో, ఎరువుల కొరత ఉండేది. కానీ పంపిణీలో రాజకీయ జోక్యం ఇంతగా ఉండేది కాదు. ఈ విషయాన్ని అధికార పార్టీకి చెందిన ఇద్దరు ప్రముఖులు మేజర్ న్యూస్ వద్ద ప్రస్తావించడం ఆలోచించదగ్గ విషయం. ఇది వరిలో రైతు భరోసా కేంద్రాల ద్వారా నిజాయితీగా పంపిణీ జరిగేది. అవసరమైన పత్రాలతో వెళ్లి రైతులు ఎరువులు తెచ్చుకునేవారు. రైతు భరోసా కేంద్రాల పేరును రైతు సేవాకేంద్రాలుగా మార్పు చేసిన కూటమి ప్రభుత్వం, రైతు సంక్షేమం గురించి గొప్పగా చెబుతున్నందున, ఎరువుల సరఫరా మరింత మెరుగ్గా ఉంటుందని ఆశిస్తే, అసలుకే ఎసరు వచ్చిందని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు రైతు సేవా కేంద్రాలను డమ్మీ చేసేశారు. "పరపతి ఉపయోగించి పరపతి సంఘాలకు ఎరువులు సరఫరా చేస్తున్నారు." రైతు సేవ కేంద్రాలకు ఎరువులు సరఫరా కాకుండా అడ్డుకున్నారు. ఎరువులను తమ చెప్పు చేతల్లో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలుకు తెప్పించు కుంటున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అభ్యంతరం చెప్పాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సొసైటీలకు ఇప్పటివరకూ నాలుగైదు లోడ్లు చొప్పున ఎరువులు తెప్పించుకొని ఆయా సొసైటీల పరిధిలోని నాయకులు మూడో కంటికి తెలియకుండా ఎగరేసుకుపోయారు. ఎరువులు కోసం వెళ్లిన రైతులకు అక్కడ నో స్టాక్ సమాధానం వినిపించడంతో అవాక్కైయ్యారు. మండలంలో నాలుగు సొసైటీలు దాదాపుగా అన్నిచోట్లా ఇదే రచ్చ. ఇది శృతిమించి కుమ్ములాటలు, బాహాటంగా బాహా బాహీ వరకు వెళ్ళే సరికి జిల్లాకు చెందిన ఒక అధికారి గురువారం ఆఘ మేఘాల మీద ఆ సొసైటీల కి వచ్చి దానిని సెటిల్ చేసినట్లు తెలిసింది .అంటే సొసైటీలో ఎరువుల పంపిణీ పరిస్థితి ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. రైతు సేవాకేంద్రాలకు రాక, నాయకుల కుమ్ములాటల పుణ్యమాని సొసైటీలకు ఎరువులు చేరక, అన్నదాతలు ఎరువులో ! రామచంద్ర అంటూ ఘోషించే దుస్థితి దాపురించింది.

### ఉద్యోగులా?వ్యాపారులా?

ఈ మొత్తం వ్యవహారంలో అధికారులు, ఉద్యోగుల పాత్ర తక్కువేమీకాదు. ఎరువుల విషయంలో ఇక్కడ ఇంత దోపిడీ పర్వం నడుస్తుంటే, గ్రామస్థాయి చిరుద్యోగి నుంచి జిల్లా అధికారులు వరకూ కళ్ళుండీ కబోదుల్లా వ్యవహరిస్తున్నారు. నాయకులు చెప్పిందాని కల్లా తలూపుతున్నారు. గ్రామ స్థాయి వ్యవసాయ విస్తరణాధికారి నుంచి మండల ఏ ఓ, ఏడీ, జిల్లా జేడీ ఇలా అంతా తాము ఉద్యోగులమన్న మాటే మరిచిపోయి నాయకుల మాటలకు, చేష్టలకు వంత పాడి అన్నదాతలకు కన్నీళ్లు మిగిల్చారు. దీనికి మార్క్ ఫెడ్ అధికారులు సహకారం అందిస్తున్నట్లు సమాచారం. ఏ ఒక్కరూ రైతుల పక్షాన నిలవడం లేదు. దీని వెనుక మతలబు ఏమిటన్నది వారి అంతరాత్మకే తెలియాలి.

### అంతా సూపరేనట..

గమ్మత్తేమంటే, ఈ మధ్య ఒకట్రెండు సొసైటీల వద్ద కుమ్ములాటలు జరిగిన నేపథ్యంలో మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ వెంకటేశ్వరరావు విచారణ చేపట్టారు. వచ్చానా! వెళ్ళానా! అన్నట్టుగా వ్యవహరించారే తప్పచర్యలు శూన్యం. పైగా ఇక్కడంతా సజావుగా సాగుతోందని, ఎరువులు మరింత సక్రమంగా రైతులకు అందేలా చూస్తున్నామని మహా గొప్పగా సెలవిచ్చారు. అంతే కాకుండా, రైతు సేవాకేంద్రాల ద్వారా కూడా పంపిణీ చేయిస్తున్నామని చెప్పుకొచ్చారు. మరి, మండలం లో ఏ రైతు సేవా కేంద్రం లో ఎరువుల సరఫరా జరుగుతుందో! చెప్పాలని రైతులు డిమాండు చేస్తున్నారు. ఈ విషయం సదరు డిఎం గారికి తెలియదా! అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

### మండల ఏఓ శ్రావణి తేజ వివరణ

ఆర్బీకేలుకు ఎరువులు సరఫరా చేయక పోవడం పై ఏ ఓ శ్రావణి తేజ ను వివరణ కోరగా ఆర్బీకేలకు కూడా ఎరువులు సరఫరా చేస్తాం. వచ్చాక ఇస్తాం అని సమాధానం ఇచ్చారు.మరి ఆర్బీకేలుకు రాని ఎరువులు సొసైటీలకు ఎలా వస్తున్నాయని ప్రశ్నించగా సమాధానం దాటవేశారు.

# నేరాలు జరగకుండా నిశితంగా పరిశీలించాలి: డీఎస్పీ

**చీపురుపల్లి, జూలై 18, మేజర్‌న్యూస్:** నేరాలు జరగకుండా సచివాలయ మహిళా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ ఎస్ రాఘువులు సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో డిఎస్పి రాఘువులు చీపురుపల్లి మండల పరిధిలో కొత్తగా జాయిన్ అయినా మహిళా పోలీసులతో శుక్రవారం సమావేశమయ్యారు. సచివాలయ పరిధిలో విధులు ఏ విధంగా నిర్వర్తించాలి , సమాచార సేకరణ ఎలా చేయాలి, క్రైమ్ జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు , అలాగే మహిళల పట్ల దాడులు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించాల్సిన తీరుపై వివరించారు. సక్రమంగా విధులు నిర్వహించి మంచి పేరు తీసుకురావాలని, సర్వీస్ కు ఉపయోగపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఎల్ దామోదర్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లాలో పశు వైద్య సిబ్బంది కొరత ఉన్నప్పటికీ సేవలలో మేటి మనమే

### మన్యం జిల్లా వెటర్నరీ జెడి మన్మధరావు



**గుమ్మలక్ష్మీపురం, జూలై 18, మేజర్ న్యూస్:** మన్యం జిల్లాలో పశు వైద్య సిబ్బంది కొరత ఉన్నప్పటికీ సేవలు అందించడంలో మాత్రం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్నట్లు జిల్లా పశు వైద్య శాఖ జెడి డాక్టర్.ఎస్.మన్మధరావు తెలిపారు. శుక్రవారం ఆయన గుమ్మలక్ష్మీపురంలో నూతనంగా ప్రారంభించిన పశు వైద్యశాల భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలో 3600 గోశాలలకు దరఖాస్తులు చేసుకోగా 1218 గోశాలలను నిర్మించినట్లు చెప్పారు. గోవులు లేని రైతుల దరఖాస్తులను తిరస్కరించినట్లు చెప్పారు. జిల్లాలో 500 మెట్రిక్ టన్నుల పశుదాన వచ్చినట్లు చెప్పారు. 50 శాతం రాయితీపై ఆయా మండలాల్లో ఉన్న రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. బస్తా ఖరీదు రూ. 1110 ఉండగా రైతులకు 50% రాయితీపై 555 రూపాయలకు మాత్రమే అందించినట్లు చెప్పారు.75 రాయితీపై పశుదాన విత్తనాలను పంపిణీ చేసినట్లు చెప్పారు. జిల్లాలో 38 మంది పశు వైద్యులు ఉండాల్సి ఉండగా కేవలం 18 మంది మాత్రమే ఉన్నారని, 20 పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. పశువుల దాహార్తిని తీర్చేందుకు గ్రామాల్లో 500 పశు తొట్టె నిర్మాణాలను చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలో ఆసక్తి ఉన్న రైతులు ఉత్తమ గో సంతానానికి కేవలం 150 రూపాయలకు ఆడ గోవు పుట్టేందుకు ఇంజక్షన్ ను అందించనున్నట్లు ఆయన చెప్పారు. వ్యాక్సినేషన్ కార్యక్రమం చురుగ్గా జరుగుతున్నట్లు చెప్పారు.

## సినీ నటుడు సుమన్‌కు బొబ్బిలి వీణ ప్రత్యేక తపాలా చంద్రికను బహుకరించిన రోటరీ



**బొబ్బిలి, జూలై 18, మేజర్‌న్యూస్:** బొబ్బిలి రాజ వంశీయులు ఆస్థానంలో పురుడు పోసుకొని చారిత్రాత్మకమై దేశ విదేశాల్లో ప్రాచుర్యం పొంది భారతదేశ ప్రభుత్వం చే భౌగోళిక గుర్తింపు పొంది బొబ్బిలి రోటరీ క్లబ్ వారి ఆర్థిక సహకారంతో భారత తపాలా శాఖ వారిచే రూపొందించ బడిన ప్రత్యేక తపాలా చంద్రిక (ప్రత్యేక తపాలా కవర్) ను రోటరీ క్లబ్ సభ్యులు సినీ నటుడు సుమన్ కు అందజేశారు. బొబ్బిలి టి బి అర్ కన్వెన్షన్ లో శుక్రవారం పోలీస్ శాఖవారిచే నిర్వహించిన సంకల్పం కార్యక్రమానికి ముఖ్య అధితిగా విచ్చేసిన సినీ రంగ ప్రముఖ నటులు సుమన్ తల్వారి ను దుస్సాలువాతో సత్కరించి ప్రత్యేక చంద్రిక ఆల్బమ్ ను రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు ,సర్వీస్ చైర్ గెంబలి శ్రీనివాసరావు, సభ్యులు బొబ్బిలి ఎస్టీ ఓ వెంకట పద్మనాభం,సి ఏ . జె సిహెచ్ నారాయణ మూర్తి అందజేశారు.ఈ సందర్భంగా జె సి రాజు బొబ్బిలి వీణ ప్రాముఖ్యతను సుమన్ కు వివరించారు.

## వినాయక చవితికి మట్టి విగ్రహాలే వినియోగించాలి



**చీపురుపల్లి, జూలై 18, మేజర్‌న్యూస్:** వినాయక చవితి వేడుకల్లో పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను వాడాలని మానవీయత సచ్చంద సేవా సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు కోరారు. శుక్రవారం చీపురుపల్లి, గరివిడి మండలాల్లో వినాయక విగ్రహాలు తయారు చేస్తున్న ప్రాంతంలో తయారీదారులకు ఆయన మట్టి విగ్రహాల తయారీ కొరకు అవగాహన కల్పించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దు మట్టి విగ్రహాల ముద్దు అని నినాదంతో ముందుకు పోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణ రహిత విగ్రహాల వలన నీటి కాలుష్యం పెరుగుతుందని, మట్టి విగ్రహాలు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి చీపురుపల్లి నియోజకవర్గం కో కన్వీనర్ మన్నెపురి